# ఆంధ్రసచిత్రవారపత్రిక

23-1-76
60 పైసలు



పద్మశ్రీ పిక్చర్స్

# అందరూ బాగుండాలి

దర్శకత్వం పి.పుల్లయ్య   నిర్మాత వి.వెంకటేశ్వర్లు



# మీ పిల్లలకు అవసరం పుష్టికరమైన ఆహారం మీ పైర్లకు అవసరం విజయ్



పిల్లలు ఆరోగ్యంగా వుండాలంటే పుష్టికరమైన ఆహారాన్నివ్వాలి. అట్లాగే పైరు మొక్కలకు నత్రజని, భాస్వరం, పొటాష్‌లతో కూడిన పోషక పదార్థాలు అందజేయాలి. అప్పుడే పంటదిగుబడులు బాగుంటాయి, రాబడి ఎక్కువౌతుందికూడా.

ప్రస్తుతం ఎరువుల ధరలు పెరిగిపోయిన మాట వాస్తవమే. అందుచేత ఖర్చులు తగ్గించుకోడానికి పైర్లకు యూరియా మాత్రమేవేస్తే సరిపోదాఅని మీలో కొందరు అనుకోవచ్చు. కాని యూరియా మాత్రమే వేస్తే...పైరు మొక్కలలో చీడలు, తెగుళ్ళ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అంతేకాదు పైరు నీటి ఎద్దడిని తట్టుకునే శక్తిని కూడా కోల్పోతుంది. భూసారం కూడా క్రమేణా తగ్గి పంటదిగుబడులు క్షీణించిపోతాయి.

భాస్వరం, పొటాష్‌లు వాడినపుడే మొక్కలు నత్రజనిని గ్రహించుకోగలుగుతాయి. ఈ మూడు పోషక పదార్థాలు వాడితే పైరు మొక్కలు బాగా ఎదిగి, అధికరాబడి, అధిక లాభాలు వస్తాయి. ఈ విషయాన్ని ఋజువుచేసిన పరిశోధనా ఫలితాలను పరిశీలించండి.

వరిపంట

| వేసిన పోషక పదార్థాలు | ఎకరాకు దిగుబడి (75 కిలోల బస్తాలు) | ఎకరాకయ్యే పొగుబడి ఖర్చు రూ. | ఎకరాకు రాబడి రూ. |
|---|---|---|---|
| 50 కిలోల నత్రజని | 20 | 1080 | 1500 |
| 50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం | 29 | 1255 | 2175 |
| 50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం + 25 కిలోల పొటాష్ | 32 | 1305 | 2400 |

పై వివరాలనుబట్టి చూస్తే నత్రజనితోపాటు వరి పైరుకు భాస్వరం పొటాష్‌లను కూడా వేయడంవల్ల అదనంగా అయ్యే ఖర్చు ఎకరాకు రూ. 225/-. అయితే దీనివల్లవచ్చే రాబడి ఒక్క నత్రజనిని మాత్రమేవేస్తే వచ్చిన రాబడికన్నా రూ. 900/- ఎక్కువ. ఇదే విధంగా యితర పైర్లకు కూడా విజయ్ 17-17-17 వాడినట్లైయితే అధిక దిగుబడి అధిక లాభాలు పొందవచ్చు.

విజయ్ 17-17-17 లో నత్రజని, భాస్వరం, పొటాష్ పోషక పదార్థాలు సమపాళ్లలో వున్నాయి.

పొటాష్ ఎక్కువగావున్న భూములకు అనువైన ఎరువు విజయ్ 24-24-0.

విజయ్ కాంప్లెక్స్‌లతో బాటు పైరుమీద చల్లడానికి విజయ్ యూరియా చాలా అనువైనది.

విజయ్ ఎరువులనువాడండి —— అధిక లాభాలను పొందండి.

VIJAY
MADRAS FERTILIZERS


విజయ్ ఎరువులను గూర్చి విపులంగా తెలుసుకోవాలంటే యీక్రింది చిరునామాకు వ్రాయండి తగిన సలహాలను, కరపత్రాలను ఉచితంగా మీకు అందజేస్తారు.

ఏరియా మేనేజర్,
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతినగర్ కాలనీ
హైదరాబాద్-500 028




MFL-1074

## లోకం పోకడ — జమెన్





# ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
**దేశోద్ధారక కాశీనాధుని**
**నాగేశ్వరరావు పంతులుగారు**
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]

శుక్రవారం 23–1–'76
రాక్షసనామ సం పుష్యమాస బ సప్తమి

*సంపుటము : 69 సంచిక : 20*

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సరచందా — రు 33–80
ఆరుమాసాల చందా — రు. 16–90
విడి ప్రతి వెల 60 పైసలు

**ఆంధ్రపత్రిక కార్యాలయము**
గాంధీనగరం, విజయవాడ–520003


## విషయానుక్రమణిక

## అట్టమీది బొమ్మ

మేము దాదాపు 2 సం. లనుండి పత్రిక కొంటున్నాము కాని, ఇంతవరకు రోజారమణి, ప్రభ, లాంటి వర్ధమాన తారల, హాస్య నటీనటుల ఒకప్పటి (ఇప్పటికి) ప్రఖ్యాత నటీమణులు సావిత్రి ంజలీ, భానుమతి లాంటి వారిని ఎవర్‌గ్రీన్ అని ివాస్‌గారు పొగిడే జమున, ముఖచిత్రాను యలేదు. ఎప్పుడూ మంజుల, వాణిశ్రీలవే వేస్తూ ఆమ్మల్ని బోరెత్తిస్తున్నారు ముఖచిత్రాలు యడంలో వెరైటీ చూపాలని నా కోరిక

కుమారి కె విజయ (కడప)

* * *

"మంజుల" ముఖచిత్రం ఈ వారం పత్రికకే క హైలైట్ "ఉత్తరాలు" శీర్షికలో ఒక ాఠకుడు ప్రభ, సంగీత, జయసుధ మొదలయిన ారి చిత్రాలు ముఖచిత్రంగా వేయటం లేదని ఆరోపించారు కాని 11–7–75 ఆంధ్ర త్రిక యొక్క ముఖచిత్రం "సంగీత" అని ఆ ాఠకుడికి తెలియచేస్తున్నాము

ఎం బుచ్చిబాబు, పి వి వి. సత్యనారాయణ , జి సుబ్బారెడ్డి, పి నాగేశ్వరరెడ్డి (వెంగళేరు)

* * *

గ్లామర్ క్వీన్ మంజుల ముఖచిత్రం 26 12 75 టి పత్రికకే హైలెట్ సామాన్యుని సణుగుడు, క్టర్ సలహాలు, ధర్మపథాలు పత్రికలో చెప్పుకో గ్గవి ముఖ్యంగా సినిమా విశేషాలు అందిస్తున్న శ్రీనివాస్‌గారికి మా కృతజ్ఞతలు. కథలు బాలా భావు ్యాయి సీరియల్ 'మనుగడలో మలుపులు" చాలా గుంది కథలలో ఇంకొక్కటి పెంచేందుకు ప్రయ ్నించగలరు

(చిన్న) ఆర్ వి ఉషానాగరాజా (కోదాడ్)

## సినిమా

సినిమాపై పత్రికలో హైదరాబాదు పార ని ఉత్తరాన్ని చదివి ఇది రాస్తున్నాను.

ఆయన అసలు విషయం అర్థం చేసుకోలేదేమో? క్కన భారత రచనకూ, చిత్రానికి సంబంధం దు అక్కడ ఎన్నయ తిక్కనల ప్రసక్తి రావ ానికి కారణం దర్శకుని మరణం వల్ల మరొక ర్శకుని ఫియామకానికి జరిగిన తతంగం ఎలాం దో చూపాలన్నదె అంతేకానీ, ఆయననుకున్నట్లు పత్రకు ఒరగరాని అపచారమేమీ జరగలేదు మరోసారి ఆ వార్తను చదివితే ఆయనకు అర్థం అవుతుందనుకుంటాను

వి. వి బాలకృష్ణ (తిరుపతి)

## కథలు

"అరుంధతి ఆంధ్రా మెట్రిక్" కథ మా ఇంటిల్లిపాదికి బాగా నచ్చింది అరుంధతిలాంటి గృహిణుల చాలా మంది లోకంలోయున్నారు వారందరికిది చక్కటి గుణపాఠం. రచయిత అభి నందనీయుడు. ఇలాంటి ఉత్తమ రచనలు ఇంక ముందు కూడ ప్రచురించెదరనిఆశిస్తున్నాము"

సి జయకుమార్ (ఎర్రగుంట్లకోట.)

# ఉత్తరాలు

2–1–1976 వార పత్రికలోని శ్రీ బలి వాడ కాంతారావుగారి 'ఆకాలపుమనిషి' కథలో ఆ టైటిలు ప్రభుకు గాక దుర్గాప్రసాద్‌కు సరిపోతుందనుకుంటే, కథ బాగున్నట్టనుకోవచ్చు 'ఈ కాలపు మనిషి' ఎవరూ దుర్గాప్రసాద్ వలె అర్థరహితమైన త్యాగాలు చేయలేరు చేయవ లసింలేదు కూడా! పూడిపెద్ది సరళ (విజయవాడ)

## సీరియల్

మీ పత్రికను మూడు సంవత్సరాల నుండి శ్రద్ధగా చదువుతున్నాను కాని, "శ్రావణ సంధ్య" సీరియల్ ముగింపు చూచి ఈ లెటర్ వ్రాయాలని పించింది ఇందులోని "శాంతి" పాత్ర మా హృదయాలలో చెరగని (శాశ్వత) ముద్ర వేసింది ముగింపు మా కన్నులలోకి కన్నీరు తెచ్చింది మూడు సం లలో నాకు బాగా నచ్చిన నవల "శ్రావణ సంధ్య" మాత్రమే ఇంత మంచి నవలను (వాస్త వానికి దగ్గరగా ఉన్న నవలను) వ్రాసిన శ్రీ తాళ్లూరు నాగేశ్వరరావుగారికి, ప్రచురించిన మీకు మా మెనీ మెనీ థ్యాంక్స్.

నమ్మినా నమ్మకపో ప్రతి వారం ఉండాలని మా హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము

జి. ఈశ్వరలింగం, జి. శ్రీనివాస్‌రావు (గార్ల)

## నెపోలియన్ హిట్లర్

అబ్రహాంలింకన్, కెనడీలలోని పోలికలు గురించి కొన్ని విషయాలు ప్రచురించారు. అటువంటిదే నెపోలియన్ హిట్లర్ల గురించి పంపిస్తున్నాను ఇది ఎప్పుడో ఎక్కడో చదివి సేకరింపబడినదే

నెపోలియన్ పుట్టినది 1760లో, హిట్లర్ పుట్టినది 1889లో తేడా 129 సం లు

నెపోలియన్ అధికారంలోనికి వచ్చింది 1804, హిట్లర్ 1933, తేడా 129 సం లు


నెపోలియన్ వియన్నా ఆక్రమించింది 1809, హిట్లర్ 1938, తేడా 129 సం లు

నెపోలియన్ రష్యాపై దాడిచేసింది 1812 హిట్లర్ 1941 తేడా 129 సం లు

నెపోలియన్ ఓడిపోయింది 1816, హిట్లర్ 1945, తేడా 129 సం లు

సేకరణ దామెర్ల (నెల్లూరు)

(46 వ పేజీ చూడండి)



# పల్లవి లేని పాట



సత్యవతీమూర్తి

రామారావుకు వీడ్కోలు చెప్పి బస్సుస్టాండు నుండి తిరిగి వస్తుంటే గుర్తుకొచ్చింది, రాధ పని చేస్తున్న స్కూలు అక్కడికి దగ్గరేనన్నమాట. ఎండ ఎక్కువగా ఉన్నా, రాధతో మాట్లాడాలన్న ఉత్సాహంతో సైకిలు అటు మళ్ళించాను.

అది పెద్ద స్కూలే ఒక క్లాసురూము బయట ఎండలో నిలబడి ఉన్నారు కొంత మంది పిల్లలు. చెమటలు కారుతూంటే, చేతుల్లో పుస్తకాలకేసి చూస్తూ చదువుతున్నారు పాపం! చిన్న పిల్లలు!! వాళ్ళలో కొంత మంది ఏడుస్తూ చదువుతూంటే జాలేసింది.

ఒక్కొక్క రూమే చూసుకుంటూ వెడుతున్నాను అరె! అది రాధ క్లాసురూమే. అక్కడ పరిస్థితి యింకా ఘోరంగా ఉంది. నా రాక గమనించని రాధ ఎదురుగా యిద్దరు పిల్లలు చేతులు చాచుకొని భయంగా చూస్తూ నిలబడి ఉన్నారు ఆమె చేతుల్లోని పేం బెత్తం వాళ్ళ లేత చేతుల్లో 'ఛెళ', 'ఛెళ్ళు' మని మ్రోగింది. వాళ్ళ మొహాల్లో దైన్యం, ఆ దెబ్బల బాధకు తట్టుకోలేక ఏడ్చిన ఏడుపు, నా గుండెల్ని కలచి వేసింది. వాళ్ళ చేతుల్లో రక్తం చిమ్మి ఉంటుందా దెబ్బలకు. అప్రయత్నంగా అరిచాను, "ఆపండి! ఏమిటా ఘోరం?"

ఉలిక్కిపడి రాధ నాకేసి తిరిగింది నన్ను చూసి ఆమె ముఖంలో ఎంతో సంతోషం కనబడింది అది గమనించినా ఆనందించ గలిగే స్థితిలో లేను నేను. ఒకమూల గోడ వారగా మోకాళ్ళవేసి నిలబడిన యిద్దరు పిల్లలనూ, వాళ్ళు పడే అవస్థనూ చూస్తూ, "ఎందుకండీ! వాళ్ళనంత రాక్షసంగా శిక్షిస్తారు? చదువంటే యింత బయంకరమైన అభిప్రాయం కల్గించడమేనా మీరు చేయవలసినది? మీ స్కూల్లో చాల బాగ చదువు చెపుతారని పేరుంది యిదే పద్ధతన్నమాట" అన్నాను

నా కంఠంలో వినిపించిన నిరసన ఆమెక

## నమ్మూ-నమ్మకపో

★ బెల్జియమ్‌లో పెర్నాండ్ టోర్‌మార్‌డి అనే ఆయనకు గొడుగు పుచ్చుకుని రోడ్డు మీద నడిచేటప్పుడు నోట్లోవున్న సిగరెట్టుని వెలిగించుకోవటం కష్టం అనిపించింది. అందుకని ఆయన గొడుగు హేండిల్‌లో ఒక లైటరూ, ఆరు సిగరెట్లూ అమర్చుకున్నాడు ఒక చెయ్యి హుందాగా జేబులో పెట్టుకుని నడుస్తూ గొడుగు హేండిల్ దగ్గర బటన్ నొక్కితే సిగరెట్టూ నోటికందుతుంది, లైటరూ సిగరెట్టును వెలిగిస్తుంది.

★ చీకటిలో జరిగే రహస్యాలు ఏ మాత్రం వెలుతురు కనపడినా వెంటనే మాయమవుతాయి. అందుకని ఒక టేపు రికార్డర్ కమ్ కెమెరా ప్రత్యేకంగా చీకటి రహస్యాలను బయట పెట్టటానికి కనుక్కొనబడింది బ్యాటరీతో పనిచేసే ఈ రికార్డర్ ఒక కాండిల్ పవర్‌లో వెయ్యవ వంతు వెలుతురు ఉన్నా మాటలను రికార్డు చెయ్యటమేకాకుండా ఆ చీకటిలో ఫొటోలు కూడా తీయగలదు మరి యింక పోలీసులకు పని సులభమవుతుందేమో.

★ లాస్ ఏంజిల్స్‌లో గుర్రాలు నాడాలంటే అంతగా యిష్టపడటంలేదు. అందుకని చౌకగా, సుఖంగా నడవటానికి వీలుగా వుండేటట్లు బూట్లు తయారుచేసి గుర్రాలకు తొడుగుతున్నారు పైగా ఈ బూట్లు గుర్రాల ఆరోగ్యానికి కూడా మంచివట.

సేకరణ: "విమలా గౌతమ్"

గాల కష్టం కలిగించి ఉండాలి ఆమె ముఖం చిన్నబుచ్చుకొంది. అదే మరొకరినయితే, 'నీ కనవసరం. అవతలకు పో'మ్మని ఉండే వేమో.

"మీకు తెలీదండీ! మంచిగా చెబితే వీళ్ళు వినరు వాళ్ల తల్లితండ్రులే వచ్చి, ఎలాగైనా సరే శిక్షించి వాళ్ళు చదువుకొనేలా చేయమంటారు మమ్మల్ని" అని, ఒక్కక్షణం ఆగి.

"మీరు "విజిటర్సు" రూములో కూర్చోండి. యిప్పుడే వస్తాను, నిముషంలో" అంది రాధ.

పిల్లలందర్నీ వాళ్ల సీట్లలో కూర్చోమని ఆమె ఆజ్ఞాపించడం వినిపిస్తోంది వెనక నుంచి

రెండు నిమిషాల్లో 'విజిటర్స్' రూము దగ్గరకు వచ్చింది రాధ. తన పాటలు రికార్డు చేసిన టేపు గురించి అడిగాను రేడియో స్టేషను నుండి అడిగి తేవాలనీ, యీ సారి మా యింటికి వచ్చేటపుడు తెచ్చిపెడతాననీ చెప్పింది ఏదో మర్యాదకన్నట్లు మరో రెండు మాటలు మాట్లాడి బయట పడ్డాను.

నాకు చేదుమింగినట్లుగా ఉంది మనస్సుకి ఎంత ప్రయత్నించినా, ఆ పిల్లల పట్ల రాధ ప్రవర్తనను సమర్థించుకోలేక పోతున్నాను. ఆమె తెలిసో, తెలియకో, అసలంత క్రూరంగా ప్రవర్తించగలదన్న భావమే నా హృదయం సహించలేకపోతోంది కాని రాధంటే నాకు ఎంతో యిది.. ఒక్కసారి నా మనస్సు 'గతం' లోకి జారుకుంది.

ఆ రోజు ... శ్రోతలు 'లలిత సంగీతం' రికార్డులు వినబోతున్నారని ప్రకటించింది ఆకాశవాణి నేను పనిమీద బయటకు వెళ్లాలనుకోవడంచేత రేడియో కట్టేద్దామని లేచాను.

"ఉండనివ్వు అన్నయ్యా! నేను వింటాను" అంటూ హాల్లోకి వచ్చింది నా చెల్లెలు లలిత. నేను పాటలు విననని దానికి తెలుసు. అందుకే రేడియో కట్టేస్తానేమోనని వచ్చింది.

కుర్చీలో కూర్చుని బూట్లు వేసుకుంటున్నాను. అప్రయత్నంగా రేడియోలో నుండి వచ్చే ఆ పాట వినడంలో లీనమైపోయాను ఏం మాధుర్యం ఆ గొంతులో! పాట పూర్తయేసరికి ఏదో మత్తులో నుండి విడివడ్డట్లు అనుభూతి కలిగింది.

"ఏమిటన్నయ్యా! ఆ పరవశం?" అడిగింది లలిత ఆశ్చర్యంగా. నాకే ఆశ్చర్యంగా ఉంది, నాకింత రసానుభూతి పొందగల జ్ఞానం ఉందా అని. నిజానికి ఆ పాటలోని సాహిత్యం మామూలుగానే ఉంది. ప్రియుని కోసం తోటలో వేచియున్న ప్రియురాలు, తన తలలోని మల్లెలూ, ఆ తోటలో సన్నజాజులూ, తనవిరహాన్ని పెంచుతున్నాయని... వగైరా. అలాగే సంగీతం కూడా అంతంత మాత్రంగానే ఉంది కాని, ఆ కంఠం!

ఆ పాటలో మల్లెలు నిజంగా విరిసిపోతున్నట్లు, వెన్నెలనిజంగాకురిసిపోతున్నట్లు మధురానుభూతిని కలిగించిన ఆ గొంతు - ఎంత పుణ్యానికి ప్రతిఫలమో! తేనెవాక లొలికినటు ఆ మాధుర్యం జిహ్వకు అందినట్లు - సంగీతాన్ని అంతగాఆస్వాదించటం నాకదే ప్రథమం

ఆ మాటే అన్నాను లలితతో.

"అయ్యబాబోయ్! యీవేళ వీడు నిజంగా కవిత్వమే చెప్పేస్తున్నాడర్రోయ్!" అని కాస్సేపు అల్లరిచేసి, తరవాత నా స్టేట్మెంటు నిజమేనని ఒప్పేసుకుంది.

నేనన్నాను మళ్లా, "అయితే చమత్కారమేమిటంటే, అంతటి గాంధర్వమున్న వాళ్లకు సహజంగా అందాన్నివ్వడు భగవంతుడు. ఆయన పెద్ద పోషలిస్టు అటువంటి విషయాల్లో."

"ఆవిడ అందం ఎలావుంటే నీకెందుకురా అసలు? అయినా ని వాదన నే నొప్పుకోను. మంచి అందం, గొప్పగాత్రం ఉన్న వాళ్లెందరో ఉన్నారు" అంది లలిత.

"ఏమోలే! నాకలా అనిపించింది. ఆ గాయకురాలు నిజంగా అందగత్తె కూడా అయితే..." నాలో అనుకుంటున్న మాటలు పైకే అనేశాను.

"ఊ! అయితే?" రెట్టించింది లలిత

"ఏమీలేదు... పోవే!" అన్నాను

"ఆ! ఏమీ లేకపోవడమేం! యీ క్రికెట్ వీరుడు ఆ సంగీత కన్యమీద ప్రేమలో పడ్డాడన్నమాట. నాయనా! ఇంతవరకు "తొలిచూపులో ప్రేమ" గురించి విన్నాం యిప్పుడు తొలి "హియరింగ్" లో ప్రేమ గురించి చూస్తున్నాం బహుశా దీని "ఫౌండర్" నువ్వేనేమో?" అంటూ అల్లరి మొదలెట్టింది

"అబ్బ! ఆపవేబాబూ!" బ్రతిమాలాను.

"సరేలే! యింతకీ ఆవిడగారి వివరాలు, అందచందాలు విషయాలు గ్రహించి నీకు రిపోర్టు చేయాలన్నమాట మరి నా "ఫీజు" ఏమిస్తావ్? ఓ డబుల్ నెట్బెడ్ చీర కొంటావా? ఎంతో కాదులే, ఒక వంద రూపాయలు" దాని ధోరణికి కోపంనటిస్తూ.

"నీకు చీరకావాలంటే యిలా ఫీజు వసూలుచేయాలటే? ఎప్పుడన్నా నువ్వడిగితే"

"యిదో సరదలేరా! అయితే నీ కా 'ఇన్ఫర్మేషన్' కావాలని ఒప్పుకున్నావన్న మాట!" నవ్వుతున్నాను

ఎలాగో రేడియో స్టేషనులో ఎడ్రసు

ంపాదించి ఆమెను కలుసుకొని వచ్చింది లలిత.

"అన్నయ్యా! రెడీగా ఉండు వంద రూపాయలతో" అందొక రోజురాత్రి అన్నాలు తింటుంటే. అమ్మ వడ్డిస్తోంది మా యిద్దరికీ.

"ఏమిటే! దేనికి వందరూపాయలు?" అడిగాను ఏమీ తెలీనట్లు

"ఏమిటా! ఆ రోజు రేడియోలో పాట పాడి తమర్ని మైమరపించిన "రాధారాణి" గారు రేపుసాయంత్రం మనింటికి "టీ"కి రాబోతున్నారు ఆవిడను చూచి తమరు మూర్ఛ పోకముందే నా డబ్బు వసూలు చేసుకోవాలని" అంది లలిత

"ఎవరే ఆవిడ? వాడు మూర్ఛపోవడ మేమిటి?" అడిగింది మా అమ్మ, అర్థం గాక.

"ఎవరో కాదమ్మా! మనవాళ్లే వాళ్లది ఏలూరట. ఆమె యిక్కడ ఒక కాన్వెంటు స్కూల్లో టీచరుగా పని చేస్తోంది. మా క్లాస్‌మేట్ రమా వాళ్లింట్లోనే అద్దె కుంటోంది" అంటూ ఆవిడ వివరాలు అన్నీ ఏకరువు పెట్టింది మా సంభాషణ గురించి కూడా చెప్పింది

"బాగానే ఉన్నాయి, మీ గొడవలు" అంటూ తీయగ నవ్వింది అమ్మ

ఆ మర్నాడు మధ్యాహ్నం ఆఫీసుకు శలవు పెట్టేశాను. తలనొప్పిగా ఉందని.

"రాజకుమారా! వాళ్లు అయిదింటిదాకా రారు మనింటికి తమరు అనవసరంగా తల నొప్పి వగైరాలు తెచ్చుకొని శలవంతా ఖర్చు చేసుకో నక్కరలేదు" అంది లలిత.

అటువంటపుడు అమ్మ నా తరపు "ఏమిటే! వాడు పాపం తలనొప్పి అని యింట్లో ఉంటే ఆఫీసుకు పొమ్మంటావు నువ్వు?" అంటూ కసిరింది లలితను.

లలితకు నిజంగా రెండు వందలైనా ఫీజు' యివ్వవచ్చు ననిపించింది నాకు, రాధారాణిని చూశాక. అంతటి మధురగాయని ఇంత అందగత్తె కావటం, ఆమెతో పరిచయం కలగటం, నాకెంతో ఆనందంగా వుంది ఆమె నేరకంగా పొగడాలో అర్థంకాలేదు ఆమె పాటల్ని గురించి అభినందిస్తే, "థాంక్స్ అంతా మీ అభిమానం. ఏదో మామూలుగా పాడుకోవడమేగానీ, సంగీత జ్ఞానం కూడా అంతగ లేదు నాకు' అంది.

## అష్ట శరీరాలు

మనకు దేహం ఒక్కటే. ఆ దేహానికి కర చరణాదులైన అవయవాలుంటాయి. విశ్వమంతటా వ్యాపించియున్న భగవంతునికి ఎన్నో శరీరాలు! కల్పితాలయిన కరచరణాదులు ఉండవు. ఆ శరీరాలు ఎనిమిది విధాలుగా ఉంటాయని పూర్వులు సంగ్రహంగా చెప్పి ఉన్నారు. వాటిని మహాకవి కాళిదాసు ప్రపంచ ప్రఖ్యాతి వహించిన తన అభిజ్ఞాన శాకుంతల నాటకంలో నాంది శ్లోకంలో వివరించి ఉన్నాడు —

"యా సృష్టిః స్రష్టురాద్యా వహతి
విధిహుతం యా హవి ర్యా చ హోత్రీ
యే ద్వే కాల విధత్తః శ్రుతివిషయగుణా
యా స్థితా వ్యాప్య విశ్వమ్,
యా మాహుః సర్వభూతప్రకృతిరితి
యయా ప్రాణినః ప్రాణవంతః
ప్రత్యక్షాభిః ప్రపన్నస్తనుభిరవతు
వస్తాభిరష్టాభి రీశః"

## ధర్మపథం

బ్రహ్మ చేసిన మొదటి సృష్టి, జలం! 'అపఏవ ససర్జాదౌ' అని మన ప్రాచీనులు చెప్పుతూ ఉన్నారు. ఇది జలమయమైన శరీరం. యథాశాస్త్రంగా చేయబడే హోమాన్ని ధరించే అగ్ని మరొక శరీరం. ఇది తేజోమయ శరీరం. మూడవది హోమం చేసే యజమానుని శరీరం. పగటిని కలిగించే సూర్యుడు, రాత్రిని కలిగించే చంద్రుడూ — వీరిద్దరూ మరి రెండు దేహాలు. విశ్వం అంతటా వ్యాపించియున్న ఆకాశం మరొక శరీరం చరాచరాలయిన సకల ప్రాణులకూ కారణమూ,ఆధారము అయిన పృథివి మరొక శరీరం. జీవులన్నీ ప్రాణాలతో జీవించి ఉండు

"అలా అనకండి. సంగీతజ్ఞానం సంగతేమోగాని, మీగొంతు పలుకుతుంటే వీణ మీటినట్లుంది" అన్నాను.

మా లలిత అందుకొని, "అంతేకాదు రాధారాణిగారూ! మీరు చాలా అందగత్తెలని ఋజువుచేసి, మా అన్నయ్య దగ్గర వంద రూపాయలు పందెం వసూలు చెయ్యబోతున్నాను. మనిద్దరం 'ఫిఫ్టీ' 'ఫిఫ్టీ' ఏం?" అంది నవ్వుతూ. ఆమె అర్థం కానట్లు చూసింది లలిత అంతా చెప్పింది. నాకు మహాకోపం వచ్చింది.

"క్షమించండి! అది ఒట్టి అల్లరిఘటం" అన్నాను నేను నిజానికి ఆమె లలిత మాటలకు సంతోషించినట్లే నా కనిపించింది. తన అందానికి ఎంత 'కాంప్లిమెంటు' అది మరి?

నా మనస్సు రాధవైపు బలంగా ఆకర్షిత మయింది. కాని నాది "వన్‌వే ట్రాఫిక్" లాంటి ప్రేమ కాదని అనడానికి ఏ ఆధారమూ లేదు ఎలాగైనా ఆమె ప్రేమ పొందాలని బాగా వాంఛించాను.

ఏదో మాటవరస కన్నట్లు "మళ్లీ రాలేదేం రాధారాణిగారు?" అనడిగాను తరువాత ఒకరోజున, లలితను.

"యిదేమిట్రోయ్! రోజూ మనింటికి రావటాని కామెకేం పని? ఆరోజైతే ఏదో నేను బ్రతిమిలాడితే వచ్చిందికాని" అంది.

## పల్లవి లేని పాట

అలా అందేకాని, లలితకూడ రాధతో బాగా స్నేహం చేసుకుంది. తరవాత ఒకటి రెండు సార్లు ఆమెని మా యింటికి భోజనానికికూడా తీసుకొచ్చింది. మేమిద్దరమూ వాళ్లింటికి కూడా వెళ్లాం ఒకసారి.

నా ప్రేమసంగతి ఎవరితోనూ చెప్పకోలేక మహ బాధ పడ్డాను కొన్నాళ్లు. అసలు యాడాది క్రితంవరకూ నా పెళ్లి చేయాలని మావాళ్ళు చాల ప్రయత్నాలు చేశారు అయితే నేనింకా పెళ్లి చేసుకోనని మొండికేసుకుని కూర్చోవడంవల్ల మా నాన్నగారు, అన్నయ్య అంతగా ఆ విషయం పట్టించుకోవడం మానేశారు. ఎప్పుడన్నా అమ్మైనా ఆ విషయం ఎత్తకూడదా అనిపించేది, రాధను చూశాక.

ఒకరోజున నేనే తెగించి అమ్మనడిగాను, "రాధంటే నీ అభిప్రాయ మేమిటమ్మా" అని. మా లలితకూడా దగ్గరే ఉంది

"ఏ విషయంలోరా?" అడిగింది అమ్మ.

"అబ్బే! అసలు నీ ఉద్దేశ్యం..." అంటూ నీళ్లు నములుతున్నాను; కాస్త చెప్పకూడదా అన్నట్లు లలితకేసి చూస్తూ. అది నవ్వాపు కుంటోంది.

అప్పటికెలాగో దయదలిచి, "అది

టకు ఆధారమైన వాయువు మరొక శరీరం. ఈ విధంగా శివునకు పంచ భూతములూ– అంటే – పృథివి, జలం, తేజస్సు, వాయువు, ఆకాశం అనేవి, సూర్య చంద్రులూ, యజమానుడూ ఎనిమిది శరీరాలు ఇవన్నీ ప్రత్యక్ష శరీరాలు. భగవంతునికి ప్రత్యేకంగా శరీరమంటూ ఒకటి లేదు విశ్వంలో ఉన్న సమస్త వస్తువులూ అతని శరీరమే! అంటే ఆయన అంతటా వ్యాపించి ఉన్నాడని గ్రహించాలి.

ఈ శ్లోకంలో ఈ ఎనిమిదీ శివుని శరీరాలని ఉన్నది శివునికి అష్టమూర్తి అనే పేరు దీనివల్లనే వచ్చినది అయితే విష్ణువుకు ఎన్ని శరీరాలు? అని కొందరు అడగవచ్చు కాని శివునికీ,విష్ణువుకూ భేదం లేదు కాబట్టి ఆ ప్రశ్నకు అవసరం వుండదు. లేదా ఈశుడంటే త్రిగుణాతీతుడైన భగవంతుడని గ్రహించవచ్చును.

—బులుసు వేంకట రమణయ్య

---

కాదమ్మా! వీడు, రాధని"... అని ఆపి, "చెప్పనా?" అంటూ నాకేసి ఓసారి చూచి, చటుక్కున, "ప్రేమిస్తున్నాడే" అంది తనూ కొంచెం సిగ్గుపడుతూ. దానికెంత ఆపేక్షో నేనంటే.

"ఏరా! నిజమేనా?" అడిగింది అమ్మ.

"అబ్బె! మరి"... ఏదో అనబోయాను.

"ఒరేయ్! అన్నయ్యా! యింత ఎంకరేజ్‌మెంటు ఇస్తున్నా యింకా పుంజుకోలేకపోతే ఎలా పనికొస్తావురా?" అంది జాలి నటిస్తూ. నేను నవ్వాను, అమ్మకేసి చూసి

పరిస్థితులన్నీ నాకు అనుకూలిస్తున్నట్లే ఉన్నాయి. మా యింట్లో ఎవరికీ అభ్యంతరం లేకపోయింది. నా ప్రేమ విషయంలో. నాకు తెలిసి, ఏ ప్రేమకథా యింత సాఫీగా, విజయవంతంగా సాగిపోవడం అరుదు.

ఒకసారి లలితనేఅడిగాను, "ఆ అమ్మాయిని కూడా అడిగితే మంచిది కాదుటే, అసలిష్టముందో లేదో?" అని, అడగమన్నట్లు సూచిస్తూ.

"వెర్రి అన్నయ్యా! నిన్ను నువ్వు ఎందుకురా అలా తక్కువ చేసుకుంటావు? నేనంటే నిన్ను ఆటలు పట్టిస్తున్నాను కాని, నీ పర్సనాలిటీకి, అందానికి, ఉద్యోగానికి, నిన్ను చూసి ఏ పెళ్ళికూతురు కాదంటుందిరా?" అంది పొంగిపోయాను నా అర్హతలన్నీ తలుచుకొని.

"అదికాదే! వేరే ఏవైనా కారణాలుండవచ్చు... అసలు తెలుసుకోవడం మంచిది కదా అని"... నా మాట మధ్యలోనే

"నీకా సందేహాలేం అక్కరలేదు. నేను అభయమిస్తున్నానుగా! వాళ్ళ తల్లి తండ్రులతో మాటాడ్డమే తరువాయి" అంది ధీమాగా.

దానికేదో ఆధారం లేనిదే అలా అనదు అంటే రాధకుకూడ నేనంటే యిష్టమేనన్న మాట. నాకు నిజంగానే మేఘాలమీద తేలుతున్నట్లుంది మంచి రోజు చూసుకొని ఎవరినైనా వాళ్ళ ఊరు పంపిద్దామనుకొంటున్నారు మావాళ్ళు.

ఇంక నాకు ప్రతిరోజూ ఒక యుగంలా గడుస్తున్నది. ఎప్పుడు రాధారాణీ, నేనూ, ఒకటవుతామా! ఆమె అందంలో, ఆ దివ్య గాంధర్వంలో, ఎప్పుడు లీనమైపోతానా అని, ఒకటే కలలు.

* * *

స్కూలు నుండి వచ్చి ఇంట్లో పడుకున్నా నన్నమాటేగాని మనసంతా అదోలా అయిపోయింది. నాది రాధపట్ల నిజమైన ప్రేమ కాదేమో! లేకపోతే యింత చిన్న విషయాన్ని అంతగా చేసుకొని బాధపడతానా!

నా ఆరాధ్య దేవతగా ఊహించుకొంటున్న రాధ రూపం ఆ సమయంలో "ఫొటో నెగటివ్" లాగా ఎందుకు కనబడుతోంది? నిన్నటిదాకా మనసులో ఊహించుకొంటున్న మధురమైన ఊహలు యీ వేళ ఎందుకు కరువైనాయి? ఒకటే సమాధానం లభిస్తోంది. ఏ వ్యక్తి అయినా మరో మనిషిపట్ల ఎలా ప్రవర్తించాలి అన్న విషయంలో ప్రాథమికంగా నాకు గల అభిప్రాయాలకు వ్యతిరేకంగా ఉంది రాధ చర్య అంత చిన్న కారణంగా, నా ప్రేమ ఎగిరిపోతుందా, లేదా నా ప్రేమకు? ఆలోచిస్తున్నాను.

> త్వరలో
> కొత్త సీరియల్
> **వెన్నెల కన్నెలు**
> ప్రారంభం!

* * *

రాధా వాళ్ల ఊరు ఎవరూ వెళ్లనక్కరలేదనీ, ఆ ప్రయత్నంచెయ్యొద్దనీ నేననడం విని ఏమీ అర్థంకానట్లు చూశారు మా వాళ్లంతా. ఎంత తరచి అడిగినా కారణం చెప్పలేదు నేను. నాకు తెలుసు, నా కారణం వాళ్ళ దృష్టిలో ఎంత బలహీనమైనదో, ఎంత సహజంగా రాధ ప్రవర్తనను వాళ్ళు అంగీకరించగలరో!

అయితే. ఎంత తప్పించుకుందామన్నా లలితతో చెప్పక తప్పలేదు నా కారణాలు. అది తిట్టిందంటే దాని తప్పులేదు. రాధను నా వైపుకు ఆకర్షింప చేయడంలో దాని పాత్ర ఉందని నాకు తెలియకపోతేగదా!

లలిత అంది, "ఒరేయ్! నీకు బుద్ధుందో లేదో నాకు తెలియదు గాని, అసలే కారణం చెప్పలేకపోతున్నావంటే నీకు మతి సరిగ్గా లేదనుకోవాలి"


చెప్పాను మెల్లిగా దానితో నాకు కూడా కొంచెం ఆశవుంది, అది నన్ను అర్థంచేసుకోగలదని ఏదైనా ఘోరాన్ని గురించి విన్నా ఆఖరికి పేపర్లో చదివినా, నా మనసెంత వికలమైపోతుందో, మనిషి క్రౌర్యానికి మరో మనిషి గురవటం చూడలేక భోజనం కూడా మాని నేను బాధపడటం, దానికి తెలుసు.


నా మాటలు వింటూ, నా ప్రక్కనే వచ్చి కూర్చుంది లలిత.

"లల్లీ! ఏమాత్రం క్రౌర్యాన్ని చూడలేకపోవటం ఒక బలహీనతే కావచ్చుకాని నేను దాన్ని దాటలేకపోతున్నానమ్మ! నాకుకాబోయే అర్ధాంగికి అన్ని అర్హతలూ మించి, సున్నితమైన, పరిపూర్ణమైన దయాగుణముంటేనే ఆమెను నేను ఆరాధించగలనని ఈవేళే తెలుసుకున్నాను నన్ను నువ్వొక్కదానివే అర్థంచేసుకుంటే చాలు" అన్నాను


లలిత నావంక ప్రేమగా చూస్తూ, "ఎంత సున్నితంరా నీ మనసు! నీకు తగిన భార్య ఎక్కడ దొరుకుతుందా అని ఆలోచిస్తున్నాను" అంది తన సహజ ధోరణిలో

కొంచెం ఊరట కల్గింది, రాధకు అన్యాయం చేస్తున్నానన్న బాధకు కాని ఏం చేయను? నా "పాటకు పల్లవి ప్రాణం" అనుకున్న రాధకీ, టీచరమ్మ రాధకీ ఎంతో వ్యత్యాసం వుంది అదో అగాధం దానికి వారధి కట్టలేనంటోంది నామనసు






# పత్రికా డైరీ

## రాముడు — రాజకీయాలు

రామాయణం తరచి చూస్తే దశరథుడు కైకేయిని పెండ్లాడడానికి పూర్వమే శ్రీరామచంద్రుని అడవుల పంపినట్లు కొన్ని ఆధారాలు ఉన్నాయట. దశరథుడు శ్రీరాముని పట్టాభిషేకం చేయాలనే ఉద్దేశ్యంతో ముందుగా భరతుణ్ణి కేకయరాజు వద్దకు పంపించేశాడని, భరతుడు ఉంటే ఈ పనికి అడ్డు తగులుతాడని దశరథుని భయమనీ కూడా అనుమానించే ఆధారాలున్నాయట. సీతాదేవిని రావణుని చేత అపహరింపజేయడంలో కైకకు పాత్ర ఉన్నదని కూడా అనిపిస్తుందట. చిన్నప్పటి నుంచీ రామలక్ష్మణులు ఒక పార్టీగా, భరత శత్రుఘ్నులొక పార్టీగా ఉండినారనీ, దశరథుడు కూడా రామలక్ష్మణులను మారుమూల ఎక్కడో ఉన్న విశ్వామిత్రుని వద్దకు విద్యకు పంపి, రాజ గురువయిన వసిష్ఠునివద్దకు భరత శత్రుఘ్నులను పంపడం కూడా ఈ అనుమానాలకు బలం చేస్తుందట. శ్రీరాముడు వనవాసంలో ఉండగా భరతుడు పెద్ద సైన్యంతో వెళ్లాడు. ఆతనికి భయపడి శ్రీరాముడు దక్షిణ దిక్కుకు తరలివెళ్లిపోయాడు. చివరికి రావణుని సంహరించి, తన సేనతో అయోధ్యకు వచ్చిన శ్రీరాముని ఆతని బలగాన్ని చూసి భరతుడు ఇహ చేసేది లేక బేషరతుగా లొంగిపోయాడు అని కూడా తెలుస్తోందని, దీనికి శ్రీరాముడు అయోధ్య చేరాక ముందు హనుమంతుని చేత రాయబారం పంపడం, తాను నగర ప్రవేశం చేయకపోవడం అనే విషయాలు ఆధారాలనీ కూడా తెలుస్తోందట. రాజ్య దాహంతో జరిగిన కుట్రలకు ఎంచక్కా తెలుతోందని చండీఘర్‌లో భరివాన్‌సిం అనే ఆయన విశదం చేశారట అవురా! అవురవురా!!

## కుక్క అరుపుకి నష్టపరిహారం

జపానుకు చెందిన ఉర్‌అవా అనే నగరంలో 59 ఏళ్ల నేయోసుజిక్ అనే ఆవిడ తానసలే గుండె జబ్బున్న మనిషిననీ, పక్కింటి ఆయనకు నికూజిరోమొటొకి గారి కుక్క రాత్రి తెల్లవార్లూ భీకరంగా అరవడంవల్ల తనకు గుండె దడ ఇంకా తీవ్రమై తన రోగం మరింత అయిందనీ, కనుక తన యీ స్థితికి కికూజిరో మొటొకి గారే బాధ్యులని అందుగ్గాను తనకు నష్టపరిహారంగా 1,218,389 "యెన్నులు" 4,000 డాలర్లు యిచ్చితీరాలనీ కోర్టు వారిని ప్రార్థిస్తే కోర్టువారు విచారించి ఆ మొటోకిగారు 400,597 ఎన్స్ (1,300 డలర్లు) ఆమెకు యివ్వాలని తీర్పు చెప్పారట. ఈ రకం "లా" ఏన వూళ్లో (దేశం అనచ్చు) ఉంటే ఎంత బావుణ్ణు! బట్టూ యూజ్డె వోసరా ఫె బార్కింగ్ రోడ్డాగ్!!గాడోన్లా!!

## బయటపడ్డ గుప్త ధనం

ఇన్నాళ్ళ అతీ, గతి, లెక్కా డొక్కా లేకుండా దాచుకున్న డబ్బును ప్రభుత్వానికి తెలియపరచి ప్రభుత్వ సహాయం పొందవచ్చుననీ, ఈ చర్యకు డిసెంబరు 31వ తేదీ ఆఖరు రోజనీ కేంద్రప్రభుత్వ ప్రకటనానంతరం దాదాపు 1300 కోట్ల రూపాయల గుప్తధనం బయటపడిందని, దాదాపు 25 వేల మంది పైగా యీ అవకాశాన్ని వినియోగించుకున్నారనీ తత్సంబంధ శాఖ అధ్యక్షుడు ఎస్. ఆర్. మెహతా అన్నారట.

## ఖైదీల పెళ్ళి

రంగూన్‌కు నాలుగొందల ముప్పయి కిలోమీటర్ల దూరంలో వున్న వో జైలులోని యిద్దరు మగ ఖయిదీలు అదే జైలులో శిక్ష అనుభవిస్తున్న వో ఇద్దరు ఆడ ఖయిదీలను వివాహం చేసుకున్నారట వివాహంసమయంలో కూడా అధికారులు వారి చేతుల బేడీలు విప్పలేదట. ఎవరి ఆనందం వారిది, ఎవరి అనుమానం వారిది అదంతే! దట్సిట్!

## అమెరికాలో ఆహారకొరతా ??

కుక్కవంటి పెంపుడు జంతువులకు వేసే ఆహారాన్ని కొనుక్కుని, అమెరికాలోని పేద ప్రజలు తింటున్నారట. పెంపుడు జంతువుల ఆహారాన్ని అమెరికాలో తమ ఆహారంగా సుమారు పదిలక్షల మందికి పైగా వేరే గత్యంతరం లేక తింటున్నారట. ఈ విషయాలు వర్జీనియా కామన్వెల్తు యూనివర్సిటీకు చెందిన అసిస్టెంటు ప్రొఫెసరుగారు బయటపెట్టారుట. 1956 లోనే ఆయనీ విషయం పసిగట్టారుట. ఇంతే గాక మరోశాస్త్రవేత్త తాను నౌకాదళాలలో చేరాలనొచ్చిన వో యిరవై మంది యువకులను ప్రశ్నించి చూడగా వారు గతిలేక పెంపుడు జంతువుల ఆహారమేగాక లాండ్రిలలో వుపయోగించే స్టార్చి పొడరును తదితర పదార్థాలను కూడా క్షుద్బాధనణచడానికి వుపయోగించినట్టు తేలిందనీ అన్నారట.భలేభలే మన పక్కవాళ్ళబ్బాయి కూడా పరీక్షలో సున్నా చుడితే. . . అదో తృప్తి!! ప్చ్!! ఏవిటో!!

## అమెరికాలో పెరుగుతున్న నేరాలు


అమెరికాలో నేరాలు రానురానూ పెరిగిపోతున్నాయిట. 1974వ సంవత్సరంలో ఈ నేరాలు కోటి సంఖ్యకు చేరాయట. అమెరికాలో ప్రతి రెండో ఇంటికి వో తుపాకి ఉన్నదట. మరిహనేం! తుపాకి ఉత్తినే ఉంటుందా ఏం!

## విందులో విషాహారం

హైదరాబాదులోని హుస్సేని కాలనీలోనివో పత్రికా విలేఖరి యింట్లో వివాహ సందర్భంలో 19 వ తేదీన విందారగించిన వారిలో 58 మంది తదనంతరం జోరుగా వాంతులు చేసుకుని,గిర వచ్చిన వారిలా పడిపోయారట. వీరందర్నీ ఆసుపత్రిలో చేర్చి ప్రమాదస్థితి దాటేశారట. ఇంతకూ ఆ విందులో ఏ మందు కలిసింది, ఎందుకు, ఎవ చేత. . .వగైరాలు పోలీసులు లాగుతున్నారట.

## సినిమాహాల్లో నాటుబాంబులు

25వ తేదీన కడపలోని అప్సర థియేటరులో మొదట ఆట వదిలాక, థియేటరు సిబ్బందీ హాలు పరిశీలిస్తుండగా రెండు కుర్చీల సీట్లు ఎవరో కోసేసి, ఏవో లోపల కూరినట్లు కనుపించిందట. లోపల చెయ్యెట్టి చూస్తే దొరికినవి నాటుబాంబులని తేలిందట, అసలు థియేటరులో నాటుబాంబులు పెట్టాల్సిన అవసరం ఎవరికి ఎందుక్కలిగిందో తేలలేదింకా.



# ముగింపు ఇంతే!

నాగభైరవ ఆంజనేయులు



ఆ రోజు —

సరిగ్గా సాయంత్రం నాలుగ్గంటల నలభై రెండు నిముషాలకు నాంపల్లి స్టాప్‌లో బస్ కోసం వెయిట్ చేస్తున్న ప్రసాద్‌కు ఆ ప్రక్కనే నిలబడి మాట్లాడుకుంటున్న కాలేజీ గరల్స్ మాటలు వినబడ్డాయి. గతవారం పత్రిక వీక్లీలో వచ్చిన 'నిర్ణయం' కథగురించి చర్చించుకుంటున్నారు వాళ్ళు. వారి సంభాషణ కుతూహలంగా విన్నాడు ప్రసాద్. సన్నగా మెరుపు తీగలావున్న అమ్మాయికి ఆ కథ ఎక్సలెంట్‌గావుందట. మిగతా ఇద్దరికీ ఆకథ చెత్తగా వుందట. కథ ఎక్సలెంట్‌గావున్న అమ్మాయివైపు ప్రసాద్ ఒక్కక్షణం పరీక్షగా చూశాడు. లక్షల ఆస్తిని కాదని పేదవాడిని చేసుకున్న యువతి కథే నిర్ణయం.

కాసేపు తటపటాయించి చివరకు ఉత్సాహంగా వారి దగ్గరకెళ్ళి 'నాపేరు ప్రసాద్' అన్నాడు ఎటోచూస్తూ.

"చాలా బావుంది" అంది పిల్లికళ్ళమ్మాయి.

"అయితే ఏవిటంటా" అని ప్రశ్నించింది కీచుగొంతమ్మాయి.

ఏమీ అర్థంగాక అయోమయంగా చూసింది మెరుపుతీగ.

"వీక్లీలో నిర్ణయం కథ వ్రాసింది నేనే"

"ఈ ముఖానికితోడు కథలు వ్రాయటం కూడానా!" అన్నట్లు చూశారు పిల్లికళ్ళు, కీచుగొంతు.

'నిజంగానా' కళ్ళలో ఆశ్చర్యం తొంగిచూస్తుండగా అడిగింది మెరుపుతీగ.

"అమ్మాయిలతో మాట్లాడటానికి ఇదో కొత్తరకం నాటకం" పెదవి విరుస్తూ అంది కీచు గొంతు.

ప్రసాద్‌కు వళ్ళుమండింది. కోపంగా కీచుగొంతువైపుచూస్తూ జేబులోవున్న ఎం. ఓ. కూపన్ తీసి చూపించాడు.

"2-8-74 వ తేదీ ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రచురితమైన నిర్ణయం కథకు పారితోషికం" అని వుంది కూపన్‌లో.

మెరుపుతీగ ముఖంలో సంతోషం గంతులేసింది. ఉత్సాహం ఉరకలు వేసింది కళ్ళలో మెరుపు మెరిసింది.

"రచయిత ప్రసాద్ మీరేనా. చాలా ఆనందంగావుంది.—ఏదో చెప్పలేని అనుభూతి. మీరు వుండేది హైదరాబాద్‌లోనేనా" ప్రశ్నించింది.

ఆమె ఆనందానికి ప్రసాద్ ఉబ్బి తబ్బిబ్బయ్యాడు.

"అవునండీ. ఎ.జి. ఆఫీస్‌లో యు డి.సి."

"నేను మీ కథల్ని బాగా లైక్ చేస్తాను. కథలో కొత్తదనం, పాత్రల్లో వైవిధ్యం, శైలిలో నూతనత్వం మీ కథల్లో ప్రత్యేకతలు. వీక్లీలో మీపేరు కనుపిస్తే—ముందుగా ఆకథ చదివిగాని మిగతా పేజీలు చూసేది తెలుగులో వున్న కొద్దిమంది గొప్ప రచయితల్లో మీ రొకరు. చాలాసార్లు మీకు వుత్తరం వ్రాసి

పరిచయం చేసుకుందామనిపించింది ... కాని ఉత్తరాలు వ్రాయాలంటే మహాబద్ధకంనాకు. అందుకే వ్రాయలేదు" పరిసరాల్ని మర్చి పోయి సంతోషంతో బాగా ఎక్సయిటయి మాట్లాడుతుంది మెరుపుతీగ. ఆ మాటలు వింటూ గర్వంతో పొంగిపోతున్నాడు ప్రసాద్.

పిల్లి కళ్ళు, కీచుగొంతు మెరుపుతీగ భుజం తట్టి, 'ఏమిటీ ప్లాట్‌ఫాం లెక్చర్' అని అన్నారు సన్నగా.

"మీ అభిమానానికి చాలా థాంక్సండీ" అన్నాడు ప్రసాద్.

"నా పేరు ప్రభ. ఇది మా ఇంటి అడ్రస్. సండే ఈవనింగ్ రండి. ఎదురు చూస్తుంటా. మీతో చాలా మాట్లాడాలి" అంటూ వానిటీ బాగ్‌లోనుండి విజిటింగ్ కార్డు అందించింది మెరుపు తీగ...నో...ప్రభ.

అలా మొదలయింది ప్రభ — ప్రసాద్‌ల పరిచయం.

* * *

ఆదివారం సాయంత్రం ప్రభ వాళ్ళింటికి వెళ్ళాడు ప్రసాద్. అతనికోసమే ఎదురు చూస్తున్నట్టు వీధి గుమ్మంలో నిలబడివుంది ప్రభ. చిరునవ్వుతో ఆహ్వానించి లోనికి దారి తీసింది. ప్రసాద్ ఆమెను అనుసరించాడు. లాన్‌లో వేసున్న ప్రేము కుర్చీల్లో కూర్చున్నారు ఇద్దరూ.

ప్రసాద్ గతంలో వ్రాసిన కథల గురించి, ఏ కథ ఎక్కడ గొప్పగా వున్నదీ ఆ కథలు తనకు నచ్చిన కారణాలను ఏకధాటిగా చెప్పుక పోతుంది ప్రభ. కొన్ని కథలను కొద్దిగా మార్చి వుంటే యింకా మంచిఎఫెక్టు వచ్చి వుండేదని ఆ మార్పులను సూచించింది. ఆమె మాటలు వింటున్న ప్రసాద్‌కు ఒళ్ళంతా పులకింతగా, మనసంతా గిలిగింతగా వుంది. ఆమె పొగడ్తలకు మధురానుభూతిలో తేలి పోతున్నాడు. ఆమెజ్ఞాపకశక్తినికొనియాడాడు. ఆమె విమర్శనా దృష్టిని మెచ్చుకున్నాడు.

* * *

ప్రభ లేచివెళ్ళి కాఫీ తెచ్చిచ్చింది. ఆమె చూపుల్లో పండిన అభిమానానికి పొంగి పోయాడు ప్రసాద్. అతని రచనలమీద ప్రభ చూపుతున్న ఆసక్తికి గర్వపడ్డాడు.

లోకం చీకటి దుప్పటిని కప్పుకునేవేళ ప్రసాద్ ప్రభ దగ్గర వీడ్కోలు పుచ్చుకున్నాడు.

ప్రతి ఆదివారం సాయంత్రం ప్రసాద్ ప్రభ వాళ్ళింటికి వెళ్ళేవాడు. చీకటి పడేవరకు నేడు వస్తున్న కథల గురించి, పత్రికల గురించి చర్చించుకునేవాళ్ళు. కథకుల దృక్పథం మారాలని, సమాజ వికాసానికి పనికొచ్చే రచనలే రచయితలు చేయాలని ప్రభ చెప్పినపుడు ప్రసాద్ ఆమెతో ఏకీభవించేవాడు. కొత్తగా వ్రాసిన కథలు ముందుగా ప్రభకు చదివి వినిపించేవాడు. ఆమె ఏవైనా మార్పులు సూచిస్తే అలా మార్చేవాడు కథను. ప్రభ బాగాలేవన్న రెండు మూడు కథలను చించిపడేశాడు. పత్రికలనుండి కథల ప్రచురణను అంగీకరించినట్లు వుత్తరాలు వస్తే వాటిని ముందుగా ప్రభకు చూపేవాడు. అచ్చయిన కథలను ఆమెకు ప్రత్యేకంగా చూపి కథకు ఆర్టిస్ట్ వేసిన బొమ్మనుగురించి ముచ్చటించేవాడు. ప్రసాద్ కథలను ప్రభ మెచ్చుకుంటుంటే అతని హృదయం పరవశించేది. ప్రభ అతన్ని పొగుడుతుంటే మనసు ఆనందంతో పల్లవించేది.

* * *

ప్రసాద్ ప్రభల పరిచయమయి ఆరు నెలలయింది. సెక్షన్ మేనేజర్ మరోచోటుకి బదిలీ అవుతున్న సందర్భంగా ఆదివారం సాయంత్రం ఆయనకు వీడ్కోలుపార్టీ ఏర్పాటు చేశారు ఏ. జి. ఆఫీసులో. ఆ ఫంక్షన్‌కు ప్రసాద్ కూడా అటెండయాడు. పార్టీ పూర్తయేటప్పటికి రాత్రి ఎనిమిదయింది. రూంకి చేరి పడుకున్నాడేగాని ఎంతకీ నిద్ర పట్టలేదు. ప్రభ గుర్తుకు రాసాగింది. తన కథల్ని అభిమానించే వేలాది పాఠకుల్లో ప్రభ ఒకతి. ఆమెను చూడాలన్న తాప్రతయం, ఆరోజు కలిసి మాట్లాడలేదన్న వెలితి అతని మనసుని నలిపేశాయ్. భారంగా తెల్లవారింది. ఆఫీసుకి వెళ్ళాడుగాని ఏ పనీ చేయాలనిపించలేదు. చాలా బద్ధకంగా వుంది. గడియ గడియకు గడియారం వంక చూడసాగాడు. ఆరోజు మొదటిసారిగా ప్రసాద్ గ్రహించాడు— ప్రభను తాను ప్రేమిస్తున్నట్టు. ఆ ఆలోచనతో అతనిమనసు కుదుటపడింది. ప్రభకు తానంటే తగని అభిమానం. అంతకుమించిన గౌరవం. ఆమెను జీవిత భాగస్వామిగా చేసుకోవాలని అతని హృదయం ఆరాటపడసాగింది. ఈ విషయం ఆమెకు వెల్లడించాలని మనసు తహ తహ లాడింది.

సాయంత్రం ఐదయింది. ఆఫీసునుంచి నేరుగా ప్రభవాళ్ళింటికి వెళ్ళాడు ప్రసాద్.

## ప్రశ్న ?

వ్యవస్థ మారాలని
గొంతు చించుకుంటున్న కవి
రోజూ సానికొంపకు పోవడం చూచి,
టీ కొట్టు ముసలయ్య
గొంతెత్తి అడిగాడు
కవీ !
రొంపిలో కూరుకుపోయి
కళంకితమైన
పడచుల జీవితాల్ని
పవిత్రం చేస్తానని ఘోషించి,
వాళ్ళను మళ్ళీ
పెను రొంపిలోకి త్రోస్తున్న
నీవేనా
ఈ వ్యవస్థను మార్చేది అని ?

—పాయసం సుబ్రహ్మణ్యం

'ఏ కథన్నా ప్రచురణకి అంగీకరించినట్లు వుత్తరం వచ్చిందా పరుగెత్తుకుంటూ వచ్చారు' అంది కూర్చోమని కుర్చీ చూపుతూ. సంతోషంగా మెత్తగా నవ్వుతూ కుర్చీలో కూలబడ్డాడు ప్రసాద్. 'కాఫీతెస్తా' నంటూ లోనికి పోయింది ప్రభ.

ఎలాగయినా ఈ రోజు తన మనసులోని మాటను ప్రభకు చెప్పేయాలి. ఎలా చెబితే అందంగా, ఆకర్షణీయంగా వుంటుందో ఆలోచిస్తున్నాడు ప్రసాద్. "ఎందుకో ఈ పరాకు" అంది కాఫీ కప్పుతో వచ్చిన ప్రభ పరధ్యానంగావున్న ప్రసాద్‌నిచూసి. 'ఏం లేదు' అన్నాడు ఆమెముఖంలోకి చూస్తూ. ప్రభలో క్రొత్త సౌందర్యం కనుపించింది ప్రసాద్‌కి. కప్పును అందుకొని కాఫీ సిప్ చేశాడు.

"ప్రభా! నిన్నొకమాట అడగాలనుకుంటున్నా" ఆమె కనురెప్పలవైపు చూస్తూ అన్నాడు ప్రసాద్.

ఆమె మెత్తగా నవ్వింది. 'అలాగే' అంది.

"బాగా ఆలోచించిన మీదట నీవు నా భాగస్వామివయితే నా జీవితానికి పరిపూర్ణత






## ముగింపు ఇంతే

ఏర్పడుతుందనిపిస్తుంది అదీగాక నామనసులో నీమీద ప్రేమ వున్నట్టు ఈ రోజే గ్రహించాను'' నేలకేసి చూస్తూ అన్నాడు ప్రసాద్.

ప్రభ ఒక్క క్షణం నివ్వెరపోయింది. మరుక్షణంలోనే తెప్పరిల్లింది. నాలుకతో పెదాల్ని తడిచేసుకొంది. గొంతు పెగల్చుకొని

''ప్రసాద్‌గారూ! నా ప్రవర్తన మీ మనసులో ఆ అభిప్రాయం ఏర్పడటానికి దోహదమయితే మన్నించండి. మీరు గొప్ప రచయితలు. మంచి కథలు వ్రాస్తారు. రచనలో మీకున్న ప్రతిభకు ముగ్ధురాలనై రచయితగా మిమ్మల్ని ఆరాధిస్తున్నాను గొప్ప రచయితగా మిమ్మల్ని గౌరవిస్తున్నా ఇది నా వ్యక్తిగత విషయం

''పోతే... పెళ్లి మీకూ నాకూ మధ్య అంతస్తుల అగాధం చాలా లోతుగా వుంది. ఇద్దరిమధ్యా అడ్డుగోడలు చాలా ఎత్తుగా ఉన్నాయ్ మీరు యు. డి సి వెనక ఆస్తి అంతగాలేదు మా నాన్న కొన్ని లక్షలకు అధిపతి తన ఏకైక కుమార్తెను మధ్య తరగతి మనిషికిచ్చి పెళ్లి చేసే విశాల హృదయం ఆయనకు లేదు ఆయన్ను ఆయనకున్న ఆస్తిని కాదని మీతో వచ్చేయటానికి– ఇది మీరు వ్రాసే కథ కాదు. జీవితం. కథల్లో జరిగినట్టు జీవితంలో జరుగుతాయని అనుకోవటం మన భ్రమ మాత్రమే డబ్బులో, దానితో వాటిల్లే సుఖాల్లో పెరిగిన ఏ పిల్లా వాటికి దూరమవదు కథల్లోలా.

''క్షమించండి. మంచి స్నేహితులుగా మీ కెప్పుడూ నా మనసులో చోటుంటుంది''

ఆ మాటలు వింటున్న ప్రసాద్‌కి ముచ్చెమటలు పోశాయి అగాధంలో కూరుకపోతున్నట్లు ఫీలయాడు. తల దిమ్మెక్కింది.

'వస్తా' అని సమాధానంకోసం ఆగకుండా చరచరా నడుచుకుంటూ బయటపడ్డాడు ప్రసాద్.

ఆ తర్వాత ప్రభకు మరెప్పుడూ కనిపించలేదు ప్రసాద్. అతని కథల్ని మాత్రం అడపా దడపా పత్రికల్లో పడినప్పుడల్లా చదువుతుంది ప్రభ. అదివరకులాగానే మెచ్చుకుంటుంది ఆరాధిస్తుంది.

దీపావళి పోటీ సీరియల్ కథ

# మిణుగురులు


(గత సంచిక తరువాయి)

వారం రోజులు గడిచేయి. శేషయ్య తన ఉద్దేశ్యం ఎలా బయట పెట్టాలా అని ఆలోచిస్తున్నాడు ఒక్కొక్కమాటు ఇల్లు కూడ గుర్తువచ్చి భార్య అక్కడ ఎలా అవస్తపడుతోందో అన్న దిగులు ఆయన్నిపీడించ సాగింది.

చివరికోనాడు శాంతమ్మతో అసలు విషయం వెళ్ళగక్కేడు. 'ఏంలేదు శాంతమ్మా! దానికా వంట్లో బావుంటంలేదు పద్మని పంపిస్తావేమో అడిగిరమ్మంది మీ అక్కయ్య! మాకష్టాలు నీకష్టాలేఅనుకో ఈవృద్ధాప్యంలో ఎవరో ఒకరు కొంచెం మాకు అండగా ఉండక తప్పేటట్టులేదు ఏమంటావ్?' అన్నాడు.

బావగారి ప్రశ్న విని శాంతమ్మ కొంచెం చకితురాలైంది. తమ్ముడు కుటుంబం అంటే పట్టీ పట్టనట్టుగా — 'ఆఁవాళ్లెట్లాపోతే మనకేంకావాలి' అన్న ధోరణిలో మెలిగిన అక్కగారిలో బావగారిలో ఇంత మార్పు వస్తుందని ఆవిడ ఊహించలేదు కాలమే ఈ మార్పుకి కారణమనుకుంది. సంతానం లేక ముసలితనంలో ఒంటరిగా నిలబడిపోవటమే తమ రెండు కుటుంబాలకూ ఉన్న బాంధవ్యాన్నీ, రక్తసంబంధాన్ని ఆ దంపతులు తిరగవేసుకునే పరిస్థితి కల్పించిందని శాంతమ్మ అభిప్రాయపడింది.

అందులోనూ శేషయ్య ఊరినుంచి వచ్చి ఇంట్లో ఉన్న ఈ వారం రోజుల్లోనూ పిల్లలతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడుతూ, రాజుని వేణుని దగ్గరికితీస్తూ ప్రవర్తించిన తీరుచూసి తప్పకుండా ఆయనలో ఏదో మార్పు వచ్చినట్టే భావించింది. జరాభారంతో



కుంగిపోతూ కళ్లలో ఏదో నిస్సహాయత ప్రస్ఫుట మవుతోంటే ఇంట్లో తిరుగుతున్న బావగారు తప్పకుండా తనచేతనైన సాయం చేసి ఆదుకోవల్సిన వ్యక్తిలాగానే కన్పించేడు. తన సమాధానంకోసం వేచి ఉన్న శేషయ్యతో— 'సరే అలాగే పద్మని తీసికెళ్లండి' అని చెప్పింది శాంతమ్మ!

## 6

పేదవాని బ్రతుకులా జంటనగరాల్లో తెల్లవారింది. ప్రభావతి ఎనిమిది గంటల లోపలే ఇంటి పనులన్నీ ముగించుకుని లోపల గడియ వేసుకుని ఇల్లు జాగ్రత్తగా చూసుకుంటూ ఉండమని తల్లితో చెప్పి తాను ఇన్స్టిట్యూట్‌కి బయలుదేరింది. ఎల్లప్పుడూ జనంతో కిటకిటలాడుతూ రణగొణ ధ్వనితో ఘూర్జిల్లే నగర వీధులన్నీ ఆ సమయంలో మన్నుతిన్న పాముల్లా మత్తుగా పడి వున్నట్లుగా కనిపిస్తున్నాయి. జనం మెలి మెల్లిగా ఇళ్లల్లోంచి బజార్లలోకి వస్తున్నారు బస్ స్టాప్స్ దగ్గర, పాన్ దుకాణాల ముందూ జనం వచ్చి చేరుతున్నారు అట్టే రద్దీ లేని సిమెంట్ రోడ్డుమీద ఖాళీ పాల సీసాలు గలగల లాడుతోంటే ఓ మిల్కు వాన్ వేగంగా వెళ్లిపోతోంది ఖాళీ రిక్షాలు, ఆటోలు సవారీలకోసం అక్కడక్కడ ఆగి వున్నాయి


వెచ్చని ఉదయ కిరణాలు చలి మంటలా శరీరానికి తగిలి వెచ్చదనాన్ని కల్గిస్తోంటే తన వేపు ఒక్కసారి చూసుకుంది ప్రభావతి రోడ్డుమీద నడుస్తూనే. నిన్న ఆరవేసిన బట్టలవి అప్పుడే మాసినట్లు కనబడుతున్నాయి. అందులో సరిగా ఆరలేదు వెచ్చని శరీరానికి చల్లగా తగులుతున్నాయి. గాలికి రేగి ముఖం మీదికి పడుతోన్న ముంగురులని ఒకచేత్తో చెంపలమీదికి సవరించుకుంటూ తనలో తనే నవ్వుకుని తల ఒక్కసారి పంకించింది ప్రభావతి విద్యార్హతలు తగినన్ని వున్నా సంవత్సరాల పర్యంతం ఉద్యోగం దొరకదు దినదిన గండంగా బ్రతుకు గడపాల్సి వస్తోంది. చేసిన విఫల ప్రయత్నాలన్నీ తల్చుకుంటే పరిస్థితులపై విపరీతమైన కసి పెరుగుతోంది ప్రభావతికి! వీటన్నిటికీ ఎదురు నిలిచి తనే జయించాలి అన్న పట్టుదల ఎక్కువైంది! ఆమె లేత పెదాలు ఆ భావాన్ని సూచిస్తూ గట్టిగా బిగుసుకున్నాయి. వడిగా అడుగులు వేసింది ప్రభావతి.

*జరిగినకథ 2 :* చిన్నతనం నుంచి పెంచి పెద్దచేసి అల్లుడ్నిగా చేసుకున్న జగన్నాధంగారి మరణంతో కుటుంబభారం మోయడానికి ప్రయివేట్లు చెప్తుంటాడు ప్రభాకరం. ప్రభాకరం స్నేహితుడు ప్రకాశం. వుద్యోగంకోసం హైదరాబాద్ వచ్చిన ప్రకాశానికి నిరుద్యోగిని ప్రభావతితో పరిచయ మవుతుంది, జగన్నాధంగారి భార్య శాంతమ్మ. శారద, నీరజ, శ్యామల, పద్మ, రాజా, వేణులు వారి సంతానం. పద్మని తెచ్చుకుని బావగారి కుటుంబాన్ని ఆదుకోవాలని అంటుంది సీతమ్మ భర్త శేషయ్యతో.

నారాయణగూడ 'తాజ్‌మహల్' హోటల్ మీదుగా వస్తోంటే అక్కడున్న బిచ్చగాళ్లు ప్రభావతిముందు చేతులు చాచేరు. బియ్యం మొదలుకుని బట్టలవరకూ అప్పు తెచ్చుకుంటే కాని గడవని తన జీవితంకంటే వాళ్ల బ్రతుకే నయం అనుకుంటూ ముందుకు నడిచింది! మానవ జీవితాల్లోని వ్యత్యాసాలు, వాటిని సృష్టిస్తోన్న దారుణ సాంఘిక పరిస్థితులు ఒక్కసారి తరచి చూసుకుని అసంతృప్తితో పెదవి విరుచుకుంది.

దూరంగా రోడ్డు కవతలి కాలిబాట మీద ఎవరో యువకుడు తల వంచుకుని నెమ్మదిగా నడచిపోతూ ఉన్నాడు. అతన్ని చూడగానే ప్రకాశం గుర్తువచ్చేడు ప్రభావతికి! ఒకవేళ అతనే ప్రకాశ మేమోనన్న అనుమానంకూడ కల్గింది కాని వెంటనే తన ఊహ సరైంది కాదని తెల్సుకుంది. ప్రకాశం కళ్ళజోడు పెట్టుకోడు ఇతనికి కళ్లజోడు ఉంది. ఏదో తీవ్రాలోచనలో ఉన్నటు కూడ కనిపిస్తున్నాడు. ప్రకాశం అసలు ఆలోచనలు ఉన్నవాడిలా కనిపించడు ఉర్కి అమాయకుడిలా అగుపిస్తాడు కళ్ళని కప్పివేస్తోందా అనిపించే జుట్టూ, వెడల్పాంటి 'బాబీ' కాలర్‌తో భుజాలమీంచి వదులుగా కిందికి జారిన షర్టూ, బెల్‌బాటమ్ పాంటుతో ఉన్న అతన్ని కొంచెం పరీక్షగా చూశాక మూర్తి మనస్సులో మెదిలేడు!

మూర్తి ఇన్స్టిట్యూట్ షార్టుహాండ్ ట్యూటరు సినిమా హీరోలను వేషభాషల్లో అనుకరిస్తూ ఉంటాడు ఇన్స్టిట్యూట్‌లో అందరి దృష్టినీ ఆకర్షించాలని అతను చేసే ప్రయత్నాలు నవ్వు తెప్పిస్తాయి ఎవరికైనా! అలా ఆలోచిస్తూ నడుస్తోన్న ప్రభావతి దృష్టిపథంలోంచి తప్పుకుని అతను దీపక్ టాకీస్ వేపుగా నడిచి వెళ్ళిపోయాడు! ప్రభావతి ఆలోచనల్లో ఇక ప్రకాశం, మూర్తి ప్రవేశించేరు! ఇద్దరూ తనతో కలుపుగోలుగానే ఉంటారు. ఎక్కడ కనిపించినా నవ్వుతూ పలుకరిస్తారు. కాని ఆ నవ్వుల్లో ఉన్న తేడా—కొట్టొచ్చినట్టు కనిపిస్తూ ఉన్నా వాటికి అర్థం ఏమిటో ఇతమిద్ధంగా — తెల్సుకోలేని స్థితిలో ఆమె ఉండిపోవడం జరుగుతూం




రుచికరమైన, పుష్టికరమైన
బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు
B
BRITANNIA
BRITANNIA
Glaxo
BISCUITS
వెరిగే పాపాయిలకు
రుచివంతమైన తోడు
బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు మరీ అంత ప్రత్యేకమైన రుచి గలిగి ఉండటానికి ఏమిటి కారణం? వాటిలో గల సమృద్ధినిచ్చే, సంపూర్ణమైన పుష్టినిచ్చే లక్షణాలే. పిల్లలకు యివి యిష్టం, పెరుగుతారు ఎంతో బాగా వాటితో. బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు ఎదిగే ఈ పిల్లలకు ఎంతో మంచివి.
బ్రిటానియా
బిస్కట్లు అత్యుత్తమమైనవి
లింటాస్-BBC.GLX 6-140 TL

# మిణుగురులు

టుంది ఈనాడూ అంతే అయింది ఆ ఇద్దరి నవ్వులనీ తన మనస్సునే ప్రయోగశాలలో పెట్టి కాచి వడపోసినా అర్థం తేల్చుకోలేని స్థితిలో పడిపోయి, అలా ఆలోచిస్తూనే మెల్లిమెల్లిగా చిక్కడపల్లి వేపు నడక సాగించింది.

* * *

'హల్లో!' అన్న సుపరిచిత కంఠం విని తల ఎత్తి చూచింది ప్రభావతి! షార్టు హ్యాండ్ ట్యూటర్ మూర్తి నవ్వుతూ కనిపించేడు ఇన్‌స్టిట్యూట్ లోపలికి దారితీసే మెట్లు ఎక్కుతూ గోడవారగా నిలబడి ఉన్న మూర్తి వేపు ప్రశ్నార్థకంగా చూసింది ప్రభావతి!

'ఏమనుకోకండి వేరే అర్జంటు పనుండి ఈ రోజు కొంచెం ముందుగా తీసుకున్నాను క్లాసు' అన్నాడు మూర్తి! ఆమె రవ్వంత నిరుత్సాహంగా ముఖంపెట్టి మెట్లెక్కివచ్చి మూర్తికి ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో నిలబడి లోపలున్న గోడ గడియారం వేపు చూసి — 'నేనూ కొంచం లేటైనట్లున్నాను' అంది తన లోపంకూడ కొంత ఉన్నట్లుగా.

'మనది ఇండియన్ పంక్చ్యుయాలిటీ మరి' అన్నాడు మూర్తి వ్యంగ్యంగా.

'మాదెలాఉన్నా మీది మాత్రం కనీ వినీ ఎరుగని పంక్చ్యుయాలిటీ' అంది ప్రభావతి ఎత్తిపొడుపుగా నవ్వుతూనే!

మూర్తి రాజీ పడుతున్న ధోరణిలో — 'ఇవాళ క్లాసు తొరగా తీసుకుంటానని ప్రిన్సిపాల్‌తో చెప్పేను. నిన్న కనిపించిన స్టూడెంట్సుతో కూడ చెప్పేను అందుకే ఇవాళ చాలామంది అర్లీగా వచ్చేశారు'అన్నాడు తనేం పొరపాటు చెయ్యలేదన్నట్లుగా

'ఇంతకీ ఇవాళ క్లాసు ఎందుకింత వేగిరం తీసుకున్నారు?' అనడిగింది ప్రభావతి!

'ఇవాళ నాకో చిన్న ఇంటర్వ్యూ ఉందండీ ఏదో చిన్న ఉద్యోగం' అన్నాడు మూర్తి తన మామూలు మందహాసంతో! రవ్వంత గర్వం కూడ అతని కళ్ళలో కనపడింది ప్రభావతికి! అతడు ఉద్యోగస్థుడు కాబోతున్నాడు కనుక కొంచెం గర్వపడుతున్నట్లు కనపట్టంలో తప్పేమీ లేదనుకుంది ప్రభావతి

'ఏంటిసార్!' 'ఏదో ఉద్యోగం గట్రా అంటున్నారు' అంటూ లోపలనుంచి వచ్చి వాళ్ళ దగ్గరగా నిలబడ్డాడు ప్రకాశం.

'అవునండీ! అక్కడెక్కడో అమ్మకానికి ఉద్యోగాలున్నాయిట కొంటారేమిటి?' అన్నాడు మూర్తి టాపిక్ మార్చేస్తూ.

'లంచాలు తీసుకుని ఉద్యోగాలిస్తున్నారని విన్నాను కాని, అమ్మటం అంటూ ఉందని ఇదే తెల్సుకోటం' అన్నాడు ప్రకాశం.

'రెండూ ఒకటేనండీ! వినటానికి కొంచెం ఇంపుగా ఉంటుందని అలా అంటున్నారంతే!' అంది ప్రభావతి!

'లేదులెండి రెంటికీ కొంచెం తేడా ఉంది' అన్నాడు మూర్తి.

'ఆ తేడాలన్నీ మనకెందుకుసార్! మనకు కావల్సింది ఉద్యోగం డబ్బు ఎదురిచ్చుకోవాల్సి వచ్చినాసరే!' అన్నాడు ప్రకాశం

'అయితే మీరు వాచ్‌మన్‌గా పని చేస్తారా చెప్పండి' అన్నాడు మూర్తి! 'వాచ్‌మాన్' అన్నమాట విని ప్రకాశం ముఖం చిన్నబోతుందనుకున్న మూర్తికి 'డబ్బు వస్తుంటే ఏ ఉద్యోగం అయితే ఏమండీ! అది లేక నేనిప్పుడు బాధపడటంలేదా' అన్న ప్రకాశం మాటలు కొంచెం ఆశ్చర్యాన్ని.. కలిగించాయి.

'అంత చిన్న ఉద్యోగం చెయ్యటానికి మీకు సిగ్గుగా ఉండదూ?' అన్నాడు మూర్తి!

'ప్రస్తుతం ఏ ఉద్యోగం లేకుండా ఉండటమే సిగ్గుగా ఉంది. ఈ బాధని భరించేకంటే ఏదోఒక ఉద్యోగం చెయ్యటమే మంచిది అన్నాడు ప్రకాశం.

'బావుందండీ మీ వరస నేను మాత్రం ఏదిపడితే అది చెయ్యలేను బాబూ!' అన్నాడు మూర్తి అదోరకంగా పోజు పెట్టి.

'ఊర్కే అలా కోసెయ్యకండి మీరిప్పుడు ఇన్‌స్టిట్యూట్‌లో చేస్తున్నది కూడ ఓ గొప్ప ఉద్యోగమంటారా' అన్నాడు ప్రకాశం.

దాంతో మూర్తి ముఖంమ్లానమైంది. అమాయకుడిలా కనిపించే ప్రకాశానికి అంత అవగాహనశక్తి ఉన్నందుకు ఆశ్చర్యపడుతూ నుంచుండిపోయాడతను తనకు పరిచయమున్న వ్యక్తికాక మరో కొత్త వ్యక్తిని చూస్తున్నట్టుగా ప్రకాశాన్ని కన్నార్పకుండా చూస్తూ నుంచుండిపోయింది ప్రభావతి. మూర్తి, ప్రకాశం ఆపైన ఇంకా మాటా మాటా పెంచుకుని ఘర్షణ పడతారేమోనని కూడ లోపల్లోపల భయపడింది. తను అన్న

(39 వ పేజీ చూడండి)

(గత సంచిక తరువాయి)

# సీరియల్ మనుగడలో మలుపులు

జీడిగుంట రామచంద్రమూర్తి

వ్యాపారపు పంటలు వేసి, రొక్కానికి అమ్ముకుని, ఇంటిలోని ఇనప్పెట్టెల్లో నోట్లకట్టలు నింపుకోవటంకంటే అనాదిగా వస్తున్న పశు సంపద – పచ్చిమేతకీ – కమతగాళ్ల ఇంట్లో నూకల్లేకపోతే, అంగడి కెళ్లి కొంగు చాపుకునే దురవస్థకీ, చోటీయకుండా – కావలసినంత పశుగ్రాసం, తగినంత ధాన్య సంపదా వుండాలని ఆదిశేషయ్య చేస్తూవచ్చిన సద్బోధ, అలా ఆ లోగిలిని కాపాడుతూ వచ్చింది ఆ యింట్లో లేగదూడల్ని గంతులేయనిచ్చింది

అందుకే వెంకట్రామయ్య కల్పించుకొనక పోయినా, తిండి కొరత ఎరుగని కమతగాళ్లు విశ్వాసంతో ఆ లోగిలిని అంటిపెట్టుకొని, పాడీ – పంటని కాపాడుతూ వస్తున్నారు

కానీ వెంకట్రామయ్యకి 'తనేదో వెనకపడి పోతున్నా'ననే ఊహ కలగగానే, 'తనూ పొగాకు వేస్తే ?' అన్న ఆలోచన వచ్చింది "వ్యాపారపు పంటల్ని నమ్మకూడదూ, వస్తే డబ్బూ, పోతే బీడూ" అని చెప్తున్న కమతగాళ్ల మాటని విని ఎంచుకోకుండా, పొగాకు 'బారన్' కట్టించటానికి ముహూర్తం పెట్టించాలనుకుని పంతులుగారికి కబురుపెట్టాడు

ఆరోజు శుక్రవారం

రాధ పట్టుపరికిణీ కట్టుకుంది తెల్లటి వోణీ వేసుకుంది పళ్లెంలో పసుపూ, కుంకుమా, కర్పూరం, అరటిపండ్లు పెట్టుకుని చావిడివైపు వచ్చింది అప్పటికే రాజు గంగిగోవుని శుభ్రంగా కడిగి గంతులేసే లేగదూడకి పోట్లాట నేర్పుతున్నాడు

రాధ వాడ్ని వారించి ఆవుని పసుపుకుంకుమలతో అలంకరించి నమస్కరించింది హారతి యిచ్చింది అరటిపండ్లని ఆత్రంగా అందుకుంటున్న దాని నాలుక చేతికి తగలగానే తన శరీరమంతా గగుర్పొడిచింది

అలా అమాయకంగా, తనలాగే మాటలురాని అందమైన ఆవు, కళ్లు తిప్పుతూ తోకను ఆడిస్తూ – అరటిపళ్లు తింటుంటే – రాజు కళ్లల్లో ఆనందంతో నీళ్లు తిరిగాయి

మిగిలిన ప్రసాదాన్ని నాన్నకిచ్చే ఉద్దేశ్యంతో చావిడి వెనకవైపు నవ్వారు మంచంమీద కూర్చుని పంతులుగారి రాకకోసం ఎదురుచూస్తున్న వెంకట్రామయ్య దగ్గరకు వచ్చింది రాధను చూసిన వెంకట్రామయ్య ఉలిక్కిపడి లేచాడు అపర పార్వతీదేవిలా కనిపించిన తన కూతుర్ని చూడగానే తనకే నమస్కరించబుద్ధయింది ప్రసాదం తీసుకుని – ఏదో గుర్తుకువచ్చి లేచి, బయటికి వచ్చాడు సావిట్లో దూరంగా – లేగదూడని గోముగా – నిశ్చింతగా – హాయిగా, నాలుకతో వళ్ళంతా పరామర్శిస్తున్న గంగిగోవును చూసి నిశ్చేష్టుడయ్యాడు

తను పోగొట్టుకున్నదేదో – ఎక్కడుందో అన్నట్టు చుట్టూ వెతికాడు అంతలో దూరంగా వచ్చే పంతులు కనిపించాడు ఈ లోకంలోకి వచ్చి పంతులు కెదురు వెళ్లాడు

"రండి పంతులుగారూ !" ఆహ్వానించాడు వెంకట్రామయ్య

"నమస్కారం ! ఎందుకో కబురుచేశారట !" అని, తల వంచుకుని నడచి వెడుతున్న రాధను చూసి విషయం అర్థమైనట్టు ముసిముసిగా నవ్వుకున్నాడు

"శుభం ! అన్నట్టు ఈ పిల్లవాడు ఎవరన్నారూ ?" అటుగా వచ్చిన రాజును చూస్తూ అడిగాడు పంతులు

"వీడా ? ఇంట్లో పనికి అడ్డం వస్తాడని పట్నం నుంచి తీసుకొచ్చాను ఓ అనాథ !"

"ఆహా ! ఆదిశేషయ్యగారి ప్రాంగణంలో అనాథలకు ఆశ్రయం ఎందుకుండదూ ? చెప్పండి ! ఏం శలవిస్తారు ? అమ్మాయికి ఓ ముహూర్తం పెట్టించమంటారు అంతేగా ?" కూర్చుంటూ అన్నాడు పంతులు

"కాదు పంతులుగారూ ! పొగాకులో విపరీతంగా లాభాలు వస్తున్నాయి నాన్న వుండేటపుడు ఆ జోలికి వెళ్లలేదు ! ఇదిగో, ఈ ఊళ్ళో పొగాకు వేసుకుని నాకంటే నాగరికంగా వుండేవాళ్లని చూస్తే నాకూ వెయ్యాలనిపించింది ! ఓ రెండు 'బారన్లు' కట్టిస్తే – ఆకు కాల్చించుకోవటానికి అనువుగా వుంటుందనుకున్నాను గుణార్థానికి ముహూర్తం ఏదైనా చూస్తే–" అంటున్న వెంకట్రామయ్య మాటలు పూర్తిగా వినకుండానే –

"అయ్యయ్యో ! ఆ సంగతి తెలిస్తే పంచాంగం యిక్కడికే పట్టుకొచ్చేవాణ్నే !" అన్నాడు పంతులు నొచ్చుకుంటూ

"ఫరవాలేదు ! మంచి పనే జరిగింది మీరు వచ్చేలోపల అభిప్రాయం మార్చుకున్నాను" వెంకట్రామయ్య మాటలకు ఆశ్చర్యపడి–

"అదేమిటండీ ! ఒకవేళ మీరు ఆలోచించిన ముహూర్తం మంచిదికాదేమో !" అన్నాడు పంతులు

"కాదులెండి పంతులుగారూ ! మా అమ్మాయి ఆవుకి పూజ చేస్తూంటే అన్పించింది 'పంట', వ్యాపారం అయినపుడు మనిషి 'వ్యాపారమే' మాట్లాడుతాడు కూలివాడికి గింజలు బదులు డబ్బు యిస్తానంటాడు ఈ రోజుల్లో డబ్బుకి ధాన్యం ఎంత వస్తుంది చెప్పండి ? ఇంట్లో పనిచేసి చేలో పండేది తింటున్నవాళ్లనీ హాయిగా ఆదమరచి చేలో చేసిన శ్రమని నెమరులో మరచిపోతున్న ఆ పశువుల్ని చూస్తే పొగాకుపంట వద్దనిపించింది"

"నిజమేననుకోండి ! కానీ డబ్బు వచ్చే మార్గం కనిపిస్తూంటే వద్దని వదిలేస్తామా ?"

"కాదులెండి పంతులుగారూ ! పొగాకు వేస్తే – ఆ పశువులికి ఎండుగడ్డే గతి ! అన్నం తినకుండా మనం కాఫీలమీద బ్రతికితే ఎలా వుంటుందో వాటి గతికూడా అంతే ! నా యీ తరానికి యిలా గడవనీయండి" అన్నాడు తృప్తినిండిన గొంతుతో

"అవునండీ మరీ " చెప్పలేక ఆగిపోయాడు పంతులు

"ఏమిటీ సందేహిస్తున్నారు ?"

"ఏమీ లేదులెండి"

"ఫరవాలేదు చెప్పండి !"


"'అపుత్రస్య గతిర్నాస్తి' అన్నారే కానీ, ఈ కాలంలో ఎవరూ పట్టించుకోవటంలేదనుకోండి ! అయినా మీరు పెద్దవారయ్యాక, ఈ లోగిలీ, భూమీ పుట్రా, తనదిగా చేసుకునేవాడుంటే మనకీ పెద్దతనంలో కాస్త మనశ్శాంతి !" ఏమంటారన్నట్టు చూశాడు పంతులు

నిట్టూర్చాడు వెంకట్రామయ్య

మళ్లీ పంతులే అన్నాడు

'భగవద్విలాసం ఎలా వుంటే అలా జరుగుతుంది నాకూ ఉన్నారు నలుగురు కొడుకులు తలో దారీ అయిపోయారు నా పొట్ట నేనే తడువు కుంటున్నాను ఏం చేస్తాం ? అన్నట్టు చెప్పటం మరచిపోయి ను – హనుమజ్జయంతి ఉత్సవాలు మొదలవబోతున్నాయి నేనే ఈ సందర్భంలో మీ దగ్గరకు రావాలనుకున్నాను ఈసారి చంద

**జరిగిన కథ 4 :** తన చిన్ననాడే తమతో సంబంధం తెంపుకున్న మేనమామ వెంకట్రామయ్య యింటికి వచ్చిన సూర్యప్రకాశరావు తనెవరో చెప్పకోవాల్సి వచ్చినందుకు బాధపడ్తాడు వెంకట్రావ్ భార్య వర్ధనమ్మ కూతురు రాధ తన తల్లి బ్రతికున్నపుడే తన పెళ్లాంగా ముద్ర వేయించుకున్న రాధ ఎలా వుంటుందో తెలీకపోయినా ప్రాణప్రదంగా ప్రేమిస్తాడు సూర్యం సూర్యానికి రాధ నిచ్చి పెళ్లి చేయటం తనకిష్టం లేదని వెంకట్రామయ్య వర్ధనమ్మతో అంటూన్న మాటలు వింటాడు సూర్యం వెంకట్రామయ్య మనస్తత్వం తెలుసుకున్న సూర్యం ఆ వూరి నుంచి వచ్చేస్తాడు కమతగాడైన తనను ఆదిశేషయ్య అల్లుడుగా చేసుకోవటం, భార్య శాంత మరణం, వెంకట్రామయ్య ప్రవర్తన అన్నీ గుర్తు తెచ్చుకుంటాడు శేషగిరి రాధను కోడలుగా చేసుకోటానికి అడగటానికి వచ్చిన శేషగిరి అవమానం పొందుతాడు వుద్యోగం కోసం హైదరాబాద్ బయల్దేరతాడు సూర్యం



ఏసూళ్ళ నా చేతి కిచ్చారు! తమ ఆనవాయితి పోనీయరుగానీ — నేను మనవి చేసేదేమిటంటే, పుణ్యమూ పురుషార్థమూ కలిసివచ్చేలా, మీ పేరు పదిమందీ చెప్పుకునేలా చేయాలని నా పట్టుదల ఈ సారి మా ధర్మశాలకి మీరు విచ్చేసి యథోచితంగా ఏదైనా ఇవ్వాలని'' —

వెంకట్రామయ్య మాట్లాడలేదు

''మన జీవితంలో కొనుక్కోలేనిది ఒక్కటే వుంది బాబుగారూ! అదే మనశ్శాంతి! దాన్ని దానధర్మాలతో మనం పొందగలుగుతాం అవతలి వాళ్ళ మనమీద చూపే ఆప్యాయత మనకు ఎనలేని మనశ్శాంతి నిస్తుంది మనకు లేనిదాన్ని గురించి వచ్చే ఆలోచనలు దూరం చేస్తుంది'' —

పంతులు చెప్పటం పూర్తికాగానే, ఒక నిర్ణయానికి వచ్చినవానిలా అక్కడనుంచి లేచాడు వెంకట్రామయ్య

''అవును సిద్ధాంతిగారూ! నేనే స్వయంగా — ఈసారి అక్కడికి వద్దామనుకుంటున్నాను'' అన్నాడు

''భగవదనుగ్రహం! శుభం! మరి నాకు శలవిప్పిస్తే — చాలా పనులున్నాయి''- పంతులుకూడా లేచాడు

'వెళ్లిరండి' అంటూ తనూ నాలుగడుగులు ఆయనతో ముందుకు వేశాడు వెంకట్రామయ్య

దూరంగా తులసిమొక్క చుట్టూ ప్రమిదలు వెలిగిస్తున్న రాధను చూసి — ఓ క్షణం ఆగి — పంతులు అన్నాడు

''మీరేమీ అనుకోకపోతే — ఒకటి మనవి చేస్తాను 'నన్ను పిలిపించిన కారణం మరో దివ్య ముహూర్తానికేమో' అనుకున్నాను ఈ చావిడికి మామిడాకులు స్వయంగా కట్టాలనుకున్నాను'' —

''రాధమ్మ పెళ్లికేం తొందర్లెండి'' —

''అలా అనకండి! ప్రకృతి ఋతు ధర్మం మారిస్తే - కృషితో నాస్తికి అర్థం వెతికినా కనిపించదు ఎప్పుడు ఏది కావాలో - అది అల్లా జరిపించవలసిందే'' —

''ఇందులో నేను జరిపించే దేముందీ! — మీరున్నారుగా'' — వెంకట్రామయ్య అన్నాడు

''ఆహా అది మీ మంచితనం, నా భాగ్యం, రాధమ్మ అదృష్టం, ఇహ దేవుడి ఆశీస్సులే తరువాయి వెళ్ళివస్తానండీ!'' —

''మంచిది! ఉంటాను!'' అని నిలబడ్డాడు వెంకట్రామయ్య ఆతనిలో దానధర్మాలపట్ల వచ్చిన మార్పుని ఆలోచిస్తూ పంతులుగారు పోస్టాఫీసువైపు వడిచారు

* * *

నిర్మలమైన నీటితో ఆ పుష్కరిణి నిండుగా వుంది పట్నంలోని బెట్టును గుర్తు చేస్తూ తెలిమబ్బులతో నిండిన ఆకాశం, ప్రకృతిమాతకు చల్లని గొడుగు పట్టినట్టుగా వుంది!

ఆ వాతావరణంలో అడుగు పెట్టిన వెంకట్రామయ్యకు పీడకలను మరచిపోయేటంత ఆనందం కలిగింది పుష్కరిణిలో స్నానం చేశాక వినూత్న ఆనందం వింతగా మెరిసింది.

ఆవుల్ని, గొర్రెల్ని, ఆలయం చుట్టూ తిప్పుతూ — వాటికి పసుపు కుంకుమలు చల్లుతూ — ఆనందంగా అరుస్తున్నారు పశులకాపర్లు

సతులనూ, ధనతతులనూ మర్చిపోతే, ఆలోచించడానికి మిగలక, అలాగే చూస్తున్న భక్తుల్ని — సంసారాల్ని చక్కదిద్దమనో సంతాన వరాలు ఇమ్మనో, ప్రాధేయపడుతూ సాష్టాంగపడిన ఆడవాళ్ళనీ పరిశీలిస్తే — ఇంత కాలం తనేదో పోగొట్టుకున్నట్టుగా మరోసారి బాధపడ్డాడు వెంకట్రామయ్య

తన భార్య వర్ధనమ్మ స్నానం చేసి, ఆ తడి బట్టలోనే పొంగలి పెట్టింది. రాధ విస్తళ్ళ

కడుపునిండా, మనసునిండా, తృప్తిగా భోంచేశాడు ఆ రోజు

ఆంజనేయస్వామి ఆలయంలో ఆకుపూజ చేయించిన తరువాత — ఆ సాయంత్రం కొండ మీదున్న నృశింహాలయానికి కూడా వెళ్లి దర్శనం చేసుకున్నాడు వెంకట్రామయ్య దగ్గరే వున్న ధర్మశాల వైపు వెళ్లి పంతుల్ని పరామర్శించటమే కాకుండా, తను తెచ్చిన పైకం యివ్వబోయాడు

వంట అజమాయిషీలో కుస్తీపట్టిన వస్త్రాదులా, చెమటలో మునిగున్న పంతులు నవ్వుతూ స్వాగతం చెప్పి, దేవాలయ ప్రాంగణంలో వున్న ఆఫీసుకు తీసుకెళ్లాడు

''అయ్యా నమస్కారం! ఎవరొస్తున్నారో గ్రహించారుకదా? ఇంతకుముందు తమతో మనవి చేసుకున్నాను — వెంకట్రామయ్యగారనీ! వీరి తండ్రిగారైన ఆదిశేషయ్యగారు భక్తాగ్రగణ్యులు స్వామివారి ఆశీస్సులు స్వయంగా పొందినవారు'' వెంకట్రామయ్యని పరిచయంచేస్తూ అన్నాడు పంతులు

వెంకట్రామయ్య, తన కెదురుగా, ఎర్రగా తిలకం దిద్దుకుని, ఖద్దరు లాల్చీలో వున్న యువకుడికి నమస్కరించాడు అవతలి వ్యక్తి కూడా ప్రతి నమస్కారం చేసాడు

''వీరు శ్రీపతిగారు! కొత్తగా వచ్చిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారు! ఆఫీసరుగా కనిపించరని నేను వేరే చెప్పనవసరంలేదు! వీరు వచ్చిన తరువాతే, భక్తుల శ్రమలన్నీ తగ్గాయి'' అంటూ శ్రీపతిని కూడా వెంకట్రామయ్యకు పరిచయం చేశాడు పంతులు

వెంకట్రామయ్య తానివ్వదల్చుకున్న పైకం శ్రీపతికిచ్చి అన్నాడు— ''ఏదో ఈసారికిది స్వీకరించండి'' అని!

''అమ్మమ్మ! ఎంతమాట! యథోచితం కానిది మీరిస్తారా? భగవదేచ్ఛ లేనిది అసలు మీరు తెస్తారా?'' అంటూ నీళ్ళునమిలాడు పంతులు

శ్రీపతి పైకం తీసుకుని, బల్లమీదనే వున్న క్యాష్ చెస్ట్'లో వేసి, అక్కడున్న నౌకర్ని పిలచాడు

''తమరిపుడు ఎక్కడ దిగారూ?'' అని వెంకట్రామయ్యను ప్రశ్నించాడు

''మనవాళ్లందరూ గూడు బళ్ళు కట్టుకొచ్చారు అక్కడే కొండ క్రింద వున్నారు'' — అన్నాడు వెంకట్రామయ్య

''ఆహా అదేం కుదరదు మీరీ కొండమీద సుఖంగా ఓ కాటేజీలో వుండండి!'' — అంటూ నౌకర్ని ఆ పనిమీద పంపించాడు

వెంకట్రామయ్యకి శ్రీపతిని చూస్తే ముచ్చటేసింది — ఆ చొరవకీ, ఆ ఉరకలు వేస్తూ వేయిస్తున్న అజమాయిషీకీ!

తిరిగి వస్తూంటే శ్రీపతి మళ్లీ అన్నాడు -

''మీరు ఓ వారం రోజులుండి ఉత్సవాలయిందాకా వెళ్లటానికి వీల్లేదు అన్ని సౌకర్యాలు ఇక్కడే వున్నాయ్'' అని

ఎన్ని అసౌకర్యాలున్నా అక్కడే గడపాలని వుంది వెంకట్రామయ్యకి

ఆ సాయంత్రమే క్రిందనుంచి అందర్నీ తీసుకొచ్చి కాటేజీలో చేరాడు 'వంట సామానులన్నీ చేరాయా ?' అని పలకరించటానికి వచ్చిన పంతులు 'వసతిగా వుందా ?' అనికూడా అడిగాడు

"చాలా బాగుంది" అన్నాడు వెంకట్రామయ్య "అలాంటివి ఎన్ని గదులున్నాయ్ ?" అని ప్రశ్నించాడు

అటూ ఇటూ చూసిన పంతులు అన్నాడు

"నిస్వార్ధ చింతతో పని చేస్తే అంతా అలాగే వుంటుంది ! ఆఫీసరుగారు ఎవరూ ? శ్రీపతిగారున్నారు చూశారూ ? ఎవరనుకుంటున్నారూ ? ఆ కాలంలో ఈ సంస్థానాధిపతిగా వెలిగిన భూపతి గారి మునిమనవడు ! జమీన్లూ జమీందార్లూ మిగలకపోయినా, ఆ వినయం విన్రమత ఎవరు స్వాధీనం చేసుకోగలరు చెప్పండి ?"

పంతులు చెప్పినదంతా ఆశ్చర్యంగా విన్నాడు వెంకట్రామయ్య "మా నాన్నగారు భూపతిగారి గురించి చెప్తూండేవారులెండి ! తనూ, వాళ్ళబ్బాయీ కలసి కొన్నాళ్ళ సంస్కృతం నేర్చుకున్నారట !" అంటూ మరింత ఆశ్చర్యంగా చెప్పాడు

"చూశారా మరి ! ఆస్థికీ ఐశ్వర్యానికీ కొదవ లేదు అలా ఉద్యోగం చేయలేదని అడిగేవాడు లేడు అయినా గవర్నమెంటు జీతం కోసం కాక మనందరి మంచి చెడ్డల కోసం ప్రాకులాడుతూంటాడు ఆ కుర్రాడు ! అయ్యా మరిక వస్తాను నే నక్కడ లేకపోతే ఆవగింజ కూడా వేగదు "

హడావిడిగా వెడుతున్న పంతుల్ని చూస్తూ శ్రీపతిని మరోసారి గుర్తుకు తెచ్చుకున్నాడు వెంకట్రామయ్య శ్రీపతి తనపట్ల చూపించిన గౌరవాభిమానాలూ - కనపడ్డప్పుడల్లా అతని చిన్న వయసుకే నమస్కరించే, అక్కడి పనివాళ్ళలో అతని పట్ల వున్న పూజ్యభావమూ గుర్తుకొచ్చాయి అతను వేసుకునే ఖద్దరు దుస్తుల్లో ఉన్న పెళ పెళలు — అతని వంశంలో వున్న ఒకప్పటి పెద్దరికాన్నీ — దర్పాన్నీ గుర్తుకు తెస్తున్నాయి.

అంత పెద్ద కొండమీద అన్ని సౌకర్యాలున్న గదిని చూసి అవాక్కయింది రాధ ! వాటికి అజమాయిషీ చేస్తున్న శ్రీపతి వయసు చూసి మరింత ఆశ్చర్యపడింది అతని చిరునవ్వులో సూర్యం బావ కనిపిస్తే తలపోసింది ! బావకు లాల్చీ పంచెలు నప్పుతాయో నప్పవోనని మనసులోనే మార్చి మార్చి చూసుకుంది

బావకే ఈ వుద్యోగం వస్తే ?

అందరూ బావకే కాకుండా, తనకీ, నాన్నకీ, 'గాడికీ కూడా నమస్కారం చేసి మరీ గౌరవిస్తారు కామోసని మోజుపడింది

"అవును ! బావకి పెద్ద ఉద్యోగం వస్తే బావుణ్ను ! బావ ఇప్పుడెలా వున్నాడో ?" అనుకుంది రాధ

ఆ రాత్రి ఉత్సవ సందర్భంలో జరిగిన నాట్య కలాపాన్ని చూసి కాటేజీకి వచ్చాక, ఆ నాట్య భంగిమలు తన పాదాలకు గిలిగింతలు పెట్టగా — అభినయించపోతే — మాటలు రాని రాజు పాడబోయాడు ! అలా నాట్యం చేయలేని తన అసమర్ధతనూ — ఎదురుగా పాడలేని రాజు ప్రయత్నాన్నీ తలుచుకుంటే రాధకు నవ్వూ ఏడుపూ కలగాపులగంగావచ్చాయి

ఆ మర్నాటి ఉదయం, రాజు సహాయంతో

## మనుగడలో మలుపులు

అరటి ఆకులు కొని తిరిగి వస్తున్న రాధ, రాజు ఏదో సైగ చేస్తే ఆగిపోయి, వాడు చూపించిన దిక్కుకే చూసింది !

ఆఫీసు వెనుక గదిలో శ్రీపతితోబాటు కూర్చున్న అమ్మాయి, రాత్రి నాట్యం చేసిన అమ్మాయిలా అనిపించింది ! ప్రక్కనే వున్న సంగీత వాయిద్యాలు చూసి అవునని నిర్ధారణ చేసుకుంది ! లోపలకు వెళ్ళి ఆ అమ్మాయితో ఏదో మాట్లాడా లనుకుంది

ఆ అమ్మాయీ, ఆఫీసరూ అలా మాట్లాడుకుంటూంటే, అలాంటి అమ్మాయితో మాట్లాడుతున్న అతను అదృష్టవంతుడని కాసేపూ — అంతటి ఆఫీసరుతో మాట్లాడగలిగే ఆ అమ్మాయి అదృష్టవంతురాలని కాసేపూ — మార్చి మార్చి అనుకుని, మూగవాడైన రాజు మందలిస్తూంటే కాటేజీకి దారితీసింది

### 8

ఎత్తైన కొండమీద అందంగా కనుపిస్తోంది ఆ భవంతి !

తియ్యని కంఠంలోంచి బరువైన భావాలు పాటగా వస్తూంటే వీణమీద కోటి రాగాలు వినవస్తున్నాయి ఆ పాటా, పాటలోని భావం, సూర్యాన్ని ఎక్కడెక్కడి అమర లోకాలకో తీసుకపోయాయి ఆ అమరలోకంలో అందమైన సిరిపురం ! ఆ సిరిపురంలో తన మేనమామ ఇల్లూ — ఆ యింటి గడప దగ్గరే నిలబడి, తనకోసమే నిరీక్షిస్తున్నట్లున్న రాధా — సూర్యం మనసులో తటిల్లతలా మెరిసి మాయమయ్యాయి

అంతలో పాట ఆగిపోయింది మనసును మురిపించేలా, మళ్ళీ మళ్ళీ వినాలనిపించేలా పాడినామె ఎవరో ? 'ఆమెను కలుసుకుని అభినందిస్తే బాగుండు' ననుకున్నాడు సూర్యం

అంతలో మేడమీద నుంచి రాజారాంగారు క్రిందకు రానేవచ్చారు

"నమస్కారమండీ !" అన్నాడు సూర్యం సవినయంగా

ప్రతి నమస్కారంచేస్తూ "ఎవరు నువ్వు" అన్నట్లుగా చూశారు రాజారాంగారు

"నేనువిజయనగరంనుంచి వచ్చానండీ" అంటూ యింకా ఏదో చెప్పబోతున్న సూర్యాన్నివారిస్తూ —

## కుళ్ళిపోయిన బంగాళాదుంపలు తింటే ఏమవుతుంది ?

**కు**ళ్ళిపోయిన బంగాళాదుంపలు తింటే అవిటి సంతానం కలిగే అవకాశం ఉందంటున్నారు ఇద్దరు బ్రిటీషు శాస్త్రవేత్తలు కపాల సంబంధమైన వ్యాధులు, వెన్నెముక లోపాలతో పుట్టటం వంటి వైకల్యాలు కూడా సంభవిస్తాయట బంగాళాదుంపలు విస్తారంగా వాడే ఐర్లెండులో, ఇట్లా కుళ్ళిపోయిన దుంపలు తినటంవల్ల సంతానంలో వచ్చే వ్యాధులకు నూరింట ఒక్కరు చొప్పున గురి అవుతున్నారని అంటున్నారు లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్, ట్రాపికల్ మెడిసన్‌కు చెందిన డాక్టర్ జె హెచ్ రెన్‌విక్ ఇందుకు సంబంధించిన పరిశోధనలు జరిపారు

గర్భం ధరించిన తొలి మాసాలలో కోతులకు చెడిపోయిన బంగాళాదుంపలు ఆహారంగా ఇచ్చి చూచారు వాటికి పుట్టిన సంతానంలో ఎక్కువ భాగం కపాల సంబంధమైన లోపాలతో పుట్టాయట కనుక పై చర్మం మీద మచ్చలున్న ఉర్లగడ్డలను, యుక్త వయస్కులైన స్త్రీలు తినటం మానివేయటం శ్రేయస్కరమని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు !

ఆటోరిక్షా దిగిన సూర్యం గేటు తీసుకుని లోపలకు అడుగు పెట్టాడు దానికి రెండుపక్కలా రకరకాల పూలమొక్కలు విరగబూసి — వయసొచ్చిన కన్నెపిల్లల్లా కవ్విస్తున్నాయి కారిడర్‌లో నీలం రంగు కారు నిలబడివుంది కారు అద్దాలమీద కనిపించకుండా వున్న దుమ్మును మెత్తటి గుడ్డతో తుడుస్తున్న ఓ వ్యక్తి క్షణంసేపు తన పనిని ఆపి, లోపలకు వెళ్ళబోతున్న సూర్యాన్ని "ఎవరు బాబూ తమరు ?" అని ప్రశ్నించాడు

"రాజారాంగార్ని కలుసుకోవాలి "

"మేడమీద వున్నట్టున్నారు ! తమరెళ్ళి హాల్లో కూర్చోండి ! మరికాసేపట్లో క్రిందకు వస్తారు " అంటూ మళ్ళీ తన పనిలో నిమగ్నమయిపోయాడు అవతలి వ్యక్తి

హాలులోకి అడుగు పెట్టిన సూర్యం క్షణంసేపు దిగ్భ్రాంతుడయ్యాడు ఎక్కడినుంచో గాంధర్వ గానం వినిపిస్తోంది !

"కన్నెపిల్ల మనసులో ఊహలెన్నో ఉంటాయి,
అనుక్షణం అందమైనరూపు దిద్దుకుంటాయి,
" "

"నువ్ శేషగిరి కొడుకువికదూ !" అన్నారు

వెంటనే తనను గుర్తుపట్టిన రాజారాంగారి జ్ఞాపకశక్తికి మనసులోనే జోహార్లు చెప్పుకున్నాడు సూర్యం

"రా, కూర్చో ! ఎప్పుడొచ్చావ్ ? నిన్ను ఎనిమిదేళ్ళ క్రితం చూశాను మీ నాన్న కులాసాయేనా ?" సాదరంగా మాట్లాడుతూ, సూర్యానికి సోఫా చూపించి ఆయనకూడా మరో సోఫాలో కూర్చున్నారు

"ఏదైనా ఉద్యోగ ప్రయత్నం చేసుకోవాలని యిక్కడకు వచ్చాను సార్ ! హైదరాబాద్ చేరగానే మిమ్మల్ని కలుసుకొమ్మని నాన్నగారు మరీ మరీ చెప్పారు "


సూర్యం మాటలు విన్న రాజారాంగారి కనుబొమలు ముడిపడ్డాయి

"అదేమిటీ ? నిన్ను మెడిసిన్‌లో చేర్పిస్తానన్నాడుగా మీ నాన్న ! సీటుకూడా వచ్చిందిగా ?"

"ఔనండీ ! సీటు వచ్చినమాట నిజమే కానీ యిప్పుడు నేనే యిష్టపడటంలేదు ఏదైనా


# యువతరం

**బి. ఏ.** ఫైనల్‌లో వున్న టి యన్ రవీంద్రనాథ్‌కి సినిమాల్లో అర్ధనగ్న దృశ్యాలు పడవు అవార్డు చిత్రాలు చూస్తాడు విద్యార్థుల మీద రాసిన కథలు చదువుతాడు సినిమా తారలని కాకతాళీయంగా చూశాడు



హాబీలు చాలా వున్నాయి కలం స్నేహం, స్టాంపులు సేకరణ, సంఘ సేవ, పాశ్చాత్య సంగీత శ్రవణం, మౌతార్గన్ వాయించడం లాంటివి ముఖ్యం, హిప్పీటిజం అంటే ఆసక్తి సైకిల్ అతని వాహనం మా కె బి ఎన్ కాలేజీకి ఆటల స్థలం వుంది అందులో బాడ్‌మింటన్ ఆడేవాణ్ణి అన్నాడు రవీంద్రనాథ్ ఐ ఏ ఎస్ చదవాలని ఈ విజయవాడ యువకుని ఆకాంక్ష డిగ్రీలో క్లాసుకోసం ట్రై చేస్తాడని ఆశిద్దాం

**హై**ద్రాబాద్ కాలేజీలో బి కాప్ చదువుకుంటున్నకాసరబాద గోపాలక్రిష్ణకి క్రికెట్ అంటే చాలా ప్రీతి కాలేజీలలో యూనియన్‌లు వుండకూడదు అంటాడీ విద్యార్థి (యిప్పుడు లేవుగా!) అత్యవసర పరిస్థితి వల్ల "మాలో క్రమశిక్షణ చాలావరకు పెరిగింది" అన్నాడు అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి చదివితే పట్టుదలగా చదవాలన్న కోరిక పెరుగుతుందని యీ అబ్బాయి నమ్మకం ఆటల్లో శ్రద్ధ జాస్తి రాజకీయాలు తెలీవు



గోపాలక్రిష్ణకి కాళీచరణ్ అన్నా మన అబీద్ ఆలీ అన్నా యిష్టం — ఈ యిద్దరు ఆ వరుసలో వెస్టయిండీస్, భారత్ క్రికెట్ క్రీడాకారులు శోభన్‌బాబుకీ, వాణిశ్రీకి మన గోపాలక్రిష్ణ ఫాన్ కాని బాపూ ముత్యాలముగ్గు అతనికి భలే నచ్చింది వాళ్ల వూళ్లో లాల్‌బహదూర్ క్లబ్ అనే దానికి సంయుక్త కార్యదర్శి ఈ యువకుడు డ్రామాల సరదాగూడా లేకపోలేదు [★★★]

---

ఉద్యోగం చేసుకుని నా కాళ్ళమీద నేనే నిలబడాలనుకుంటున్నాను" తల ఒంచుకునే బదులు చెప్పాడు సూర్యం

పరిస్థితిని అర్థం చేసుకున్నారు రాజారాంగారు

"నీ పేరేమిటీ?" అడిగారాయన

"సూర్యప్రకాశరావు"

"పేరు బాగానేవుంది! కానీ నీ నిర్ణయమే నాకు నచ్చలేదు పేరుకు తగినట్టుగా పెద్ద డాక్టరయి, నువ్వో వెలుగు వెలిగి — ఆ వెలుగులోకి మీ నాన్నను కూడా తీసుకొస్తేనే నీ పేరు సార్థకమవుతుంది" అన్నారు రాజారాంగారు నవ్వుతూ

సూర్యానికి కూడా నవ్వొచ్చింది

అటుగా వచ్చిన నౌకరును 'టీ' తెమ్మని పురమాయించారు రాజారాంగారు ఆ తర్వాత రెండు క్షణాలు కళ్లు మూసుకుని ఆలోచించి — ఏదో గుర్తుకు వచ్చినవానిలా —

'పోనీ అప్పిస్తాను – మెడిసిన్‌లో చేర్తావా?' అన్నారు

"మీరా?" – అన్నట్లుగా చూశాడు సూర్యం

"అవును! నువ్ ప్రాక్టీసు పెట్టిన తరువాత నా డబ్బు నాకు తిరిగి ఇవ్వచ్చు! నువ్ వడ్డీతో ఇస్తానన్నా, తీసుకునేందుకు నా కభ్యంతరం వుండదు" రాజారాంగారి మాటలు వ్యాపార సరళిలో లేవు మామూలు ధోరణిలోనే వున్నాయి

"మీరు చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞుడ్ని కాని నా కెందుకో ఇప్పుడు మెడిసిన్‌లో చేరాలనిపించటంలేదు!"

"మరి మెడిసిన్‌లోచేరతానని ముందునువ్వేఅన్నావట! పైగా ఎంట్రన్సు పరీక్ష కూడారాశావుట"

"నేను ముందు చాలా అనుకున్నాను సార్! కానీ చివరకు పరిస్థితులతో రాజీ పడటం నేర్చుకుంటున్నాను అందుకే ఏదైనా ఉద్యోగంలో చేరాలనుకుంటున్నాను" సూర్యం మాటలు ధృఢంగా వినిపించాయి రాజారాంగారికి

"ఆల్‌రైట్! పరిస్థితుల్ని ఎదుర్కోవలసిన వయస్సులో రాజీ పడటం నేర్చుకుంటున్నానంటే నేనేమీ చెప్పలేను! నా స్నేహితుడు ఒకాయనతో రేపే నీ గురించి చెప్తాను నాలుగయిదు రోజుల్లో నువ్ ఉద్యోగంలో చేరచ్చు" అన్నారు

"థాంక్యూ సార్! మీ మంచితనాన్ని ఎప్పుడూ గుర్తుంచుకుంటాను" అంటున్న సూర్యం కళ్లు ఆనందంతో వర్షించాయి

నౌకరు 'టీ' తీసుకొచ్చి వారిద్దరి మధ్యా వున్న 'టీపాయ్' మీద పెట్టాడు రెండు కప్పుల్లో టీపోసి, ఒకటి సూర్యానికిచ్చి, మరొకటి తాను తీసుకున్నారు!

టీ త్రాగటం పూర్తికాగానే — లేచి — "వెళ్లొస్తానండీ! రేపు సాయంత్రం వచ్చి, మళ్లీ మిమ్మల్ని కలుసుకుంటాను" అన్నాడు సూర్యం

"ఎక్కడకు వెడతావ్ యిప్పుడు?"

"మా స్నేహితుడు ఒకాయన ఆలిండియా రేడియోలో పనిచేస్తున్నాడు ప్రొద్దున్న రాగానే అతనింటోనే దిగాను" అన్నాడు

"అదేం కుదరదు! నువ్ హైదరాబాద్ వచ్చి మరోచోటా మరోచోటా వుండటం ఈ రాజారాం సహించడు"

సూర్యం ఏదో చెప్పబోయాడు

"మీ నాన్న నా పొలాల్ని అక్కడ పదేళ్లనుంచీ కళ్లల్లో పెట్టుకుని కాపాడుకుంటూ వస్తున్నాడు నీకు ఉద్యోగం వచ్చేంతవరకైనా – నీ బాధ్యత నేను తీసుకోవటం నా డ్యూటీ! అయినా యింక నువ్వేం చెప్పినా వినటానికి నాకు టైం లేదు! నేను ఫాక్టరీకి వెళ్లి, నా కారును తిరిగి పంపిస్తాను నీ 'ఫ్రెండ్' దగ్గరకు వెళ్లి నీ సామాన్లేమున్నాయో తెచ్చేసుకో!" అంటూ 'గంగన్నా' అని పిలిచారు రాజారాంగారు

అంతకుముందు టీ తెచ్చిన నౌకరు వచ్చి నిలబడ్డాడు

"ఇతను మనవాడే! మేడమీద మీ చిన్నయ్య గదిలో వుంటాడు తీసుకెళ్లు!" అని పురమాయించి వడివడిగా అడుగులేస్తూ బయటకు నడిచారు మరుక్షణంలో ఆయనెక్కిన నీలంరంగు కారు 'రయ్' మంటూ సనత్‌నగర్ వైపు దూసుకపోయింది

* * *

అంతక్రితం రాత్రి రైలు ప్రయాణంలో అలసిపోయిన సూర్యానికి — ఆ మధ్యాహ్నం భోజనం పూర్తికాగానే మంచి నిద్రే పట్టింది! మెలకువ వచ్చేసరికి తన గదిముందు నుంచి నౌకరు అటుగా వెళ్లటం కనిపించింది

"గంగన్నా!" పిలిచాడు సూర్యం

గంగన్న వచ్చి నిలబడ్డాడు

"టైమెంతయింది?" అడిగాడు సూర్యం

"అయిదుగంటలు దాటిపోయింది బాబూ!"

"అయ్యగారు వచ్చారా?"

"ఇంకాలేదు బాబూ! చీకటిపడితేనేగానీరారు!"

ఇంక తెలుసుకోవలసిన విషయాలేవీ లేనట్లుగా మంచంమీద నుంచి దిగాడు సూర్యం

"ఉండండి బాబూ! టీ తీసుకొస్తాను" అంటూ వెళ్లిపోయాడు గంగన్న

మంచంమీద నుంచి దిగిన సూర్యం కిటికీ దగ్గరగా వెళ్లి, కర్టెన్ ప్రక్కకు తొలగించాడు దూరంగా 'నౌబత్ పహాడ్' మీద ప్రశాంతతకు ప్రతిబింబంగా కనిపిస్తున్న ఆలయంవైపు తదేకంగా చూశాడు ఇంకా ఏదో బద్ధకంగా వున్నట్లనిపిస్తే, ఆ గదిలోనే వున్న 'బాత్‌రూం' లోకి వెళ్లి, ముఖం కడుక్కుని వచ్చాడు

అంతలో గంగన్న టీ తీసుకొచ్చాడు

"ఈ గదిలో రాజారాంగారి చిన్నబ్బాయి వుంటాడా?" గోడమీద వున్న తైలవర్ణ చిత్రాల్నూ పుస్తకాల షెల్ఫునీ చూస్తూనే, టీ కప్పు చేతిలోకి తీసుకుంటూ అడిగాడు

"ఔను బాబూ! ఆరిపుడు పెద్ద చదువులకు అమెరికా వెళ్లిపోయారు ఈ గదికి ఎదురుగా వున్న ఆ గది పెద్దబ్బాయిగారిది" చూపిస్తూ అన్నాడు గంగన్న

"ఆయన ఏం చేస్తుంటారు?"

"ఆయన పేద్ద డాక్టరు! పొద్దున్న ఎనిమిది గంటలకు ఆస్పత్రికి వెళ్లిపోతారు! మళ్లీ ఏ రెండింటికో యింటికి వస్తారు. భోజనంచేసి కాసేపు పడుకుని మళ్లీ నాలుగవగానే 'క్లినిక్'కివెళ్లిపోతారు! రాత్రి పొద్దుపోతేనేకానీ యింటికిరారు!"

"ఇంకా పెళ్లి కాలేదా?" టీ తాగుతూనే అడిగాడు సూర్యం

"లేదు బాబూ! ఆరి చెల్లెలు పెళ్లి కాలేదింకా! అదయ్యేవరకూ చేసుకోనన్నారు"

టీ త్రాగడం పూర్తికాగానే ఖాళీ కప్పు తీసుకుని వెళ్లిపోయాడు గంగన్న

[ఇంకా వుంది

# ఇప్పుడు! చురుకైన జీవనంకోసం శక్తినిచ్చే 'యింధనాన్ని' సేవించండి.




# బూస్ట్

## మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు

మీ కార్యక్రమాన్ని ప్రతిరోజూ ఉత్సాహంగా ప్రారంభించడంకోసం మీకుకూడా రైలుమోస్తరుగా యింధనం కావాలి శక్తినిచ్చే యింధనం మిమ్మల్ని రోజల్లా చురుకుగా వుంచి, చకచకా పనులు చేసుకునేటట్లు చేస్తుంది అందుచేతనే మీకు ప్రతి ఉదయం బూస్ట్ కావాలి ముఖ్యంగా మీ పిల్లలు పనిలోనూ, ఆటల్లోనూ అదనపు శక్తిని వినియోగిస్తారు వారికి బూస్ట్ యివ్వండి ఇది కొత్త మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు పౌష్టికాహారం గురించి సంపూర్ణంగా తెలిసిన 'హార్లిక్స్' వారు తయారు చేసినది

సహజంగా లభించే ఆహారంతోనూ, విటమిన్లతోనూ, ఖనిజాలతోనూ బూస్ట్ తయారు చేశారు దీనిలో పూర్తి మీగడపాలు, గోధుమ, బార్లీ మాల్టు మరియు కోకో వున్నాయి సమృద్ధిగా మీగడతో కూడిన మాల్ట్ చాకొలెట్ రుచి దీనికి వుంది మీ కుటుంబమంతా యిష్టపడుతుంది. బూస్ట్ మీ రోజుని ప్రారంభించేందుకు ఇది ఉచితమైన మార్గం—ప్రతిరోజూ

రెండు సైజులలో లభిస్తుంది.

## 'హార్లిక్స్' ఉత్పత్తిదారులనుంచి.

ఆంధ్రప్రదేశ్ మరియు కేరళలలో మాత్రం లభించును.

B-3945-A Tel



'వేములవాడ భీమకవి'లో ఎన్.టి.ఆర్., విజయలలిత

# ప్రభ సినిమాల కథ

ఒకనాడు హరికథల మూలంగా ప్రేక్షకులను పరవశింపచేసిన కోటి సూర్యప్రభ, నవశక్తి గంగాధర రావుగారి ఆశీర్వాదబలంతో "నీడలేని ఆడది" చిత్ర నాయికగా పేరు నార్జించుకున్న విషయం పాఠకులకు తెలుసు

***అగ్రతాంబూలం !***

మొదటి చిత్రం చూచిన ప్రతి ప్రేక్షకుడు ప్రభలోని ఉత్తమ నటన్ను ఒప్పుకున్నారు. పెద్ద హోప్ పెట్టుకున్నారుకూడా కానీ, తరువాత వచ్చిన చిత్రాలు ఆమె పెరగడానికి దోహదం చెయ్యలేకపోయాయి.



'ప్రేమాయణం'లో ఒక దృశ్యం

ఇప్పుడున్న యంగ్ బాచ్‌లో ప్రభవలె డైలాగులు చెప్పే నటి లేదంటె అతిశయోక్తికాదు అందుకనే 'నటసామ్రాట్' ప్రభను ఆశీర్వదించారేమో అని పిస్తుంది టైమింగ్, డిక్షన్‌లో ప్రభకు అగ్రతాంబూలం ఇవ్వాలి.

భగవంతుడు గానం, నృత్యం, నటనాకౌశలం ప్రభకు వరంగా యిచ్చాడు. ప్రభది కోయిల గానమని, ప్రభది మయూరి నాట్యమని, ప్రభది ఉన్నత అభినయమని చెప్పక తప్పదు.

***దుష్ప్రచారం !***

ప్రభకు గర్వమని, అహంకారంగా ప్రవర్తిస్తుందని ఒక ప్రచారం వుంది. గిట్టనివాళ్ళు చేస్తున్న దుష్ప్రచారం వల్ల ప్రభను కొందరు అపార్థం చేసుకుంటున్నారుకూడా. కానీ, ఆమెతో ఒకసారి పరిచయం అయితే, ప్రభ ఎంత మంచిదో అర్థమవుతుంది.

***వైవిధ్యం వున్న వేషాలు***

మీకు ఎలాంటి పాత్రలంటె యిష్టం అని ప్రభను అడిగాము ఒక చిత్రంలోని పాత్రకు, మరొక చిత్రంలోని పాత్రకు భిన్నత్వం వున్నప్పుడె 'నటి'కి భవిష్యత్తు ఆశాజనకంగా వుంటుంది, అంది ప్రభ.

***నటిస్తున్న చిత్రాలు***

రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్‌వారి 'అమ్మా—నాన్న' అనంతలక్ష్మి కంబైన్స్‌వారి "ఈ కాలపు పిల్లలు"; కరుణ చిత్రవారి "వింత ఇల్లు"; పాంచజన్య ప్రొడక్షన్స్‌వారి "పెద్దన్నయ్య", జయవాణీ ఆర్ట్స్ వారి "అదృష్టవంతురాలు"; ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి 14వ చిత్రం; ఎన్. బి ఎస్ ఫిలిమ్స్ మొదటి చిత్రం; ధృవ చిత్రవారి కొత్త చిత్రం, ప్రసన్నలక్ష్మి పిక్చర్స్‌వారి రెండవ చిత్రం; కళ్యాణీ సుబ్బారావుగారి మొదటి చిత్రం.

## ★ సినిమా విశేషాలు ★

***కలర్ చిత్రాలు***



వర్ధమానతార

అంజలీ పిక్చర్ కంబైన్స్‌వారి 'మహాకవి క్షేత్రయ్య', రాజేశ్వరీ చిత్ర వారి 'మహాత్ముడు', ఎన్. పి. ఫిలిమ్స్ వారి 'రాము—సోము', రవి చిత్ర వారి 'నేరం నాది కాదు ఆకలిది', ఎన్.ఎ. మూవీస్ వారి 'కొల్లేటి కాపురం', పి.వి.టి. ప్రొడక్షన్స్‌వారి తమిళ చిత్రం.

హీరో లందరి తోనూ నటిస్తున్న ప్రభ 'హీ—మాన్'తో యింత వరకు నటించలేదన్న బాధ ప్రేక్షకులకే కాదు, ప్రభకు వుండడం సహజమే ఆమెకు శోభన్‌బాబు గారితో నటించాలన్న ఆశ వుండడంలో తప్పు లేదు. త్వరలో అది నెరవేరే అవకాశం లేకపోలేదు

***కృతజ్ఞతలు***

జన్మ నిచ్చిన తల్లిదండ్రులకు, నవశక్తి గంగాధరరావుగారికీ, ఆంధ్ర ప్రేక్షక మహాశయులకు ప్రభ తన కృతజ్ఞతలను పత్రికా ముఖంగా తెలుపుకుంటూ, అందరికీ సంక్రాంతి శుభ సంతోషాలను కలుగచేయాలని ఆకాంక్షిస్తుంది.



### దాసరి విజయం !

ప్రజానురంజకంగా చిత్రాలను చూపెట్టగల ప్రజ్ఞ దాసరికి వున్నది నిజం గాబట్టే, ఆయన అందించేవాటికి అమోఘ ఆదరణ లభిస్తుంది

ఇటీవల విడుదలయిన సంచలన చిత్రం "స్వర్గం—నరకం" దాసరి పలుకుబడిని మరింత పెంచింది. నటీనటులు ఎవరయినా, కథలో బలం వుండి, చెప్పే విధంగా చెప్పగలిగితే, అట్టి చిత్రానికి కూడా గట్టి స్థానం యివ్వగల సంస్కారం మన ప్రేక్షకులకు వున్నదని నిరూపించారు

### మరి నటించను

"ముత్యాల ముగ్గు" చిత్రానికి రావు గోపాల రావువలె, "స్వర్గం—నరకం" చిత్రానికి దాసరి వేషం "పేయింగ్ ఎలిమెంట్" అయిన నిజాన్ని ఎవరయినా కాదనగలరా? మళ్లీ నటించే వుద్దేశ్యం తనకు లేదని, అదే మొదటి వేషం, ఆఖరి వేషం అని గడుసరి వివరించారు

### అంగీకరించిన చిత్రాలు

దర్శకుడుగా ముద్ర వేసిన ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత రాఘవగారి తదుపరి చిత్రానికి తను దర్శకత్వం నిర్వహిస్తున్నట్లు దాసరి చెప్పి, ఆయన వితరణ శీలానికి కృతజ్ఞతలు చెప్పారు

ప్రముఖ చిత్ర నిర్మాత, వాహినీ స్టుడియో అధినేత శ్రీ నాగిరెడ్డిగారు పిలిచి హిందీ ఒకటి, తెలుగు ఒకటి చెయ్యమని అడిగినప్పుడు, తన ఆనం దానికి అవధులు లేవు అన్నారు దాసరి.

స్వర్గీయ చక్రపాణిగారు రాసిన మూడు కథల్లో ఒకదాన్ని చిత్రంగా రూపొందించే బాధ్యతను నారాయణరావు స్వీకరించారు

స్టార్‌డమ్‌పైన, హీరో ప్రాబల్యంపైన తనకు పెద్దగా నమ్మకం లేదని చెప్పి, మంచి చిత్రాలను ఆదరిస్తున్న ప్రజలనే నమ్ముకున్నట్లు దాసరి చెప్పి నది అక్షరాలా నిజమే అనిపించింది.

శ్రీ లలితా మూవీస్ ప్రసాద్‌కు, బాబ్ అండ్ బాబ్ ప్రొడక్షన్స్‌కు, అరుణా ఆర్ట్ పిక్చర్స్‌కు, స్వతంత్ర ఆర్ట్ పిక్చర్స్‌కు దాసరి కాల్‌షీట్లు యిచ్చారు

రాబోయే రామారావుగారి చిత్రం "మనుషు లంతా ఒక్కటే", జయచిత్ర—కృష్ణంరాజు విచిత్రమయిన పాత్రలను పోషించిన "యువ్వనం కాటేసింది" చిత్రం ప్రేక్షకులను ఆకర్షించి, ఆనందపరచగలవన్న నమ్మకాన్ని దాసరి వ్యక్తపరచారు.

### ఇలా జరిగితే ?

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ తలపెట్టిన నాలగవ చిత్రం పేరు యిది. ఈ చిత్రానికి దర్శకత్వాన్ని దాసరి నిర్వహించవ, సంభాషణలను, సినిమా అనువా దాన్ని గడుసరి సమకూరుస్తున్నారు.

చిత్రంలోని ముఖ్య స్త్రీ పాత్రలను శ్రీవిద్య, శ్రీదేవి పోషించగలరని నిర్మాత రాఘవ చెప్పారు.

హైద్రాబాద్‌లోని భవంతుల్లో "ఇలా జరిగితే" కార్యక్రమం మార్చి నుంచి ఏప్రిల్ వరకు జరుగ గలదని, ఫిబ్రవరిలో రమేష్‌నాయుడుగారు పాటలన్ని టిని రికార్డ్ చేస్తారని, నిర్మాత రాఘవ చెప్పారు.

ఇలా జరిగితే? చిత్రంలో మాడాకు యివ్వ బడిన పాత్ర, అతగాడి నట జీవితంలో మలుపును తెచ్చేది తథ్యము అన్నారు గడుసరి దాసరి.

### జ్యోతిర్మయి ప్రొడక్షన్స్

"నటరత్న" రామారావుగారి భవంతి ఎదురుగా వున్న యింట ఒక చిత్ర నిర్మాణ సంస్థ వెలసింది. సంస్థ పేరు జ్యోతిర్మయి ప్రొడక్షన్స్. అధినేత పేరు బొమ్మిసెట్టి హనుమంతరావు

హనుమంతరావుగారు చిత్ర రంగానికి పాతవారే. ప్రభుత్వ సత్కారం పొందిన "కాలం మారింది" చిత్రాన్ని నిర్మించినది వీరే

వీరి స్వస్థలం ఒంగోలు. అక్కడ అనేక వ్యాపార సంస్థల్లో భాగస్వామిగా వుంటున్నారు నీతి, నిజాయితీ వున్న పెద్దమనిషి.

వంగ చిత్ర లోకంలో సంచలనం సృష్టిస్తున్న ఒక చిత్రాన్ని తెలుగులో నిర్మించాలని నిశ్చయించారు ఈ పథకం ప్రకారం అయితే, అగ్ర నటీనటులు పాల్గొనడం తథ్యము అనిపిస్తుంది.

### డైరెక్టర్‌గా ఎడిటర్ సత్యం

ఎడిటింగ్ శాఖలో విశేషానుభవం గడించి, రెండు చిత్రాలకు దర్శకత్వ భారం వహించి, పరిశ్రమలో మంచివాడు అనిపించుకుంటున్న సత్యం ఒక మలయాళ చిత్ర నిర్మాత తలపెట్టిన తెలుగు చిత్రానికి దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

### శారద అభయం

సత్యం వెళ్లి 'ఊర్వశి' సహాయాన్ని అర్థించాడు సత్యం మంచితనం పట్ల శారద నమ్మకం ప్రక టించి, ఆయన చిత్రంలో నటించడానికి అంగీకరిం చింది

చిత్ర నిర్మాత పేరు పొన్నప్పన్ మలయాళ భాషలో ఆరు వర్ణ చిత్రాలు నిర్మించి పేరు, డబ్బు గడించారు పొన్నప్పన్‌కు తోడుగా మాధవీకృష్ణ వుంటారు

నిర్మాణ నిర్వహణ కార్యక్రమాలను ఒకప్పుడు శారదగారికి సెక్రటరీగా వుండిన చెల్లప్పన్ నిర్వ హిస్తారు



'ఇల్లా—వాకిలీ'లో సత్యప్రియ, చంద్రమోహన్

# సినిమా

### కౌముదిలో అక్కినేని !

కౌముదీ అధినేత ఎమ్. ఎస్. రెడ్డిగారు "నటసామ్రాట్" నాయకత్వంలో నిర్మించబూను కున్న వర్ణ చిత్రం విజయా పిక్చర్స్ ద్వారా విడుదల అవుతుంది చాలా సంవత్సరాల తర్వాత అక్కినేని చిత్రం, విజయా పంపిణీ చెయ్యడం జరుగుతూంది.

### అక్కినేని చక్రధారి

భక్తి పాత్రలకు పూర్తి న్యాయం చెయ్యగల అనుభవజ్ఞుడు ఎవరయ్యా అని అరా తీస్తే.. నాగేశ్వరరావుగారు కనిపిస్తారు.

డిశంబరు నాలుగున, సాయంత్రం నాల్గ్గంట లకు, "నటసామ్రాట్"ను నవేరాలో కలిసిన సమ యాన, ఆయనతో 'గొల్లభామ' తన కథను గూర్చి వివరిస్తున్న నిజాన్ని చూశాము.

కృష్ణవేణిగారు చెప్పారు. "చక్రధారి"గా అక్కినేని అంగీకరించినట్లు, హీరోయిన్‌గా వాణిశ్రీ ఒప్పుకున్నట్లు, ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించదలచి నట్లు చెప్పి, "ఇద్దరు మిత్రులు" చిత్రాన్ని కన్నడంలో తీసే వుద్దేశ్యాన్ని వెల్లడించారు.

కన్నడ "చక్రధారి"గా రాజకుమార్ నటించా రని, ఆ చిత్రం ఘన విజయాన్ని సాధించిందని ఆవిడ చెప్పారు.

### రాజేశ్వరి చిత్ర పాటల కంపోజింగ్

"నటసామ్రాట్" నాగేశ్వరరావుగారు "డాక్టర్ చక్రవర్తి"ని బోలిన ఉదాత్తమయిన పాత్రను రాజేశ్వరీ చిత్ర వారి "మహాత్ముడు" వర్ణ చిత్రంలో పోషిస్తారు

"శృంగారం, కరుణ, త్యాగం నిండిన కోటీశ్వరుడి పాత్ర అక్కినేనిది.

"మహాత్ముడు" చిత్రం తాలూకు పాటల కంపోజింగ్ డిశంబరు 14 నుంచి వరుసగా అయిదు రోజులు జరిగింది. సంగీత దర్శకుడు చలపతిరావు, కవి దాశరథి కూర్చుని మూడు మాణిక్యాలను సృష్టించారు


'శ్రీరామరక్ష' సన్నివేశం, జయసుధ

### శారద - ప్రభ

"మహాత్ముడు" చిత్రానికి ఆచార్య ఆత్రేయ రచన్ను, జి. వి. సుబ్బారావు కళను, చౌదరి రూపాలంకరణను నిర్వహిస్తారు. అక్కినేని సరసన 'ఊర్వశి'తో బాటు ప్రభ ఒక ముఖ్య పాత్రను పోషించగలదు. నిర్మాత, దర్శకుడు ఎమ్. ఎస్. గోపీనాథ్.

### నవత ఆర్ట్స్

"జమిందారుగారి అమ్మాయి" చిత్రాన్ని అందించిన ఎన్. కృష్ణంరాజుగారు కొత్తగా పెట్టిన సంస్థకు యిడిన పేరు నవత ఆర్ట్స్. ఈ సంస్థ జనవరి నుంచి ఒక వినోదభరితమయిన సాంఘిక చిత్రాన్ని తలపెట్టింది.

### ప్రేమించు ప్రేమకై

నవత ఆర్ట్స్ తలపెట్టిన చిత్రానికి "ప్రేమించు ప్రేమకై" అని పేరు పెట్టారు. ఈ చిత్రానికి సింగీతం శ్రీనివాసరావు దర్శకుడు. "జ గా. అ" చిత్రానికి పనిచేసినవాళ్ళు కొందరు "ప్రేమించు ప్రేమకై" చిత్రంలో వుండగలరనేది వార్తను, నిర్మాత కృష్ణంరాజు చెప్పారు అన్ని పూర్తై విడుదల

### సింగీతం సువర్బ్

శివప్రసాద్ మూవీస్ వారి "ఒక దీపం వెలిగింది" చిత్రం రషస్ చూచిన వ్యక్తులు, దర్శకుడు సింగీతంగారి పద్ధ్యను సువర్బ్‌గా పేర్కొన్నారు జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి నిర్మిస్తున్న చిత్రంలో జగ్గయ్య, గుమ్మడి, అల్లు రామలింగయ్య, చంద్రకళ, శుభ, రంగనాథ్, కె. వి చలం ప్రధాన పాత్రధారులు

మహిళలను ఆకర్షించి, ఆకట్టుకునే శక్తి "ఒక దీపం వెలిగింది" చిత్రానికి వుంది.

### హాలివుడ్ చిత్రమా

ఎ ఎస్. ఆర్ట్ ఫిలింస్ వారి "కక్ష - శిక్ష" వర్ణ చిత్రం చూసినప్పుడు, హాలివుడ్ చిత్రమా అనిపిస్తుంది కర్ణన్‌గారి ఛాయాగ్రహణం, దర్శకత్వం, కార్ల యుద్ధం, శృంగారం ప్రేక్షకులను యిట్టే ఆకర్షించగలవు.

'జేమ్స్‌బాండ్' జయశంకర్, రాజకోకిల, శకుంతల ముఖ్య పాత్రలను పోషించారు

అంగర సత్యం సమర్పించు "కక్ష - శిక్ష" వర్ణ చిత్రానికి మిద్దె రామారావు, అంగర లక్ష్మణ రావు నిర్మాతలు. ఈ చిత్రం ఆంధ్రదేశ హక్కులు బొర్రా నాగేశ్వరరావు (ప్రమీల ఎంటర్‌ప్రైజస్) తనకు చెప్పారు లక్ష్మి ద్వారా విడుదల.


← 'ముగ్గురు మూర్ఖులు'లో ఒక దృశ్యం







# మీకు ఎవరు కావాలి?

వీరంతా 'యవ్వనం కాటేసింది' చిత్రంలో నటించారు. వీరు నటించిన సన్నివేశాలు త్వరలో మీరెలాగూ వెండి తెరపై చూడబోతున్నారు. ఈలోగా 'యవ్వనం కాటేసింది' లో మీ అభిమాన తార నటించిన సన్నివేశం మీకు చూడాలని వుంటే వ్రాయండి. ఆ యా తారలు నటించిన రసవత్తర సన్నివేశం ఒకటి మీకు శాంపిల్‌గా పంపిస్తాం. సన్నివేశం పంపటమేమిటని అనుమానం రావచ్చు. ఆ సన్నివేశాలు చిత్రీకరింపబడ్డ సినిమా రీలులోంచి ఓ ఫిల్మ్ బిట్ కట్ చేసి పంపిస్తాం. మీరు కోరిన అభిమాన తార యొక్క ఫిల్మ్‌ఫ్రేముతో పాటు 'యవ్వనం కాటేసింది' పాటల పుస్తకం కూడా పంపగలం.

పాటల పుస్తకం థియేటర్‌లో కొంటే 30 పైసలు మాకు వ్రాస్తే మాత్రం ఉచితంగా పంపగలం. అయితే పాటల పుస్తకం, ఫిల్మ్ ఫ్రేమ్ పంపేందుకు వీలుగా స్టాంప్ అంటించిన పోస్టలు కవరు ఒకటి పంపవలసి వుంటుంది.

మీరు ఉత్తరం వ్రాసేటప్పుడు 2 ముఖ్యమైన విషయాలు మర్చిపోవద్దు.

1. 'యవ్వనం కాటేసింది' నటీనటుల్లో మీ అభిమాని ఎవరో వ్రాయవలసి వుంటుంది.

2. మీ ఉత్తరంతో పాటు పోస్టలు కవరు ఒకటి జత చేయవలసి వుంటుంది. పాటల పుస్తకాలు లక్ష కాపీలు మాత్రమే వున్నాయి. అంటే కొన్ని లక్షల మంది ప్రేక్షకుల్లో లక్ష మందికి మాత్రమే పాటల పుస్తకాలూ, ఫిల్ము ఫ్రేమ్సూ పంపగలం. నేడే వ్రాయండి.

శ్యాం ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్, 16A. వర్కీస్ ఎవెన్యూ, మద్రాస్-83



## బ్రహ్మచారికి బిడ్డా?

సత్యనారాయణ ఒక బ్రహ్మచారి. అతడొక మెకానిక్. తన నేస్తం శరత్‌బాబు యింట్లో వుంటూ కాలం గడుపుతుంటాడు. బ్రహ్మచారిగా వున్న సత్యనారాయణ జీవితంలోకి అకస్మాత్తుగా ఓ బిడ్డడు ప్రవేశించాడు. తల్లెవరో, తండ్రెవరో తెలియని ఆ బిడ్డడికి సత్యనారాయణే తల్లి, తండ్రీ అయ్యాడు. ముద్దుగా చూస్తూ, మురిపెంగా పెంచాడు ఆ కుర్రాడ్ని.

"ఏ సంబంధం లేకుండా ఆ బిడ్డపై ఎక్కడ్నుంచి వచ్చింది ప్రేమ. ఏదో వుంది కాబట్టే వాడ్ని ఊరడిస్తూ, నువ్వు వూరుకుంటున్నావు" అంటూ అతని స్నేహితులు పదే పదే చెప్తూ, ఆ కుర్రాడికి తండ్రి అతనే అని నిర్ధారణ చేశారు. సత్యనారాయణ ఏమీ చెప్పలేని అయోమయ స్థితిలో ఇరుక్కుంటాడు.

బ్రహ్మచారి సత్యనారాయణకు ఆ బిడ్డ ఎలా దొరికాడు? ఇంతకూ ఎవరా బిడ్డ! ఈ ప్రశ్నలకు సరైన సమాధానం దొరక్కపోదు మనకు. రమా ప్రభ సమర్పిస్తున్న కరుణ చిత్ర వారి "ఇంత ఇల్లు — సంతగోల" చిత్రం చూస్తే, అంతు చిక్కని యీ సమస్యకు సమాధానం లభిస్తుంది మనకు. కమలాకరరావు, ఆనంద్‌లు నిర్మిస్తున్న ఈ చిత్రానికి దయానందరావు నిర్వహణ. రాజబాబు, శరత్‌బాబు, రమాప్రభ, నాగభూషణం, చంద్రమోహన్, ప్రభ, జయమాలిని, గిరిబాబు, ఆర్. నాగేశ్వరరావు కుమారుడు మోహన్, శుభ, కాంతారావు ముఖ్య పాత్రధారులైన ఈ చిత్రానికి పి. లక్ష్మీదీపక్ దర్శకుడు. తారకరామా విడుదల.

— శ్రీనివాస్



'మంచి మారాజు'లో జయసుధ

## మనిషి రోడ్డున పడ్డాడు

ప్రముఖ హాస్య నటుడు రాసిన ప్రయోజనాత్మక మయిన కథ యిది. దీనిని చలన చిత్రంగా నిర్మించే బాధ్యతను లక్ష్మీ అమ్ములు స్వీకరించారు. సహ నిర్మాతలుగా జె. వి. ఎస్. శాస్త్రి, నాగేంద్ర బాబు, మహేష్‌బాబు వ్యవహరిస్తారు. ఈ చిత్రానికి భమిడిపాటి, తాజభద్రుడు సంభాషణలను రాస్తారు.

## స్నేహితునికి ప్రమోషన్!

చిన్ననాటి స్నేహితుడు, విద్యుత్తు వున్న వివేకవంతుడు అగు సి. వి. రమణగారికి దర్శకత్వ శాఖను రాజబాబు అప్పగించారు.

(రమణగారికి అన్ని శాఖల్లో అపార అనుభవం వున్న విజం పరిశ్రమలో అందరికీ తెలుసు.)

"మనిషి రోడ్డున పడ్డాడు" చిత్రంలో కొత్తమ్మాయి, అబ్బాయి నాయికా నాయకులుగా నటించగలరని హాస్యరాజు వెల్లడించారు.

తమిళ చిత్రాల పాపులర్ జంట శంకర్ — గణేష్ రాజబాబు తలపెట్టిన చిత్రానికి సంగీత సారధ్యం వహిస్తున్నారు.

## సీతమ్మ సంతానం!

"పిచ్చోడి పెళ్ళి" చిత్రాన్ని జనరంజకంగా రూపొందించిన కె. ఎస్. రెడ్డి యీసారి మరొక కుటుంబగాథ చిత్రాన్ని నిర్మించబూనుకున్నారు. చిత్రం పేరు "సీతమ్మ సంతానం".

## పినిసెట్టి అరవయ్యో చిత్రం

రచయిత పినిసెట్టిగారు కథ, మాటలు రాస్తున్న అరవయ్యో చిత్రం "సీతమ్మ సంతానం".

మురళీకృష్ణా ఎంటర్ ప్రైజెస్ అధినేత మురళీకృష్ణ యీ చిత్రాన్ని ఫిబ్రవరిలో ప్రారంభించడానికి నిశ్చయించారు. ప్రముఖ తారాగణం పాల్గొనే యీ చిత్రంలో హీరోది ద్విపాత్రాభినయం.

## ప్రసన్న లక్ష్మికి కొత్త దర్శకుడు

"కొత్త కాపురం" చిత్రాన్ని అందించిన ప్రసన్న లక్ష్మీ పిక్చర్స్ మరొక చక్కటి కథను ఎన్నుకుని, ట్రీట్‌మెంట్ తయారీలో నిమగ్నులై వున్న విజాన్ని, నే కళ్ళారా చూశాను.

నే చూసిన వేళ ఆఫీసులో నిర్మాత వెంకటరత్నం, రచయిత అప్పలాచార్య, మరో ముగ్గురు కథా చర్చ జరుపుతున్నారు.

## శివాజీ దర్శకుడు


మా దర్శకుడు త్రిలోక్‌చందర్ అని వెంకటరత్నం వెల్లడించినప్పుడు, సమర్థుడ్ని సెలెక్ట్ చేశారు అని అభినందించాను.

తమిళ చిత్ర రంగంలో శివాజీ నటించే చిత్రాలకు త్రిలోక్ దర్శకత్వం వహిస్తారు.

ప్రసన్నలక్ష్మీ పిక్చర్స్‌కు మహదేవన్ సంగీతాన్ని, పి. ఎల్. రాయ్ ఛాయను, చలం కళను, అప్పలాచార్య రచన్ను నిర్వహించగలరు.



'బంగారు మనిషి'లో ఒక దృశ్యం



# చీమలు పెట్టిన పుట్టలు...

విమలాగౌతమ్

"బోలో భారత్‌మాతాకీ"

"జై"

"బోలో మహాత్మా గాంధీకీ"

"జై"

* * *

"ఏమిట్రా అబ్బాయ్! ఆ జై జై ధ్వనాలు—అవీనూ"

"గాంధీగారూ వాళ్ళు, సత్యాగ్రహం చేస్తున్నారే బామ్మా"

"అదేం ఆగ్రహంరా నాయనా"

"బ్రిటిష్‌వాళ్ళు మనల్ని ఇన్నాళ్ళా బానిసలుగా చేసి పరిపాలిస్తున్నారుగదే — వాళ్ళని దేశం వదలి వెళ్ళిపొమ్మనీ, మన దేశానికి స్వరాజ్యం యివ్వాలనీ, సత్యాగ్రహం చేస్తున్నారు"

"అదేమిట్రా నాయనా — సీమదొరలు మనల్ని బాగానే పరిపాలిస్తున్నారుగదా!"

"ఆఁ! బాగానే పరిపాలిస్తున్నారు! ఏమిటి మనల్ని బానిసలుగా చూడటమా — మన కష్టంమీద వాళ్ళ ఖజానా నింపుకోవటమా — వాళ్ళు మన దేశం వదిలేదాకా నిద్రపోము-స్వరాజ్యం మన జన్మహక్కు"

"అయితే సత్యాగ్రహం చేస్తే వాళ్ళు దేశం వదిలి పోతారా ?"

"ఆహాఁ! వెళ్ళితీరాలి మహాత్మాగాంధీ నాయకత్వంలో జరిగే ఈ స్వరాజ్య పోరాటం ఆగదు సర్దార్ పటేలు, కాశీనాధుని నాగేశ్వరరావ్, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, నెహ్రూ, రాజన్‌బాబు మొదలయిన వాళ్ళు ఈ ఉద్యమాన్ని నడిపిస్తున్నారు నిస్వార్ధంతో, ప్రజాక్షేమంకోసం చేసే ఏ ఉద్యమాన్నీ ఎవరూ ఆపలేరు—"

"మరి స్వతంత్రం వస్తే మనకేం లాభంరా నాయనా"

"లాభమా—భలేదానివే బామ్మా—మన దేశాన్ని మనమే పాలించుకుని ఆనందంతో, ఐశ్వర్యంతో తులతూగుతాం — దేశంలో పేదా సాదా అంటూ వుండదు ప్రతివాడికి కావలసినంత తిండీ, బట్టా, వుండటానికి చక్కటి యిల్లూ వుంటాయి — నిరుద్యోగులనేవాళ్ళు వుండరు — ఈ తెల్లదొరల ఆఫీసుల్లోలాగా, లంచాలు, అవినీతీ, బంధుప్రీతి ఏదీ వుండదు — ప్రతివాడూ ఈ పాడు యింగ్లీషు చదువులు మానేసి, మన సంస్కృతంలోనే చదువుకుంటారు — దేశంలో ధర్మం నాలుగుపాదాలా నడుస్తుంది — యీ దేశంలో మనుషులందరూ బానిసత్వం నించి బయటపడి, స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటారు—"

"అయితే గాంధీగారు చేస్తున్న ఉద్యమం మనం కూడా ప్రోత్సహించవలసిందే"

"అంతేకాదు, ఈ త్యాగధనుల నిజాయితీని గ్రహించి ప్రతివాడూ మనముందు వున్న బాధ్యతను గుర్తించి స్వతంత్ర పోరాటంలో పాల్గొనాలి—"

"అవునురా నాయనా, నువ్వు చెప్పింది నిజమే! మన దేశం సుఖసంతోషైశ్వర్యాలతో తులతూగాలంటే స్వతంత్రం రావాలి—" "బోలో స్వతంత్ర భారత్‌కీ"

"జై"

"బ్రిటిష్‌వాళ్ళు వెళ్ళిపోయారు బామ్మా! మనకి స్వతంత్రం వచ్చేసింది"

"నిజమా నాయనా! ఇంతమంది పడ్డ శ్రమా, చేసిన త్యాగం ఫలించాయన్నమాట"

"అటు చూడు! చిన్న చిన్న చీమలన్నీ కలసి అక్కడ వున్న పురుగూ, పుట్రలను బయటకుతోలి భద్రంగా, సుఖంగా వుండాలని చక్కటి పుట్టలు కట్టుకున్నాయి"

"అవును మనంకూడా అలాగే శత్రువులను బయటకు తోలేసి స్వరాజ్యం సంపాదించుకున్నాం ఇక సుఖానికి లోటు వుండదు!"

* * *

"తాతయ్యా! ఏమిటి ఆ అరుపులు"

"అవా — అవి ఒకళ్ళు అరుస్తున్నవికావమ్మా! రకరకాలమంది రకరకాలుగా అరుస్తున్న అరుపులు"

"నాకేం అర్ధంకావటంలేదు తాతయ్యా! సరిగ్గా చెప్పు"

"అవా — చెపుతాను విను విద్యార్ధులేమో పరీక్షలు వద్దనీ, చదువుకోకుండా అందరూ పాసవాలనీ అరుస్తున్నారు చదువులు అయిపోయినవాళ్ళ ఉద్యోగాలు కావాలని అరుస్తున్నారు ఉద్యోగాలు చేస్తున్నవాళ్ళ జీతాలు పెంచమని అరుస్తున్నారు ఆ ప్రక్కన అరుస్తున్న ఆడవాళ్ళేమో ధరలు తగ్గించమనీ, అవినీతిని అరికట్టమని అరుస్తున్నారు"

"మరి ఆ ప్రక్కనే మాట్లాడకుండా చూస్తూ నుంచున్నదెవరు తాతయ్యా!"

"వాళ్ళేనమ్మా ఈ దేశాన్ని నడిపిస్తున్న వాళ్ళు కల్తీవర్తకులు వాళ్ళు నిత్యావసరాలన్నీ అందకుండా దాచేసి, నల్లబజారులో డబ్బు చేసుకుంటూ వుంటారు అన్ని వస్తువులనూ కల్తీచేసీ, సామాన్యుడ్ని పీల్చి రక్తం తాగుతుంటారు"

"మరి వాళ్ళను ఎవరూ పట్టుకోరా తాతయ్యా!"

'లేదమ్మా! పట్టుకోరు వాళ్ళవల్ల లాభాలు వుంటాయని, వాళ్ళని పట్టుకోరు"

"వాళ్ళవల్ల ఏమిటా లాభాలు తాతయ్యా!"

"నీకు అవేవీ అర్ధంకావమ్మా! పెద్దయింతర్వాత తెలుస్తాయిలే"

"మరి తాతయ్యా!"

"మళ్ళీ ఏమిటమ్మా"

## ప్రశ్నావళి — కె రామలక్ష్మి

ఎ కె ఆర్ — బొంబాయి

గాంధీ యిజమ్ ఫిలాసఫీ అంటే ఏమిటో మీకు అర్ధంకాదు మిడిమిడి జ్ఞానంతో తలబిరుసు సమాధానాలిస్తూ ప్రతి విషయాన్ని స్త్రీ దృష్టితో ఆలోచించే మీరు చాలా యెదగాలి మేడమ్

★ చిత్తం నేను క్షణ క్షణం యెదుగుతున్నాను నేర్చుకుంటున్నాను చచ్చేలోగా నా ఎదగడం, నా నేర్చుకోవడం ముగియదని నాకు తెలుసు మరి మీరో! ఎదిగేశారా?! సర్వజ్ఞత్వం సిద్ధించి ఉద్బోధనలు చేయడానికి సిద్ధంగా ఉన్నారా? చూడండి, మనిషికి — ఆడదానికైనాసరే! — కొన్ని అభిప్రాయాలుంటాయి అవసరమైన సమయంలో అహింసావాదంతో చేతులు కట్టేసి దేశాన్ని చిన్నాభిన్నం చేయడం నిర్వీర్యం చేయడంకాదా? తన దారికి తెప్పించడానికి నిరసనవ్రతాన్ని ఆయుధంగా వాడి మొండిగా తన మార్గంకేసి తిప్పుకోవడం — జనాన్ని తలొంచడం కాదా? గాంధీ గొప్పవాడు దరిద్రనారాయణుడు ఆయన మహాత్ముడు నేను కాదనలేదే స్త్రీ జాతిని సంఘంలో ముఖ్య భాగంగా గుర్తించిన ఆ మహావ్యక్తి అంటే, ఆయన జీవిత చరిత్ర అంటే నాకు యిష్టంలేదని ఎలా అనుకుంటారు? ఎటొచ్చీ పటేల్‌వంటి ఉక్కుమనిషి అవసరం అయినప్పుడు మనకు 'శాంతి శాంతి' అనే గాంధీ ముందు నిలచి అస్త్రసన్యాసం చేయించాడే అని నా బాధ అంతే

జి ఎస్ పి — హైదరాబాదు

మనసున్న మానవుడు బ్రతకాలంటే కేవలం ఆహారం ఒక్కటే చాలా?

★ చాలదు ఆ ఆహారాన్ని ఆనందంగా ఎంచుకుతినడానికి తోడుకూడా వుండాలి

ఎస్ జె ఆర్ — రామరాజుపల్లె

ఈ కాలంలో తండ్రి కొడుకుని, కొడుకు తండ్రిని నమ్మలేకపోతున్నారు. ఎందువలన?

★ కాలమహిమ! ఈ కాలంలో డబ్బుకి ఉన్న బలం యింక దేనికీ లేదు అది ఎవరిదగ్గర వుంటే వాళ్ళే పీడించేవాళ్ళూ, వాళ్ళే నమ్మనివాళ్ళూ వుంటూనే వుంటారు - మాతా పుత్ర విరోధాయ హిరణ్యాయ నమోనమః అన్న కథ వినలేదా మీరు?

సి హెచ్ ఎల్ ఎన్ ఆర్ — గుడుగుంట్లపాలెం

మీ మెట్టినింటి పేరు భాగవతుల అయితే పుట్టినింటి పేరు 'కె' అని మీ పుస్తకాలమీద ప్రచురిస్తారేం?

★ అది నా పుట్టినింటి పేరు కనుక!

శ్రీభానూ — హిందుపురం

మార్పు కోరేవారికి మార్గదర్శి శ్రీశ్రీ ఆతన్ని మీరు ఎందుకు అనుసరించరు?

★ ఆయనేం చేస్తున్నారని అనుకరించను?!

బి బి — నిర్మల్

మీ సమాధానాలు సమాజంలో వున్న పచ్చి నిజాలను చాటిచెప్తున్నాయి గుణవంతురాలు, సంస్కారవతి, విద్యావంతురాలు, సౌశీల్యవతి యిన్ని సుగుణాలున్న అర్ధాంగి వుండగా భర్త చెడిపోవడానికి కారణాలు?

★ అర్ధాంగి లక్షణాలు మంచిమటి కాదు భర్తని అర్ధంచేసుకొని రంజింపచేసుకోవడం కూడా తెలిసివుండాలి దాంపత్య జీవితం హాయిగా సాగాలంటే — సుగుణాలకుప్పలు కాదు కావలసింది అన్యోన్యమైన ఆకర్షణ అనురాగం - వాటిని మించి ఒకరిపై ఒకరికి మక్కువ కోరిక వుండాలి సెక్సు జీవితం సక్సెస్‌ఫుల్‌గా లేకపోతే - ఎంత రంభలాంటి పెళ్ళాం వున్నా - ఎంత ఏకపత్నీవ్రతుడైన భర్త వున్నా - ఆ సంసారం నరకంగానే వుంటుంది

డి హెచ్ పి — భువనేశ్వరం

మీ దృష్టిలో జీవితం అంటే ఏమిటి?

★ మనిషి అల్లుకునే రంగుల వల అదే వలలో పొలిగూట్లో ఈగలాగా చిక్కుకుపోయి - తెంచుకురాలేక, దాల్లో యిమిడిపోలేక సతమతమవుతాడు

కూర్చోమంటే కూర్చోడం, నించోమంటే నించోడం చేసే భర్తలమీద మీ అభిప్రాయం?

★ వాళ్ళనట్టే బుచ్చిబాబులని! (కీ శే బుచ్చిబాబుగారు కాదు రంగనాయకమ్మ స్వీట్‌హోమ్ కథానాయకుడు!)

ఎ వి ఆర్. — నవరసపల్లి

వయసొచ్చిన ఆడపిల్ల పరాయి మగవాడిని కన్నెత్తి చూస్తే తప్పుపట్టే యీ పెద్దలు, పెళ్ళిచూపుల పేరుతో - ఒక అంగడిలో బొమ్మను చూసినట్లు ఎంత మంది చూసిపోయినా సహనం వహిస్తారెందుకు?

★ అవి తాము ఏర్పాటుచేసినవి కనుక! ఎదిగిన పిల్ల వున్న తల్లితండ్రులకి పెళ్ళి చేయాలన్న ఆత్రం ఆరాటమేగాని, ఆమె మనస్సులో ఏమనుకుంటోందో అడిగే విశ్రాంతి వుండదుకాబోలు

జి జి ఆర్ — ఇజ్జవరం

మృత్యుముఖాన వుండి మూడు నిమిషాలు ఉండే మనిషి తలచేదేమిటి?

★ గుండె ఆగితే ఏమోగాని, ఉరిశిక్ష పడ్డ వ్యక్తి కూడా పిచ్చికోరికలు కోరుతూ ఉరికంబందాకా నడుస్తాడు — నే చూశాను పాయసం కావాలనే వాళ్ళు, భజన చేస్తాననేవాడు, కుర్చీలో కూర్చోపెట్టి తీసుకెళ్ళండనేవాడు, ఏడుస్తూ వెళ్ళేవాడు, శాపనార్థాలు పెడుతూ వెళ్ళేవాడు - అంతా రకరకాల మానసిక వ్యవస్థలలో సాగిపోతారు మృత్యుముఖానికి అందుకే ఉరితీసేవాడు 'నాయినా, నిన్ను ఉరితీయడంలో నా తప్పులేదు నీమీద సాక్ష్యం చెప్పినవాళ్లదీ తప్పు' అని చెప్పి మరీ మీట పక్కకి తోస్తాడు!

వి జె ఎస్ — భువనేశ్వర్

ప్రేమించడంలో వున్న హాయి పెళ్ళాడడంలో వుండదు ఎందుచేత?

★ ప్రేమించడంలో హాయి వుంది బాధ్యత లేదు పెళ్ళాడడంలో హాయి వుంది కాని అంతకు మించిన బాధ్యతలూ వుంటాయి — అంచేత బోర్ (మగవాళ్ళకి!)

జి ఎస్ పి — హైదరాబాదు

మీ మహిళలు అంతర్జాతీయ మహిళా సంవత్సరం జరుపుకొంటున్నారు బాగానే వుంది కాని ఏ పాపం ఎరుగని పల్లెప్రజను యీ మాటలు చెప్పి చెడకొట్టడం బాగాలేదు

★ బాగుంది మీ వరస, పల్లె స్త్రీలు మహిళలు కారా?! వారికి సమస్యలు లేవా? నిజానికీ దేశంలో గ్రామీణ స్త్రీ శక్తిని దోపిడీ చేస్తున్నంతగా ఎక్కడా జరగడంలేదు

## చీమలు పెట్టిన పుట్టలు

"మరి మన యింటిముందు ఆ ముష్టివాడెందుకు అరుస్తున్నాడలా"

"ఆకలేసి వాడికి అన్నం కావాలమ్మా! పోతులాగా వున్నా వాడు పని చేయడు కష్టపడకుండా కడుపునిండాలి ఈ బద్దకస్తులకి"

"మరి ఆ బోర్డులు పట్టుకుని అరుస్తూ వెడుతున్నవాళ్ళెవరు తాతయ్యా!"

"వాళ్ళు ప్రాంతీయాభిమానులమ్మా! వాళ్ళు, వాళ్ళకి తప్ప బయటవాళ్ళకి ఎవరికీ చదువుకు సీట్లు యివ్వవద్దనీ, ఉద్యోగా లివ్వవద్దని అరుస్తున్నారు"

"అంటే వాళ్ళకి వేరే రాజ్యం కావాలనా తాతయ్యా!"

"ఒకే దేశంలో వేరే రాజ్యం ఏమిటమ్మా! అలా అనకూడదు"

"ఆ ప్రక్కనే కారులో పోతున్నాయన ఎవరు తాతయ్యా! సీమదొరా!"

"అవునమ్మా! మొన్నటిదాకా చదువూ సంధ్యా లేక బలాదూరుగా తిరిగినవాడే ఇవాళ వాళ్ళ చుట్టం నాయకుడు అవగానే, పెదు సీమదొర అయిపోయాడు"

"మరి ఆ ప్రక్కన రిక్షా తొక్కుతున్న ముసలతను ఎందుకలా నవ్వుతున్నాడు"

"అతను స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నాడులే అమ్మా! బహుశా ఆ పోరాటంలో పాల్గొన్న వాళ్ళను తల్చుకుని, ఏడవలేక నవ్వివుంటాడు"

"సరిగ్గా చెప్పు తాతయ్యా! నాకేం అర్థం కావటంలేదు."

"నీకు అర్థంకాదులేకానీ, రేపు క్లాసులో అప్పచెప్పవలసిన పద్యం ఏదీ — చదువు"

"చీమలు పెట్టిన పుట్టలు పాముల..."

# హైదరాబాద్ నోట్ బుక్

## నేటి సంఘానికి మణిముకురం 'పుట్ట'

చక్రవర్తి ఆర్ట్స్ థియేటర్ వారు ద్వైవార్షిక ఉత్సవాల సందర్భంగా డిసెంబరు 16 వ తేదీన రవీంద్రభారతిలో ప్రదర్శించిన 'పుట్ట' నాటకం నేటి అన్యాయ ప్రపంచాన్ని ప్రజలకు అద్దంలో చూపినట్లు చూపించిందుకు రచయిత శ్రీ యండమూరి వీరేంద్రనాద్‌ను, చక్రవర్తి ఆర్ట్స్ థియేటర్ వారు అభినందనీయులు. హాస్యం ప్రధానరసంగా సంఘాన్ని ఇంత సరసంగా, ఇంత నిశితంగా విమర్శించిన నాటకం, విమర్శింపబడిన వాడు గూడ నవ్వుకొనేట్టు ఉన్న నాటక, నేటి నాటకాలలో ఉన్నత స్థాయి పొందుతుంది. నా దృష్టిలో దేశిరాజు హనుమంతరావు దర్శకత్వం నటుల పాత్ర నిర్వహణ సమిష్టిగా సమైక్యం కలిగించి నాటకానికి రంజకత్వం విశేషంగా కలిగించింది. పుట్టను చీమలు పెడుతాయి. నివసించేవి పాములు అన్న విసురు నేటి సంఘానికి తగిలి పుట్ట అనే నామకరణం చాల ఉచితత్వం పొందింది. ప్రారంభంలో ద్వైవార్షికోత్సవానికి మంత్రి శ్రీ కేశవులు ముఖ్య అతిథిగా ప్రసంగించారు. పలువురు సినిమా దర్శకులు, నటీనటులు రచయితలు వచ్చారు.

## రంగస్థల కళాకారుల సభ

గాంధిభవన్‌లో డిసెంబరు 21 న జరిగిన రంగస్థలాకళాకారుల చతుర్థ మహాసభను చూచినప్పుడు నా కనిపించినది రంగస్థల కళాకారులలో ఆందోళన, సినిమా ముందుకు వచ్చిందే, ఏం గతి అన్న భీతావహం కనిపించాయి రెండుం తరాల నాటకాలు చూచిన నాకు, పాత నటులు రాఘవ, యడవల్లి, స్థానంలలో కనిపించిన ఆత్మ విశ్వాసం నిన్నటి సభలోని రంగస్థల నటులలో కనపడలేదంటే ఆగ్రహం వద్దు. సంగీత నాటక అకాడెమీ అధ్యక్షులు శ్రీ గోపాలస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సభను ఆర్థిక శాఖామంత్రి శ్రీ పిడతలరంగారెడ్డి ప్రారంభిస్తూ రాష్ట్ర సంగీతనాటక అకాడెమీ ప్రతి జిల్లా కేంద్రాలలోను రంగస్థలాలు స్థాపించి నాటక కళ సముద్ధరణకు దోహదం చేయాలని సూచించడం చాల బాగుంది. శ్రీమతి యమునారమణారావు, అకాడెమీ కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు, గోవిందచౌదరి రంగస్థలాభివృద్ధి మొదలైనవాటిని గురించి ప్రసంగించారు. ఈలపాట రఘురామయ్య పేర నిర్మించిన సభా ప్రాంగణానికి విద్యామంత్రి శ్రీ మండలి ప్రారంభోత్సవం చేశారు. అకాడెమీ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. కృష్ణంరాజును ఈ సందర్భంలో సన్మానించారు. సంగీత నాటక అకాడెమీ రంగ, నాటక సముద్ధరణకు నిర్విరామ కృషి చేస్తున్నది. నటులలో పాత ఆత్మ విశ్వాసం పూరించగలదని నమ్మినాను. నేటి సినిమాకు, నాటకానికి పోటీయే లేదు. గాత్రధారులొకరు పాత్రధారులొకరు, నటనధారులు మరొకరు ఉన్న నేటి సినిమా, గాత్ర, పాత్ర, నటనధారులు ఒకరే అయిన నాటకానికి ఎన్నటికీ పోటీ కాదు. రంగస్థల నటులు నిశ్చింతతో ఉండవచ్చు.

## డాక్టర్ హుసేన్ జహీర్ అస్తమయం

ప్రముఖ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ హుసేన్ జహీర్ డిసెంబర్ 22 న అస్తమించడంతో భారత వైజ్ఞానిక లోకంలో గొప్ప వెలితి ఏర్పడింది. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. హుసేన్ జహీర్ ఉత్తరప్రదేశ్‌లో జన్మించారు. హుసేన్ జహీర్ లక్నోలోను, ఆక్స్‌ఫర్డ్‌లోను, హైడెల్‌బర్గ్‌లోను విద్యాభ్యాసం చేశారు లక్నో విశ్వవిద్యాలయంలో రసాయనశాస్త్రాచార్యులుగా ఉన్నారు యు. పి. శాసనసభకు ఎన్నికై విద్యాశాఖాధికార్ల పార్లమెంటరీ కార్యదర్శిగా ఉండి, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని కారాగారక్లేశం అనుభవించారు 1946లో హైదరాబాద్‌కు వచ్చి సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ చేశారు తరువాత కేంద్ర వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధన సంస్థ డైరెక్టర్ అయారు దానితోపాటే ఉస్మానియా విశ్వవిద్యాలయం కెమికల్ టెక్నాలజీ శాఖాధ్యక్షుడుగా, ఆచార్యుడుగా పదవి నిర్వహించారు విజ్ఞాన శాస్త్రజ్ఞానం జాతీయావసరాలకు వినియోగపడాలనే దృష్టితో సంస్థను గొప్పగా అభివృద్ధి పరచారు 1962లో ఆ సంస్థ డైరెక్టర్ జనరల్‌గా అయి, జాతీయావసరాలను అనుసరించి పెక్కు మార్పులు చేశారు. ప్రపంచంలోని పెక్కు విజ్ఞాన శాస్త్ర సంఘాల సభ్యులుగా పెక్కుసార్లు ప్రపంచమంతా తిరిగారు కె. జి నాయుక్, బంగారు పతకం, హెచ్. కె. ఫేస్ పతకం పారిశ్రామిక రంగంలో పరిశోధనలకై పొందారు. పదవినుంచి విరమించిన తర్వాత ప్రాంతీయ రీసర్చ్ లేబరేటరీస్ గౌరవ సలహాదారుడుగా పని చేస్తున్నారు. హుస్సేన్ జహీర్ ప్రగాఢ దేశభక్తి, మతప్రసక్తి రహిత మానవతా విలసిత సమాజంలో అచంచల విశ్వాసం, విజ్ఞాన శాస్త్రం సంఘ ప్రయోజనాలు తీర్చాలనే దృష్టితో జరిపిన పరిశోధనలలో అకుంఠిత దీక్ష నేటి యువకులు అలవరచుకోవాలి.

## ఉపశ్రుతి


"ఏమండీ, చాల సంతోషం. మీ ఐదుగురన్నదమ్ములలో చాల నాళ్ళుగా ఉన్న మీ తగాదా తీరిందట కదూ?" అన్నాను. మాటాల పేచీలతో సతమతమవుతున్న ఒక పరిచితుణ్ణి. "ఆ! అంతా పరిష్కారమే. మనం నష్టపడితే అంతా సామరస్యమూ, మంచి ఒప్పందమూను. పట్టు బట్టాననుకోండి. దుర్మార్గుణ్ణి. స్వార్థపరుణ్ణి! అన్నాడు ఆయన.


—తిరుమల రామచంద్ర



## ఈ సైకిల్‌పై గంటకు 25 మైళ్ళు!

మామూలు సైకిల్‌కి ముందు చక్రానికి అమర్చబడిన 'పెడల్ పవర్' మోటారు ద్వారా గంటకు 25 మైళ్ళ (40 కి. మీ.) వేగంగా తొక్కడానికి వీలవుతుంది. చిత్రంలోని సైకిల్ చట్రం పై భాగాన ఉన్న (తిరిగి ఛార్జి చేసుకునేందుకు వీలైన) బ్యాటరీలవల్ల ఈ మోటారు పనిచేస్తుంది సైకిల్ తొక్కకుండా గంటకి 15 మైళ్ళ వేగంతో ప్రయాణం చెయ్యవచ్చు. బ్యాటరీ ఒకసారి చార్జి చేస్తే 40 మైళ్ళు వస్తుంది. సీ వెల్ (న్యూజెర్సీ)లోని జనరల్ ఇంజన్స్ కంపెనీవారు ఈ శబ్దం రాని, కాలుష్యం వదలని ఈ ఇంజన్‌ని తయారు చేస్తున్నారు. దీన్ని ప్రస్తుతం అమెరికాలో అమ్ముతున్నారు.


ఏ పైరుకైనా
సక్రమమైన పోషణకు–సమృద్ధిమైన పంటలకు
సుఫల 15:15:15 + యూరియా
ప్రధానమైన ఎన్ పి కెలతోపాటు ముఖ్య ఉపపోషక పదార్థములను అందిస్తుంది
పోషక పదార్థములన్నియు లభ్యమగు రూపములో ఉన్నవి.
పైరు వేసేముందు, పైరు పైన వాడవచ్చు
సుఫల-పేరులోనే ఉన్నది పెన్నిధి
THE FERTILIZER CORPN. OF INDIA Ltd
TROMBAY
సుఫల
SUPHALA
15:15:15
N.P.K.
AMM NITRATE PHOS POTASH
50 Kg (Nett)
సమగ్రమైన సుఫల ఎరువు కర్తకి వెలుగాని గుళికలరూపంలో ఉంటుంది
సుఫల ద్వారా క్రమమైన పోషణతో దృఢమైన పైరు మరియు పుష్కలమైన పంట
FCI
మార్కెటింగ్ విభాగము
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
(కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
ఆంధ్ర ప్రదేశ్ రీజినల్ ఆఫీస్
5-10-173 ఫతేమైదాన్ రోడ్ హైదరాబాద్-500 004
సుఫల
kiron-FCI-1








# వారఫలం

మహేష్

**23-1-1976 శుక్రవారంమొదలు**
**29-1-1976 గురువారం వరకు**

**మేషం :—** ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది మీ ఆలోచనలు ఫలిస్తాయి వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలుబాగుంటాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది

**వృషభం :—** మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు ప్రయాణాలు బాగుంటాయి వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరతాయి. ఆరోగ్యం బాగుంటుంది

**మిథునం:—** వృత్తివ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది సాటివారితో వాదప్రతివాదాలుతగవు అనవసరమైన సందేహాలు కలుగుతాయి ప్రయోజనం గల సంభాషణలు జరుపగలరు స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం.—** ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు సాహసిక వ్యవహారాలు బాగుంటాయి విద్యావైజ్ఞానికరంగాలో ఖ్యాతి లభిస్తుంది ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది బంధుమిత్రులను కల్సుకొంటారు

**సింహం :—** వ్యాపార విస్తరణప్రయత్నాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు సజ్జన సాంగత్యం లభిస్తుంది స్థిరాస్థి వ్యవహారాలుబాగుంటాయి వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి ప్రయాణాలు ఫలిస్తాయి స్త్రీలకు— సంతోషకరమైన వార్తలను వింటారు పుణ్య కార్యాలు చేస్తారు.

**కన్య :—** మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలుఏర్పడతాయి వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

**తుల :—** మీ ప్రయత్నాలు ఫలిస్తాయి ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది రావలసిన డబ్బు ఒందుతుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు

## రాలిన ముత్యాలు

......శ్రీ సోమసుందర్......

నీటి తొట్టిలోకి దిగి తపతప
కాళ్లూ చేతులూ
ఆడించే పసివాడు ఈదుతున్నాననే
భావిస్తాడు
పదాల పోగులు పెట్టి నడుంవిరిచిన
వచనానికి
అంత్య ప్రాసలు చేర్చి అసంఖ్యాక
పాదాలు పేర్చేవాడు
కవిత్వం రాస్తున్నాననే భ్రమిస్తాడు!

బాగుంటాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది నూతన విషయాలను తెల్సుకొంటారు

**వృశ్చికం —** ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది ప్రయోజనం గలపరిచయాలు ఏర్పడతాయి స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి అధిక వ్యయం జరుగుతుంది.

**ధనుస్సు —** వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి వారంమధ్యలో వ్యతిరేకమైన వార్తలను వింటారు మీ తాలూకు వస్తువులు పోవచ్చును వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

**మకరం :—** స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు ప్రయాణాలు ఫలిస్తాయి విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది వారం ఆఖరులో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు స్త్రీలకు— కుటుంబవ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది పుణ్యకార్యాలు చేస్తారు.

**కుంభం —** మీ కార్యక్రమాలు బాగుంటాయి రావలసిన డబ్బు అందుతుంది వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి ప్రయాణాలు ఫలిస్తాయి సాహసిక వ్యవహారాలు బాగుంటాయి స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది

**మీనం :—** చేజిక్కిన అవకాశాలుకూడా జారిపోవచ్చును ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి రావలసిన డబ్బు అందుతుంది అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

# డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

**కె. ఎస్ ఆర్ కొత్తపేట.**

జ్ఞాపక శక్తికి మందులు లేవన్నారు. తెలివితేటలకు కూడా అంతేనా ? లేక ఆహారంపై ఆధారపడి ఉంటుందా ? శారీరక ఆరోగ్యానికి జ్ఞాపకశక్తి,తెలివితేటలకూ సంబంధము వున్నదా ?

జ్ఞాపకశక్తి అంటే ఆంగ్లంలో మెమొరీ (మెమరీ) అనేది, గర్భధారణసమయం నుంచి,దాదాపు వయసుమీరేవరకు (అంటే సుమారు 45 సం లు) పెరుగగల లేక రాగల పరిణామాల మీద ఆధారపడి ఉంటుంది

ఈ విషయంపై ఎన్నో పరిశోధనలు ఆధునిక వైజ్ఞానిక శాస్త్రవేత్త్యాను,సనాతన ఆయుర్వేద రీత్యాను జరుపబడ్డాయి, ఇంకా జరుగుతూనే వున్నాయి

ప్రస్తుతం జ్ఞాపక శక్తి అనేది శిశువు తల్లి గర్భంలో ఏర్పడే సమయంలోనే నిర్ణయింపబడుతుందని శాస్త్రజ్ఞుల అంచనా

జ్ఞాపకశక్తి లేకపోతేతెలివితేటలుఎలాఉంటాయి? "మండూకపర్ణి" అనే ఆయుర్వేద శాస్త్ర సమ్మతమైన (ఆకులు, చెట్టు సమూలంగా) మందు దీనికి పనిచేస్తుందని కొంత వరకు నిరూపించబడింది.

**వి. ఎస్ బి. — మదనపల్లి**

నా వయస్సు 20 సంవత్సరములు కొంతసేపు కూర్చొనిలేస్తే కండ్లు తిరిగినట్లు వుంటుంది ఒక నిమిషం అంతా మసకగా కన్పించును. దీనికి కారణము, నివారణోపాయము తెల్పండి

ఇలా రావటం మధ్య వయస్కులలో, ప్రస్తుతం ఎక్కువగా జరుగుతున్నది రక్త ప్రసరణ అనే చర్య హృదయస్పందన, రక్తపీడన శక్తి (బ్లడ్ ప్రెషర్) మొదలయిన వాటిమీద ఆధారపడి ఉంటుంది

కూర్చొని, తిరిగి ఒక్కసారిగా ఉన్నట్లుండి లేచే సమయాలలో మెదడుకి మామూలుగా వెళ్లే మోతాదులో రక్త ప్రసరణ జరగక పోవటంవల్ల ఒక అరనిముషంపాటు మాత్రమే కళ్ళు చీకటిగా అయి, తల తిరిగినట్లుగాను, చెవులలో వింత శబ్దాలు వినిపించటం జరుగుతుంది. దీనికి 'ఫెర్రొస్సలేట్' మాత్రలు పూటకి ఒకటి వంతున రోజుకు రెండు పూటలుగా ఒక నెలపాటు వాడటం, ఆహారం తీసుకోవటంలో తగిన శ్రద్ధ చూపటం, క్రమం తప్పకుండా తీసుకోవటం అవసరం.

**ఎ. ఆర్. పూనూరు**

నా వయస్సు 30 సం లు వివాహమై 3సం లు అయినది. సంతానము కలుగలేదు నా భార్యను హాస్పిటల్‌లోపరీక్షించి గర్భకోశము చిన్నదిగా ఉన్నదని, అది పెరుగుటకు మందులు వ్రాసి ఇచ్చినారు. తరువాత డి అండ్ సి ఆపరేషన్‌గూడా చేయించినారు ఇది జరిగి సంవత్సరమైనా గర్భధారణ జరగలేదు పురుషునియందు గూడా లోపముండవచ్చునేమోనని పరీక్ష చేయించుకున్నాను.

★ మీరు పరీక్ష చేయించుకున్నారుకదా! ఆ ఫలితాలు వ్రాయలేదేమి ?

గర్భకోశం చిన్నదిగా ఉన్నంత మాత్రానపిల్లలు అసలు కలుగరని సిద్ధాంతంలేదు మామూలువారికన్నా, వీరికి గర్భధారణశక్తి తక్కువ అనిమాత్రమే శాస్త్రం తెలియ జేస్తున్నది

మీ పరీక్షా ఫలితాలను, వైద్యులకు చూపి, లేడీడాక్టర్ల సలహాపై మీ శ్రీమతిగారికి వైద్యం చేయించండి.

# డాక్టర్ సలహాలు

**డి. బి — పార్వతీపురం**

మా అబ్బాయి వయస్సు 3 నెలలు. పుట్టిన 10 రోజులనుండి నీళ్ళుగా విరోచనాలు అయ్యేవి డబ్బాపాలు వాడుతున్నాము మందులువాడి నాము కాని పూర్తిగా తగ్గలేదు. వారంరోజుల ముందు డబ్బాపాలు మార్చినాము ప్రతిసారి పాలు త్రాగినపుడు తెల్లటి, పసుపు రంగులో విరోచనము అవుతోంది రోజుకి 5 మార్లు తక్కువ కాకుండా అవుతున్నాయి.

ప్రకృతి సిద్ధంగా చంటి పిల్లలకి 6 వనెల వచ్చేవరకూ రోజుకి 4, 5 సార్లు మల విసర్జన జరగటం సర్వసామాన్యం మీ బాబు విషయంలో మీరు వాడేది "డబ్బా" పాలు కాబట్టి, పాల పౌడర్, నీళ్ళు ఈ రెండిటి మిశ్రమంచేసే విష యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి పాప బరువునిబట్టి పాలపౌడర్ కొలత నిర్ణయించాలి ఆ పాల డబ్బామీద వ్రాసిన ప్రకారం వయస్సుని బట్టి ఈ పాలపొడి వాడితే విరేచనం తెల్లగా అవటం, ఎక్కువసార్లు పోవటం జరుగుతుంది పాలడబ్బాలలో ఉన్న "స్పూన్"తో పాలపొడి తలగొట్టి ఒక అవున్సునీళ్లలో కలిపితే అది 1 అవున్సు నీళ్ళు కలవని ఆవుపాలతో సమానం. ఈ ఆవున్సు పాలు 1 గ్రాము ప్రోటీను, 20 కాలరీల శక్తి ఇస్తాయి.

పసిపిల్లకి ఒక సంవత్సరము వయస్సునిండే వరకు 1 రోజుకి 1 కిలో గ్రాము బరువుకి 2న్నర లేక 3 గ్రాములు ప్రోటీనులు శరీ రాభివృద్ధికి ఆరోగ్యానికి ముఖ్యావసరం. అంటే ఉదాహరణకు పాపబరువు 5 కి గ్రా అయితే రోజుకి 5×3=15 గ్రాముల ప్రొటీన్లు అవసరం

ఒక అవున్సు పాలు (నీళ్ళు కలపని ఆవు పాలు, లేక పాలపొడి డబ్బాలోని చెంచాతో ఒక చెంచా ప్రమాణం (తలగొట్టి) ఒక అవున్సు నీళ్లతో కలిపి తయారుచేసే కృత్రిమపాలు) ఒకగ్రాము ప్రోటీను మాత్రం ఇవ్వటంవల్ల 15 గ్రాముల ప్రోటీను కావాలంటే 15 అవున్సుల పాలు ఇవ్వవలసిఉంటుంది. రోజంతటికీ 15 అవున్సులు కావాలి కాబట్టి ఒకరోజుకి 5 సార్లు పాలుపడితే ప్రతిసారికీ 3 అవున్సుల పాలు వాడాలి పుట్టినప్పటినుండి 3 నెలలవరకు అదనంగా రెండు అవున్సులు నీళ్ళు ఈ మిశ్ర మానికి కలపటం మంచిది. 3 నెలల నుంచి 6 నెలల వరకు ఒక అవున్సు నీళ్ళు మాత్రం అదనంగా కలపటం అవసరం 6 నెలల తర్వాత ఆదనంగా ఈనీళ్ళు కలపనవసరం లేదు.

పురుషుడు సంతృప్తి పొంది విడిచిన రేత స్సును సంతృప్తి చెందని స్త్రీ యోని స్వీకరిస్తుందా ?

తప్పకుండా జరుగగలదని అన్ని శాస్త్రాలూ అంగీకరించే, స్వీకరించే విషయమే !

**పై వారమే!**
**పాఠకులకు**
**వ్యాసరచన పోటీ**
**దీపావళి సీరియల్ కథల**
**బ్యాలట్ పత్రం**

'ఒక విలేఖరి' నమస్కారం కార్టూనిస్టు గారూ!

కార్టూనిస్టు నమస్కారం సార్! ఇలా దయ చేయండి!

ప్ర. థాంక్స్! కార్టూనిస్టుల సమావేశం సందర్భంగా మిమ్మల్ని మా పాఠకులకు పరిచయం చేద్దామని ఇలా వచ్చాను

జ అలానా! చాలా సంతోషమండీ! నా పేరు 'జోకుల్రావ్' ఈ పేరుతోనే దేశంలో వుండే పత్రికలన్నింటికీ నా కార్టూన్లు పంపుతుంటాను

ప్ర. మీరు కార్టూన్లు గియ్యడం ఎప్పుడు ప్రారంభించారు?

జ. మెట్రిక్ పాసయి కాలేజీలో చేరిన దగ్గ ర్నుంచీనండి! మా ప్రిన్సిపాల్‌గారి క్లాసులో ఆయన మీద కార్టూన్ గీస్తుండగా పట్టుబడి, క్లాసు బైటికి గెంటబడిన రోజున మా కాలేజీలో నాకు కార్టూనిస్టుగా పాప్యులారిటీ పెరిగిందండి

ప్ర అసలు మీలో కార్టూన్లు గీయాలనే ఉత్సాహం ఎప్పట్నుంచి మొదలైంది?

జ. చాలా చిన్నప్పట్నుంచేనండి! నా ఆరవయేటనే బొగ్గుముక్కలు, మామిడి జీళ్లు పుచ్చుకుని స్కూలు గోడలమీద, తలుపుమీద ముచ్చటగా బొమ్మలు గీసేవాణ్నండి! అలా చేస్తున్నానని మా నాయనమ్మ న చేతిమీద వో సారి వాత కూడా పెట్టింది!

ప్ర మీరు గీసే కార్టూను బొమ్మల్లోగానీ, జోకులోగానీ ప్రత్యేకత లేదని కొందరంటారు. దీనికి మీ సమాధానం?

జ శుద్ధబద్ధం అంటాను! ఇతర కార్టూనిస్టులకూ నాకూ చాలా వ్యత్యాసం వుంది వాళ్లలా ఏ ఒక్క కార్టూనిస్టు బొమ్మల్నో కాక అందరు కార్టూనిస్టుల బొమ్మల్నీ అనుకరిస్తాను. జోకుల విషయంలో కూడా వాళ్లలా ఇతర భాషలనుంచి కాక ఎప్పుడూ మన భాషలో వచ్చే జోకులనే కాపీ చేస్తుంటాను ఇవి నా ప్రత్యేకతలు కాదంటారా?


ప్ర ??? . !!! ! అన్నట్టు మీరు గీసిన కార్టూన్లు పత్రికకు పంపేముందు అవి నిజంగా నవ్వుపుట్టించగలవా లేదా అన్న విషయం వోసారి ఆలోచిస్తారా?

జ. ఆ విషయంలో నేను చాలా శ్రద్ధ తీసుకుంటానండీ! నేను గీసిన కార్టూన్లు పత్రికలకు పంపే ముందు మా ఆవిడకి చూపిస్తాను వాటిని చూసి పకపకా నవ్వేసిందనుకోండి అవి పంపను అలా కాక కాసేపు సీరియస్‌గా చూసి పక్కన పెట్టిందనుకోండి అవి పోస్ట్ చేసేస్తాను

ప్ర బేష్! చాలా బావుంది! అన్నట్టు, మీరు ఎక్కువగా వంటింటి కార్టూన్లు ఎందుకు వేస్తుంటారు?

జ. మరేం చెయ్యను? నేను గీసే బజారు కార్టూన్లు, వరండా కార్టూన్లు, బెడ్‌రూమ్ కార్టూన్లు, ఎవరూ ప్రచురించడం లేదు అదీ గాక, మన భాషలో ఎక్కువగా ఆ కార్టూన్లే వస్తున్నాయి గనక ఎక్కువగా వాటినే కాపీ కొట్టక తప్పడం లేదు మరి!

# ఓ కార్టూనిస్టుతో పరిచయం



ప్ర. కార్టూనిస్టుల విషయంలో మన భాషలో వెలువడే పత్రికల గురించి మీ అభిప్రాయం?

జ అసలు యీ పత్రికల వారి తత్వం నాకర్థం కాదండీ! చాలాసార్లు వీళ్లందరూ కల్సి నా మీద కుట్ర పన్నుతున్నట్టు తోస్తోంది నాకు. నా కార్టూన్లు కొన్నింటిని అసలు ఎవరూ తీసుకోరు ఇది అన్యాయం కదూ! అందువల్ల నన్నడిగితే, గీసిన ప్రతి ఒక్క కార్టూనూ ఏదో ఒక పత్రిక వాళ్లు ఖాయంగా వేసుకుని తీరాలి! అలా చేసినప్పుడే మన కార్టూనిస్టుల్లో అభివృద్ధి కనపడుతుంది!

ప్ర ??? !!! . !

జ అదేవిట్సార్! మాట్లాడరేం? నేనన్నది మీకు నచ్చలేదా?

ప్ర అబ్బెబ్బే! అదేం కాదులెండి! పోతే మరొక ప్రశ్న కార్టూనిస్టుగా మీ ధ్యేయం తెల్సుకోవచ్చా!

జ. వీలైనంతవరకు నా కార్టూన్ల ద్వారా సమాజవికాసం కలిగించి, నేటి సమాజంలోని లోటుపాట్లను వెలికితీసి, సమాజాన్ని ఉద్ధరించాలను




ంటున్నాను. ఏ నాటికైనా కార్టూనిస్టులందరి
కీ మార్గదర్శకుణ్ణవుదామని కృషి చేస్తున్నాను
ప్ర. ???!!! కర్టూనిస్టుగా మీరు పొందిన
క మరపురాని అనుభవం ఏదైనా చెప్పండి!
జ. నేను కాపీ చేసిన కార్టూనే మంొక కార్టూ
నిస్టు పేరుతో మళ్లీ అచ్చుయినప్పుడు నాకు మరపు

## కార్టూనిస్టుతో పరిచయం

రాని ఆనందం కలిగింది సార్.

ప్ర. చివరిగా మంొక ప్రశ్న! తెలుగు కార్టూ
నిస్టుల సమావేశానికి మీరు హాజరవుతున్నారా?
జ. ఖాయంగా చెప్పలేనండి! అక్కడ పోలీసు
బందోబస్తు గట్టిగా ఏర్పాటు చేసినట్లు తె
నప్పుడే మా ఆవిడ ఒన్న పం ం
ప్ర హోహా అలానా! ఎంత పూ నా ప్ర
లన్నింటికీ అద్వితీయంగా (?) సమాధానాలిచ్చి
దుకు మీకు నా కృతజ్ఞతలు మరి శలవం
జ. శలవ్! ఎస్. శోభారాణి(







## సామాన్యుని తెలుగుడు

### భాషా భేషజం

ఈ మధ్యనో యువకుడు వచ్చాడు ఎక్కడో ఆగ్రా యూనివర్సిటీలో యమ్మెస్సీ కెమిస్ట్రీ చదువుకొంటున్నానన్నాడు. 'ఏం ? క్లాసు రాలేదా ?' అన్నాను. ఆ అబ్బాయి కొంచెం పౌరుషంగా చూసి "ఫస్ట్క్లాసు వచ్చిం"దన్నాడు "అయితే యికనేం ... మన ఆంధ్రా విశ్వవిద్యాలయం సైన్సులకి స్టాండర్డ్సు అంటారే – యిక్కడే ఎమ్మెస్సీలో చేరలేకపోయావా?" అన్నాను. "సీటురాలేదు" అన్నాడు. నేను నా ముక్కుమీద వేసుకున్న వేలు ప్రయత్నంమీద తీసుకుని – "అదేం ? న్యాయం" అన్నాను. "నాది తెల్గూ మీడియం సార్" అన్నాడు. తెలుగు మీడియం గ్రాడ్యుయేట్‌కి తెలుగు యూనివర్సిటీలో సీటు నాస్తియా ? యీ అబ్బాయి చెప్పేది నిజమైతే మరి మన ప్రభుత్వం శరవేగంతో యింగ్లీషుని తెనుగులో రాయించేసి ప్రవేశ పెడుతున్న తెనుగు మీడియం [తెనుగు బోధనా భాషగా కల తరగతులు అన్నమాట] క్లాసుల ...స్యత్ ఏమిటి ? సరే ! మరి వాల్తేర్‌లో ...రాని నీ బి యస్సీ. కి అక్కడ ...ఎస్ సి ఎలా యిచ్చారయ్యా అన్నాను– ...మానంగా. మంచి డౌటే నన్నట్లు ...శాడు ఆ యువతరం ప్రతినిధి.

"బి. యస్‌సి. అని" యింగ్లీషులో రాసి నాకిచ్చిన డిగ్రీలో అనగా పట్టాలో బ్రాకెట్‌లో అనగా కుండలీకరణములలో 'తెలుగు' అని లేదు కనుకా – వాళ్లు సీటు యిచ్చారు అన్నాడు. "అంతేనా ? మరి పాఠాలు ఎలా అర్థం అవుతున్నాయి" అన్నాను. "బాగానే అర్థం అవుతున్నాయి సార్ ! నాలాగే అక్కడ తతిమ్మా స్టూడెంట్స్‌లో కొంతమంది హిందీ మీడియం గ్రాడ్యుయేట్‌లున్నారుగా వాళ్లమీద ఒక్కోసారి నా యింగ్లీషు బెటరు అన్నాడు. ఇది నిజమే అయ్యుండాలి – కాని తెలుగు సైన్సులు, తెలుగు కామర్సు, తెనుగు యింగ్లీషు అంటూ కుర్రాళ్లని, మాష్టర్లనీ చంపడానికి ముందు మన పాఠ్యగ్రంథాలు రాసేవాళ్ల తెనుగు ప్రావీణ్యతని ఏల ? తెలుసు కొనరాదూ ? రెండోతరగతి పుస్తకంలో నుంచి ఎం.ఏ. తరగతిదాకా ఇంగ్లీషు మాటలని తెనుగుల రాసి చదువుతున్నాం... తెనుగుమాట ఏదైనా వాడినా అది సంస్కృతం వస్తేతప్ప అర్థం కావటంలేదే ? ఎందుకీ పట్టుదల ? తెనుగు భాషాభిమానానికి తెనుగుతనానికి యువతరాన్ని మళ్లించాలి అంటే తెనుగు పాఠ్యంశాలను ఎక్కువ చేయండి. ఎమ్. ఎస్‌సి. లో కూడా తెనుగులో ఒక పేపర్ పెట్టండి. బి ఎస్‌సి వాడు ఎమ్మెస్సీ వాడూ కూడా తెనుగు పరీక్ష ప్యాసైతేగాని డిగ్రీ యివ్వం అని చెప్పండి. అంతేగాని క్లాసులో మాష్టర్ల బాష పిల్లకాయలకీ, పిల్లకాయల భాష మాష్టర్లకీ అర్థంగాక "లాంగ్వేజీ బారియర్" ఏర్పర్చి సొసైటీలో క్రైసిస్ తెస్తారా ? ఇదంతా గందరగోళానికి దారి తీయకుండా వుండాలీ అంటే తెనుగు మొదటినుంచి చివరిదాకా "కంపల్సరీ" చేస్తే పోలేదా ? హాయిగా తెనుగూ వస్తుంది ఇతర సబ్జెక్టులూ వస్తాయి తెనుగు కామర్సు కుర్రాడికి జాతీయ బ్యాంకులో వుద్యోగం యిస్తారా ? అన్న డౌటూ రాదు తెనుగు బి ఎస్సీకి ఎమ్ ఎస్‌సి. సీటొస్తుందా ? అన్న డౌటూ రాదు. సైన్సు స్టూడెంట్స్‌కి కూడా తెనుగు వస్తుంది ? ఏమంటారు [వీరాజీ]

---

...టకి మూర్తి బాధపడుతున్నాడని ...హించి ప్రకాశం అన్నాడు.

'ఉద్యోగాలన్న తర్వాత అవి ఎలాంటివైనా ...మపడి పని చేయాల్సిందేకదా ! కాకపోతే ...గితంపైన వ్రాసేవి కొన్ని ఉద్యోగాలైతే ...గితాలను మోసేవి కొన్ని; వీటికి చిన్న, ...ద్ద అని లేనిపోని స్టేటస్ కల్పించుకుని ...నం అనవసరంగా బాధపడుతున్నామేమో ...నిపిస్తుంది చూడండి ! వున్నదున్నట్లు ...ాట్లాడుతున్నాను మీ మనసుకి కష్టం ...ల్గించటం నా ఉద్దేశ్యం కాదు '

'అబ్బె ! నాగురించి మీరలా అన్నారని ...నేం ఫీలవటంలేదండీ ! లోకాన్నిగూడ ...మనించాలి కనుక మీరు వాచ్‌మాన్ ఉద్యోగం చెయ్యటానికి యిష్టపడతారో లేదో తెలుసుకుందామని అలా అన్నాను ' అన్నాడు మూర్తి

'ఫలానా ఉద్యోగమే చేయాలి అని భీష్మించుకుని కూచుంటున్నాం కనుకనే నిరుద్యోగ సమస్య యిలా పెరిగిపోతోంది.

### నిరుద్యోగులు

(18 వ పేజీ తరువాయి)

లోకం ఏమనుకుంటుందో ననుకోకుండా దొరికిందేదో చేసేస్తూండాలి.' ... ప్రభావతి

మూర్తి అవునన్నట్టు తలపంకించి ప్రకాశంవేపు చూస్తూ – 'ఈ డిస్కషనంతా ఎందుకు, టైమ్ వేస్టు ! మీరు ఆ ఉద్యోగం చేసేట్లయితే రేపు సాయంత్రం కింగ్స్‌వేలో బైబిల్ హౌస్ దగ్గర కలవండి అక్కడ ఒక వ్యక్తిని కల్సుకుని ప్రయత్నిదాం ' అన్నాడు.

'అలాగే' అంటూ తల వూపేడు ప్రకాశం.

ఇంతలో ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ అటు వేపుగా వచ్చి – 'మూర్తీ ! యిక్కడే వున్నావేంటి ? తొరగా వెళ్ళాలన్నావుగా !' అనడిగేడు.

అదో వాళ్ళ ట్రాన్స్‌క్రిప్షన్ చూసి వెళదామని వున్నాను సార్!' అన్నాడు మూర్తి షేర్స్‌హాండ్ క్లాస్‌వేపు నడుస్తూ

'మీరంతా ఇలా దారి కడ్డంగా నిలబడితే ఎలా ?' అని నోటీసు బోర్డు ముందు నుంచు న్న కుర్రాళ్ళతో అంటూ ప్రిన్సిపాల్ లోపలికి నడచేడు.

'నా మెషిన్ ఖాళీ అయిందండీ !' అంటూ ప్రభావతి లోపల హాల్‌లో ఉన్న టైప్‌రైటర్ దగ్గరికి నడిచింది

ప్రకాశం హాల్‌కి ఎడమవేపుగా ఉన్న వెయిటింగ్ రూమ్‌లోకి వెళ్లి కూచుని అక్కడున్న న్యూస్ పేపరు చూడసాగేడు పక్క గదిలోంచి టైప్ మెషిన్స్ చేసే శబ్దం సముద్రఘోషలా అతనికి వినిపిస్తోంది

*   *   *

నిరుద్యోగి ఆకలిమంట లాంటి ఎండ అసంతృప్తితో ఆవేదనతో నిండి ఉండే అత నిట్టూర్పులా ఉన్న వేడిగాలి మిట్టమధ్యాహ్న సమయంలో అంతగా జనసమ్మర్దంతే

వీధుల్లో దుకాణాలు కళావిహీనంగా ఉన్నాయి. చిక్కడపల్లిలో!

మెయిన్‌రోడ్డులో ఫుట్‌పాత్ పక్కనే ఉన్న ఒక ఫ్యాన్సీ షాపులో మట్టితో తయారు చేసి కళ్ళు చెదిరే రంగులు వేసిఉంచిన కృత్రిమ ఫలాలు (ఆర్టిఫిషియల్ ఫ్రూట్స్) చూసి అవి నిజమైన పండ్లనే భ్రమలో పడి వాటిపై ఈగలు ముసురుతోన్నాయి. రోడ్డుకు అవతల వేపు ఉన్న ఓ షాపులో కొందరు యువకులు సమాజం మారటం కోసం వ్రాసిన ఖరీదైన పుస్తకాలను షో కేస్‌కు అమర్చిన అద్దాల లోంచి ఆదుర్దాగా చూస్తున్నారు. ఎంతో సేపటినుంచీ ఎదురు చూసిన బస్సు క్రిక్కిరిసిన జనంతో తమ కళ్ళ ఎదుటే ఆగకుండా వెళ్లిపోతోంటే దాన్ని అందుకోవాలని కొందరు యువకులు పరుగెత్తుతున్నారు.

పదిన్నరకు ఇన్‌స్టిట్యూట్ నుంచి బయలుదేరిన ప్రకాశం ఒక గంట నగర కేంద్ర గ్రంథాలయంలో గడిపి, అక్కణ్ణుంచి మెల్లిగా నడుస్తూ చిక్కడపల్లి మెయిన్ రోడ్డుమీదికి వచ్చేడు కడుపులో బాగా ఆకలి అవుతూ వున్నట్లనిపిస్తున్నా అతని ఆలోచనలు మాత్రం ఆరోజు పేపర్లో చూసిన 'వాంటెడ్' కాలమ్స్ చుట్టూ తిరుగుతున్నాయి.

'ఎక్స్యూజ్‌మీ! ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసు ఎక్కడండీ' అనే మాటలు వినిపించటంతో ప్రకాశం ఆలోచనలు తెగిపోయాయి.

పొడవుగా, నల్లగా, దృఢంగా వున్నాడెవరో! ఓ చేతిలో కాలేజ్ ఫైల్ వుంది. ఎడం చేతిలో వున్న గళ్ళ జేబురుమాలుతో నుదుట పట్టిన చెమటను అద్దుకుంటున్నాడు. తన జవాబుకోసం ఎదురు చూస్తున్నట్టు నిలబడున్న అతనితో — 'ఇంకొంచెం పైకి వెళ్లండి. సంగమ్ టాకీసు పక్కనే వుంది' అన్నాడు ప్రకాశం

'థ్యాంక్స్!' అంటూ ఆ యువకుడు ముందుకు సాగిపోయాడు

ప్రకాశం రోడ్డు క్రాస్‌చేసి దగ్గర్లోనే వున్న భోజన హోటల్లో ప్రవేశించేడు చేతులు కడుక్కునివచ్చి టేబుల్ ముందు కూచుని సర్వర్ ప్లేట్‌లో తెచ్చిపెట్టిన అన్నం కూరతో కలిపి ఒక ముద్ద నోట్లో పెట్టుకున్నాడు. రుచించలేదు. నాలుకకు చుట్టుకొచ్చింది. వెంటనే లేచి వాష్ బేసిన్‌లో చేతులు కడుక్కొని జేబురుమాలుతో

# మి ణు గు రు లు

తుడుచుకుంటూ హోటల్లోంచి బైట పడ్డాడు.

మరునాటి రోజు సాయంకాలం గురించి ఆలోచిస్తూ మూర్తి ఒకవేళ తనకు ఉద్యోగం దొరికే ఏర్పాటు చేస్తే ఎంత డబ్బు అవసరమొస్తుందో అది ఎలా సంపాదించాలోనని అనుకుంటూ మెల్లిగా నడక సాగించి రూమ్‌కి చేరుకున్నాడు ప్రకాశం

తలుపు తీసినశబ్దం విని ఇంటి వాళ్లమ్మాయి పరిగెత్తుకుంటూ వచ్చి —

### అడ్డు నిలవకండి

పొంగి వస్తున్న భావాలకు
బంధాలు వేస్తే వేశారు.

పొడచుకొస్తున్న యువతకు
అంతరాయం చెప్పితే చెప్పారు

పల్లంను అలింగనం చేసుకుంటున్న
నదీ ప్రవాహానికి
ఆనకట్ట కడితే కట్టారు.

కానీ
ఉదయిస్తున్న నవీన భావ
సూర్యుని కడ్డు నిలవకండి

నిలిస్తే,
చూస్తూ చూస్తూ మీరే చీకట్లను
ఆహ్వానించిన వారవుతారు

— సలంద్ర.

'మాణవయ్యా! అమ్మ ఇమ్మంది' అంటూ మడతబెట్టి ఉంచిన ఎర్రని కాగితం అందించి వెళ్లింది.

'టెలిగ్రామా!' అంటూ అందుకుని ఆదుర్దాగా మడత విప్పాడు ప్రకాశం.

'మదర్ సీరియస్ స్టార్ట్ ఇమీడియట్లీ-ప్రభాకరమ్' అని ఇంగ్లీషులో ప్రింట్ చేసిన అక్షరాలు క్రూర సర్పాల్లా తనవేపు చూస్తున్నట్లు అనిపించింది.

టెలిగ్రామ్ చేతులో ఉంచుకుని మెల్లిగా లోపలికి నడిచి కుర్చీలో మౌనంగా కూచుండిపోయాడు ప్రకాశం! తెనాల్లో జబ్బుతో బాధపడుతున్న తల్లి ఒకవేపు, కింగ్స్ వేలో బైబిల్ హవుస్ దగ్గర తనకోసం ఎదురు చూస్తున్న మూర్తి మరోవేపు ప్రకాశం స్మృతిపథంలో కనిపించసాగేరు.

మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రభాకరం ఇల్లు చేరేడు సాధారణంగా అతను రోజూ ఇంకా కొంచెం ముందుగానే భోజనంకి ఇంటి కొచ్చేవాడు. ఆ రోజు కొంచెం ఆలస్యం అయింది. మధ్యాహ్నంపూట స్కూలు వదలగానే ఇంటికి వచ్చే పిల్లలతోపాటు తనూ భోజనానికి కూచునేవాడు. ప్రభాకరం! ఇల్లు సందడిగా లేదు ఎప్పటిలా పిల్లలు వచ్చి భోంచేసి వెళ్లిపోయారు. తనకోసం అత్తగారు, భార్య శారద కనిపెట్టుకుని ఉన్నట్టు గ్రహించేడు ప్రభాకరం వెంటనే గదిలోకి వెళ్లి బట్టలు మార్చుకుని కాళ్ళు కడుక్కుని వచ్చి త్వర త్వరగా భోజనం ముగించి, మళ్లీ గదిలోకి వచ్చి కూచున్నాడు.

ఎదురుగా ఉన్న కిటికీ కమ్మిల్లోంచి మధ్యాహ్నపు టాకాశంలో తెల్లని మబ్బులు కనిపిస్తున్నాయి. గమ్యం తెలీకుండా పయనం సాగించే ఆ మబ్బుల్లాగే, తను, తన భార్య శారద, అత్తగారు, మరదళ్ళూ మరదులూ అందరూ జీవితం అనే ఆకాశ మార్గంలో ప్రయాణం సాగిస్తున్నట్టు తోచింది. ఉన్నట్టుండి అందరి ముఖాలూ ఆ మబ్బుల్లో కనిపించసాగేయి! అలసిపోయి, ఆకలితో నీరసించి, వడదెబ్బ తిన్నట్టున్న ఆ ముఖాలను ఎక్కువసేపు చూడలేకపోయాడు ప్రభాకరం! ఏదో వేదన అతని నరనరంలో పాకింది. దిగ్గున లేచి వడిగా అడుగులు వేస్తూ గుమ్మం దాకా వెళ్లి మ్రాన్పడిపోయాడు!

గది గుమ్మానికి వెలుపల శాంతమ్మ నిలుచుని ఉంది. ఆమె చేతుల్లో ఏదో చిన్న పెట్టె ఉంది అలాంటి వాట్ని అతను బంగారం, వెండి నగలు అమ్మే దుకాణాల్లో చూశాడు. ప్రభాకరం ఏదో మాట్లాడుదామని నోరు మెదిపేలోగానే శాంతమ్మ అందుకుని — 'ఇవి తీసుకుపోయి ఎవరిదగ్గరన్నా పెట్టి కొంత డబ్బు తీసుకురా బాబూ!' అంది.

'అత్తయ్యగారూ! ఇందులో ఏమున్నాయో నాకు తెలుసు. ప్రస్తుతం నాదగ్గర రెండు వందలున్నాయి అవిపెట్టి ఇంట్లోకి కావాల్సిన వస్తువులు తీసుకొస్తాను. ఇప్పుడీ నగలెందుకు తాకట్టుపెట్టటం' అన్నాడు

ప్రభాకరం.


'నీ సహాయం ఎప్పుడూ వుంటుంది. నాకు తెలుసు. ఇంకా కొంత డబ్బు అవసరముంది ఈ నెలలో.. అందుకే...'

'అత్తయ్యగారూ!'

'తప్పదు బాబూ! పిల్లల జీతాలు కట్టాలి. బట్టలు కొనివ్వాలి; ఆడపిల్లల్ని ఒంటిమీద సరైన బట్టల్లేకుండా బైటికెలా పంపుతాం బాబూ!'

'నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను అత్తయ్యగారూ! నెలకు కనీసం యాభై రూపాయలైనా యిచ్చి ఎవరేనా నారెక్కల్ని కొనుక్కుంటారేమోనని యివాళ వూరంతా తిరిగాను. కాని...'

'నువు వడే శ్రమ, చేసే ప్రయత్నాలూ నాకు తెలీదా! కష్టాలు ఎప్పుడూ వుండవు. ప్రస్తుతానికి యివి తీసుకుని కొంత డబ్బు పట్టుకురా బాబూ! నామాట కాదనకు.



అంది శాంతమ్మ ప్రతిమాలుతున్న ధోరణిలో

ప్రభాకరం వగల పెట్టె అందుకుని, మారు మాట్లాడకుండా ఇంట్లోంచి బయట పడి, మండు టెండలో యిరుకు సందుల్లో గుండా షరాఫ్ బజార్ వేపు నడక సాగించేడు.

## 8

వింతో సంబరపడుతూ పెదనాన్న శేషయ్యతో బందరు వచ్చిన పద్మ కొద్ది రోజుల్లోనే హతాశురాలయింది. చదువు మూల బడటమే కాకుండా, ఇంటెడు చాకిరి మీద పడింది పట్టెడన్నం మెతుకులకు కూడ గతిలేక తన కొంపమీదపడి తింటున్నట్టుగా నానా మాటలంటూ వెట్టిచాకిరి చేయించుకునే పెత్తల్లి సీతమ్మ పెట్టే బాధలు భరించలేకపోగా ఉన్నా ఎలాగో రోజులు గడుపుతోంది.

ఆరోజు పిల్లలకు చదువుచెప్పే హాలు సరిగా చిమ్మలేదని సీతమ్మ పద్మని కూక లేస్తోంది ఇంతలో వాకిట్లోంచి శేషయ్య హడావుడిగా వచ్చి 'చాల్లేవే నీ ఆర్భాటం. అవతల ఎవరొస్తున్నారో ఏవిటో చూసుకోకుండా ఏవిటీగోల' అన్నాడు.

సీతమ్మ ఒక్కసారిగా గుప్‌చుప్ అయిపోయి వీధిగుమ్మంలోకి తొంగి చూసింది ప్రభాకరం లోపలికి వస్తూ కనిపించేడు. సీతమ్మ వెంటనే రంగులు మార్చేసి ఆప్యాయంగా పద్మని చూస్తూ 'అదో మీ బావ వచ్చేడు ఆ మాసిన బట్టలన్నీ విడిచేసి, చింపిరి తల దువ్వుకుని, కాస్త కళాకాంతులతో ఉండమ్మా పో!' అని పద్మని లోపలికి పంపి అందాకా కూచుని ఉన్న నవారు మంచం మీంచి కిందికి దిగింది లేని ఓపిక తెచ్చుకుంటూ.

ప్రభాకరానికి ఎదురేగేడు హడావుడిగా శేషయ్య సుస్వాగతం పలకటానికి.

'ఏవిటి అన్యాయం ప్రభాకరం ఒక్క ఉత్తరంముక్క రాయకూడదా వస్తున్నట్టు' అన్నాడు శేషయ్య చెంబులో నీళ్ళతో కాళ్ళు కడుక్కుంటున్న ప్రభాకరంతో.

'అనుకోనట్టుగా బయల్దేరానండీ' అన్నాడు ప్రభాకరం కాళ్ళు కడుక్కుని లోపలికివస్తూ!

'కూచో! బస్సుకొచ్చావా!' అంటూ కుర్చీ చూపించి తనూ ఓ కుర్చీలో ఆసీనుడయ్యేడు శేషయ్య.

'పొద్దునే వచ్చానండీ' అని మరేమో చెప్పబోతున్న ప్రభాకరానికి అడ్డుపడి 'అరె! పొద్దుననగా వచ్చినవాడివి ఇప్పుడా ఇక్కడికి రావటం. బలే బాగుందయ్యా!' అని చాలా నొచ్చుకుంటున్నట్టుగా అని — 'పోనీ మీ మరదలు ఉందనయినా రావచ్చుగా' అన్నాడు.

'ముందుగా ఇక్కడికి రావటానికి వీల్లేకపోయిందండీ. ఇక్కడే ఒక ఆఫీసులో ఇంటర్వ్యూకి హాజరు కావల్సి, బస్సు దిగి తిన్నగా వెళ్ళాను. అక్కడ తతంగం అంతా పూర్తి అయ్యేసరికి ఈవేళైంది.' అన్నాడు ప్రభాకరం.

శేషయ్యగారు తాపీగా కుర్చీలో సర్దుకుని కూచుని 'ఊఁ సరే మంచిపనే! ఇంతకీ అంతా సక్రమంగా జరిగిపోయిందా' అనడిగేడు.

'ఆ! ఏదో జరిగిపోయిందిలెండి.' అన్నాడు ప్రభాకరం.

ఏం అలా అంటున్నావ్? ఉద్యోగం వచ్చే సూచనలేవీ కనబడటంలేదా?' అన్నాడు శేషయ్య.

'జరిగిపోయింది అనటంలో నా ఉద్దేశ్యం అది కాదండీ. ఈ రోజుల్లో ఇంటర్వ్యూలన్నవి లాంఛన ప్రాయంగా జరుపుతారు అంతే! అవి ఎంత జయప్రదంగా ముగించుకున్నా ఉద్యోగం వస్తుందని నమ్మటానికి వీల్లేదు' అన్నాడు ప్రభాకరం.

ప్రభాకరం చెప్పినదంతా విని — 'బాగానే ఉందబ్బాయ్ ఇంటర్వ్యూల గొడవ, ఉద్యోగాల గొడవాను.' అంటూ శేషయ్య సంభాషణ మార్చి — 'చాలా ఉక్కగా ఉన్నట్టుంది గదూ!' అని.

'పద్మా! విసనకర్ర పట్రా అమ్మా మీ బావకి' అని లోపలికి వినిపించేలా బిగ్గరగా పిల్చి చెప్పాడు

పద్మ ఎన్నాళ్లనుంచో పెట్టెలో మురుగుతున్న పరికిణీ, ఓణీ ఆవేళే తీసి కట్టుకుంది చక్కగా జడ అల్లుకుని, స్నానం చేసి బొట్టూ కాటుకా పెట్టుకుంది సీతమ్మ బలవంతంమీద! శేషయ్య మాటలు వినబడగానే పద్మ విసనకర్ర పట్టుకొచ్చి ప్రభాకరానికి యిచ్చింది సన్నగా నవ్వుతూ

'కులాసాగా వున్నావా పద్మా?' అని చిరునవ్వుతో విసనకర్ర అందుకున్నాడు ప్రభాకరం.

'ఆఁ!' అని పద్మ లోపలికి వెళ్ళిపోయింది ఆ ఒక్కమాట పలికేటప్పుడు పద్మ ముఖంలో కనిపించిన మార్పు చూసి ఆ యింట్లో మరదలు ఎంత సుఖంగా బతుకుతోందో అర్థంచేసుకున్నాడు ప్రభాకరం! సీతమ్మ మాత్రం పద్మని పువ్వుల్లో పెట్టి చూసుకుంటున్నట్టుగా ప్రవర్తించసాగింది. ఆరోజ శేషయ్యకు కూడ ఆశ్చర్యం కల్గించి విషయం — సీతమ్మ భోజనాల సమయంలో వడ్డనకి నడుంకట్టటమే కాకుండా — పద్మ కూడ తమతోపాటే తినిపించి — ఎంగి విస్తళ్లన్నీ తానే ఎత్తివేయటం! పద్ పెద్దమ్మ ప్రవర్తనకి ఆశ్చర్యపడుతూ యివన్నీ చూసి బావ తనని తీసికెళ్లమ అడిగితే ఒప్పుకుంటాడో లేదో అని భయపడింది.

భోజనా లయ్యేక చెయ్యి కడుక్కోటానికి చెంబుతో నీళ్ళు పట్టుకొచ్చినప్పుడు తనత

ఏదో చెప్పాలనివున్నా పెదనాన్నా, పెద్దమ్మా వింటారేమోనన్న భయంతో మాట్లాడలేక లోపల్లోపల మధనపడుతున్న పద్మతో — 'పద్మా! నువు రాసిన ఉత్తరం అందిందమ్మా! వస్తూ వస్తూ నిన్ను పిలుచుకు రమ్మని మీ అక్క చెప్పి పంపింది' అన్నాడు రహస్యంగా ప్రభాకరం. ఆ మాటలతో పద్మ ముఖం వికసించింది

తెల్లారేక ప్రభాకరంతోపాటు బయల్దేరుతున్న పద్మని అటు శేషయ్యకాని, యిటు సీతమ్మకాని ఎవరూ వుండిపొమ్మని బలవంత పెట్టలేదు.

O

ఉదయం తొమ్మిది గంటల సమయంలో చిక్కడపల్లి మెయిన్‌రోడ్డు పక్కనే నడుస్తూ వస్తోంది ప్రభావతి! సిటీబస్సులు అటూ ఇటూ హడావుడిగా దూసుకుపోతున్నాయి రోడ్డుపైన! తెరచి ఉన్న దుకాణాలు, హోటళ్ళు జనాన్ని ఆకర్షిస్తున్నాయి. ట్విన్ సిటీస్‌లో వివిధ ప్రాంతాలలో ఉన్న అనేక ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళే జనం బస్సుల కోసం ఎదురుచూస్తూ నుంచుని ఉన్నారు బస్ స్టాప్స్‌లో! పాన్ దుకాణాల ముందు, హోటళ్ళలో, పత్రికలు అమ్మే షాపులవద్దా జనం రద్దీ ఎక్కువగా ఉంది. వచ్చే పోయే బస్సులు, ఆటోలు, సైకిల్ రిక్షాలు, బండ్లు అన్నీ ఆ రోడ్డుమీంచి పోవాల్సిందే! అంచేత పీక్ అవర్స్‌లో ఆ రోడ్డు క్రాస్ చేయాలంటే ఎవరికైనా కష్టమే!

ప్రభావతి ఫుట్‌పాత్‌మీద నడుస్తున్నదల్లా ఒక చోట ఆగి అటూ ఇటూ చూసి జాగ్రత్తగా రోడ్డు దాటి మెల్లిగా నడుస్తూ చార్మినార్ చౌరస్తాకు వచ్చింది. యాంత్రికంగా నడుస్తూ వస్తున్న ఆమె దృష్టిని అక్కడే ఉన్న సినిమా హాలుపై అమర్చిన పెద్ద పెద్ద పోస్టర్లు ఆకర్షించేయి కొత్తగా ఆ హాల్లో రిలీజ్ అయిన పిక్చర్‌కి సంబంధించినవి ఆ పోస్టర్లు వాటివేపే చూస్తూ హాలు ఆవరణలోంచి నడిచి పక్కనే ఉన్న ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజి ఆఫీసులో ప్రవేశించింది ప్రభావతి! అప్పటికే చాలామంది పాత నిరుద్యోగులు అలవాటు ప్రకారం అక్కడికి వచ్చేరు. కొత్తగా పేరు నమోదు చేయించుకో వచ్చినవాళ్ల 'క్యూ' అష్ట వంకర్లు తిరిగి అంతు తెలినిచోటికి వెళ్లిపోయింది. మెల్లెక్కి లోపలికి పోయి నోటీస్ బోర్డు చూసి పెదవి విరిచి ఆఫీసు లోపలి ఆవరణలోకి వచ్చింది ప్రభావతి! అక్కడ రెండు మూడు కిటికీల దగ్గర మొదలైన మైనర్ 'క్యూ'ల్లో నిలబడివున్న యువకులు కొందరు ఏవో కబుర్లాడుకుంటున్నారు ఎదురుగా ఉన్న కాంపౌండు వాల్ ప్రక్కనే స్త్రీల మినీ క్యూ ఏర్పడి ఉంది! కొందరు వచ్చినపని ముగించుకుని వెళిపోతున్నారు నిరక్షరాస్యులుగా కనిపిస్తున్న కొందరు యువకులు బట్టలు విప్పి, లోపలి లాగులు మాత్రమే ఉంచుకుని అక్కడున్న దిగుడు బావిలో స్నానాలు చేస్తున్నారు. వెదురు బుట్టలు చేతులకు తగిలించుకని కొందరు కుర్రాళ్ళు క్యూ వద్ద పల్లీలు, బఠానీలు అమ్ముకుంటున్నారు

'హలో ప్రభావతిగారూ!' అన్న పరిచిత కంఠం విని పక్కకు చూసింది

నల్లకళ్ళజోడు పెట్టుకుని, ఇస్త్రీ మడతలు అప్పుడే విప్పి వేసుకన్నట్టుగా వున్న తెల్లని పాంటు షర్టుతో మెల్లిగా తనవేపు నడిచి వస్తోన్న మూర్తి కనిపించేడు

'మీరు ఇక్కడా!' అంది ఆశ్చర్యపోతూ ప్రభావతి

'అవునండీ! ఉద్యోగం వచ్చింది వచ్చినట్టే ఊడింది. వరల్డ్ ఈజ్ రౌండ్. మళ్లీ మనం ఇక్కడ తయారు అన్నాడు జాలీమూడ్‌లోనే మూర్తి

'మరి ఇన్‌స్టిట్యూట్‌లో... ఆపనీ పోయినట్టేగా'


'పోతే పోనీండి ఎవర్నో అపాయింట్ చేసుకున్నట్టుంది చూసాను డజన్ట్ మాటర్. నాకేం భయం లేదండీ' అన్నాడు మూర్తి చేతులో మడత పెట్టి వుంచుకున్న ఏదో డైలీ పేపరు తన తొడకేసి కొట్టు కుంటూ.

'మీది మొండి ధైర్యం మీలాంటి వాళ్ళనే ఉద్యోగాలు వెదుక్కుంటూ వస్తాయి' అంది ప్రభావతి

'ఉద్యోగం సంగతి ఏమోకాని ప్రస్తుతం మనల్ని వెదుక్కుంటూ ఎవరొస్తున్నారో అటు చూడండి' అన్నాడు మూర్తి రోడ్డు వేపు చూస్తూ

ఏదో బాధనంతా తనలో ఇముడ్చుకుని బతికేస్తున్న వాడిలా నెమ్మదిగ నడుస్తూ వస్తున్న ఆ వ్యక్తివేపు కన్నార్పకుండా చూసి 'ప్రకాశం గారు కదూ ఇలా మారిపోయారే నీటి సున్నీ చేసి లేచిన మనిషిలా' అంది ప్రభావతి.

[ఇంకా ఉంది]



# అవీ ఇవీ అన్నీ

## విద్యార్థులకు వక్తృత్వం పోటీలు

గుంటూరు, హిందూ కాలేజీ వక్తృత్వ సంఘం ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ రాష్ట్రస్థాయి అంతర్ కళాశాల వక్తృత్వం పోటీలు ఇంగ్లీషు, తెలుగు భాషలలో డిశంబరు 15, 16 తేదీలలో గుంటూరు హిందూకాలేజిలో ఎనిమిదవసారి శ్రీ జి ఎస్ మూర్తి ఆధ్వర్యంలో జరిగాయి ఈపోటీలలో రాష్ట్రంలోని 30 కళాశాలలు పాల్గొన్నాయి ప్రిన్సిపాల్ శ్రీ జె. ఎస్ శర్మ అధ్యక్షతవహించారు శ్రీ జి. ఎస్ మూర్తి సంకలనం చేసిన "ఆదునిక ఆంధ్ర సాహిత్యంలో ఆణిముత్యాలు" శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఆవిష్కరించారు డాక్టర్ కె ఆనందరావు ఎం ఎస్ ఎఫ్ ఆర్ సి ఎస్ (లండన్) ఎఫ్ ఆర్ సి ఎస్ (ఎడింబరో)ను వక్తృత్వ సంఘం తరఫున శ్రీ ఎస్ ఎస్ ఆర్ పంతులు సన్మానించారు ఇంగ్లీషులో విన్నర్స్ టీముగా మిసెస్ ఎ వి ఎస్ కాలేజి, విశాఖపట్నం రన్నర్స్ అప్‌టీమ్‌గాను, ఎ వి ఎస్ కాలేజి విద్యార్థి ఎం వాయుగ్రీవాచారికి ఉత్తమ వక్త బహుమతి, మేరీ స్టెల్లా కాలేజీ విద్యార్థిని కుమారి కె చంద్రక ఉత్తమ మహిళావక్త బహుమతి లభించాయి ఎ ఎ ఎన్. కాలేజికి చెందిన శ్రీ కె శ్రీనివాస్‌కి రెండవబహుమతి లభించింది

తెలుగులో శ్రీ పద్మావతి స్త్రీలకళాశాల విన్నర్స్ టీము బహుమతి గుంటూరు వైద్య కళాశాలకు రన్నర్స్ అప్‌టీమ్ బహుమతి లభించెయి గుంటూరు వైద్యకళాశాలకి చెందిన శ్రీ ఎస్ జయప్రకాశ్‌నారాయణ్‌కి ఉత్తమ వక్త బహుమతి లభించింది ఇతనికి ఇంగ్లీషులో తృతీయ వక్త బహుమతి లభించింది.

తెలుగులో ఉత్తమ మహిళా వక్తగా కిరణ్మయి టి జె పి ఎస్ కాలేజికి లభించింది ద్వితీయ బహుమతి కె బి ఎన్ కాలేజి విజయవాడకు చెందిన వి వెంకటేశ్వర్లుకు లభించింది

హిందూకాలేజి, గుంటూరుకు చెందిన శ్రీ కె. నరసింహాచార్యులకి ప్రత్యేక బహుమతి లభించింది

## పేదల పాలిట పెన్నిధి



పశ్చిమగోదావరి జిల్లాలోని విస్సకోడేరులో స్కూల్స్ జూనియర్ డెప్యూటీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న తెల్ప, చిత్రకారుడు శ్రీ తాడేపల్లి వెంకన్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జన్మదినోత్సవ సందర్భంగా చిత్రించి ఆమెకు కానుకగా పంపిన తైలవర్ణచిత్రం యొక్క ఛాయాచిత్రం

## ఇంటింటి చిట్కాలు

★ అద్దాలపైన, గాజువస్తువులపైన మురికిని తొలగించవలెనన్న టీ డికాక్షను చల్లార్చి గాజు సామాన్లను రుద్ది ఆ తర్వాత కడగండి. మరకలన్నీ మటుమాయం.

★ ఆపిలు ముక్కలు తరిగిన తర్వాత నల్లబడక యుండాలంటే ఆ ముక్కలపై కాస్త నిమ్మరసం వేయండి.

★ మైదా, రవ్వ, సేమ్యా పురుగు పట్టక తాజాగా యుండాలంటే కాస్త బాణలిలో పోసి వేడిచేసి యుంచుకొనండి

★ బాదంపప్పు, గసగసాలు కలిపి తిన్న రక్తశుద్ధి యగును.

★ వేరుశనగనూనె కొత్తదయిన నురుగు వస్తోంది. అందులకని కాస్త చింత పండును బాణలిలో పోసేటప్పుడువేయండి

—ఎస్. భువనేశ్వరమ్మ.

(1) గసగసాలు, పసుపు నూరుకుని ముఖానికి రాసుకుంటే ముఖం నునుపుగా ఉంటుంది.

(2) అల్లం ముక్కను నిప్పుల మీది కాల్చి తింటే వికారం తగ్గుతుంది.

(3) స్నానం చేసే ముందర ముఖానికి పసుపు రాసుకుని స్నానం చేస్తే ముఖం కాంతిగ వుంటుంది

(4) యాపిల్సు కొనేటప్పుడు నలుపలకలగా ఉన్నవి ఎన్నుకోవాలి

(5) కాలిన మచ్చలకి తేనె రాస్తే మచ్చలుతొందరగా పోతాయి.

(6) కాలిన మచ్చలకి వెన్న రాస్తే కాలిన మచ్చలు పోతాయి.

(7) నిమ్మకాయ డిప్పలు ఎండపెట్టిన అరువాత కాల్చి పొడిగా చేసి పళ్ళు తోముకుంటే మెరుస్తాయి.

—పి. కాత్యాయిని.


---

### పత్రికలు — వాటి ప్రాచుర్యం

ప్రపంచంలో ఎక్కువ పత్రికలు ప్రచురించే దేశం సోవియట్ యూనియన్. ఆ దేశంలో మొత్తం 8,172 పత్రికలు ప్రచురింపబడుతున్నాయి వీటి మొత్తం సర్క్యులేషన్ 164 మిలియన్ కాపీలు వీటి వార్షిక సర్క్యులేషన్ 37,000 మిలియన్‌లు. సోవియట్ యూనియన్‌లో వున్న మొత్తం పత్రికల్లో అత్యధిక సర్క్యులేషన్ వున్న పత్రిక 'ప్రావ్దా'. దీని సర్క్యులేషన్ 10 6 మిలియన్ కాపీలు పది లక్షలకు మించిన సర్క్యులేషన్‌గల పత్రికలు 'ఇజ్వెస్తియా' (8 మిలియన్‌లు) 'కామ్సొమోల్‌స్కాయా 'ప్రావ్దా' (10 మిలియన్‌లు) 'త్రూద్' (8.1 మిలియన్‌లు) 'సోవియట్ స్కాయా స్పోర్ట్' (3 75 మిలియన్‌లు) 'పయనీర్ స్కాయా ప్రావ్దా' అన్న బాలల పత్రిక సర్క్యులేషన్ (9.5 మిలియన్‌లు).

ఇక ఇతర దేశాల్లో పత్రికలు వాటి సర్క్యులేషన్ చూద్దాం బల్గేరియాలో 'రబోత్నో చెస్కొడెలో' (7,50,000 కాపీలు) హంగేరిలో 'నెప్స్ జాబాడాసాగ్' (8 50,000) జి. జి. డి. ఆర్. లో 'నెయూస్ డ్యూట్స్‌బ్లాండ్' (10,00,000) క్యూబాలో 'గ్రాన్మా' (6,00,000) పోలెండ్‌లో 'ట్రుబున్‌లుడ్' (8,60,000) రుమేనియాలో 'స్కింటియా' (పది లక్షలకు పైగా కాపీలు) జెకొస్లోవాకియాలో 'రూడెప్రావో' (పది లక్షలు).

అమెరికాలో అత్యధిక సర్క్యులేషన్ గల పత్రిక 'న్యూయార్క్ టైమ్స్' ఆదివారంపూట ఈ పత్రిక 15 మిలియన్ కాపీలు మిగతా రోజుల్లో 9,00,000 కాపీలు ప్రచురింపబడతాయి. పశ్చిమ జర్మనీలో 'డి వెల్ట్' పత్రిక సర్క్యులేషన్ 3,00,000 'బర్డ్ జీటుంగ్' పత్రిక సర్క్యులేషన్ 5 మిలియన్లు పశ్చిమ దేశాల్లో అత్యధిక సర్క్యులేషన్ వున్న పత్రిక జపాన్‌లో వుంది దీనిపేరు 'అషాహి' దీని సర్క్యులేషన్ 10 మిలియన్‌లు 'యొమురై' సర్క్యులేషన్ 8 3 మిలియన్లు మైనిచి సర్క్యులేషన్ 7.6 మిలియన్లు




"రాజా! నిన్ను మనసారా ప్రేమించా, నీ వెంటే వచ్చేస్తా నన్ను పెళ్ళి చేసుకుంటావా?"

"మరి ... మరి ... మా ఆవిడ నన్ను తంతుందేమో ఎలా?"

"ఆవిడ చెపుతున్నది నాటకంలో డైలాగయ్యా బాబూ!"

### కళాంజలి

నవరంగ్ చిత్ర కళానికేతన్‌వారి 1974–75 వార్షిక సంచిక మా కార్యాలయం చేరింది 40 పేజీలు ఉన్న ఈ సంచికలో నికేతన్‌కి సంబంధించిన వివరాలు—కళని గురించిన వ్యాసాలు నిర్వహించిన కార్యక్రమాలు ప్రదర్శనల వివరాల మొదలైనవి ఉన్నాయి వివరణలకు నవరంగ్ చిత్రకళా నికేతన్, వెల్లటూరు 522 257 గుంటూరు జిల్లా

### చిదంబర రహస్యం

నవలిక రచన డాక్టర్ ముందిగొండ శివప్రసాద్ 52 పేజీలు వెల రెండు రూపాయలు. ప్రతులకు : సాహిత్య ప్రవంతి, రామమందిరం వీధి, విజయవాడ—2.

### మధుకోశము

శ్రీ మధునా పంతుల సత్యనారాయణశాస్త్రి సన్మాన సంఘం, రాజమహేంద్రవరం వారు వెలువరించిన శాస్త్రిగారి సన్మాన సంచిక మా కార్యాలయం చేరినది ఇందులో ప్రముఖులైన సాహితీవేత్తల రచనలు మధునాపంతుల వారికిఅనేకానేక సందర్భాలలో జరిగిన సన్మానాలలో తీసిన ఛాయా చిత్రాలు మొదలైనవనేకం ఉన్నాయి 140 పేజీలు గల ఈ సంచిక వెల 15 రూపాయలు. ప్రతులకు శ్రీ ఎం. వెంకటాచలపతి, వి. టి. హైస్కూల రాజమండ్రికి వ్రాయాలి.

### బైరు బగప్పయింది

వ్యంగ్య నాటిక. రచన శ్రీ పి. రామకృష్ణారెడ్డి 34 పేజీలు. వెల రు. 2.50 పైసలు ప్రతులకు డి. ఎస్. ఆర్. పబ్లికేషన్స్, కొంకుదురు (వయా) పందలపాక, తూ. గో. జిల్లా

# ఉత్తరాలు

(5 వ పేజీ తరువాయి)

## సామాన్యుని సణుగుడు

మధ్యతరగతి కుటుంబాల బాధలు తెలియపరిచే 'సామాన్యుని సణుగుడు' శీర్షిక అంటే నాకెంతో ఇష్టం. 'యువతరం' చదవాలంటే నాకెంతోకష్టం నిప్పులేని పొగ' కథ చాలా సహజంగా వుంది.

టి నాగరాజు (జమ్మలమడుగు)

## నమ్మూ నమ్మకపో

శ్రీ ముద్దారమేష్‌గారి సేకరణలో లేనివి లింకన్ కెనెడీ పోలికలు కొన్ని, వున్న వాటిలో చిన్న సవరణలు కొన్ని క్రింద పేర్కొంటున్నాను.

1 ఇద్దరి ముఖ్యోద్దేశాలు 'సివిల్ రైట్స్' గురించే, 2. ఇరువురి తరువాత వచ్చిన 'జాన్సన్'లు ఇద్దరూ అప్పటికే సెనేట్‌లోనే వున్న 'సదరన్ డెమోక్రాట్స్, 3. ఇరువురి హంతకులు 'జాన్ విల్క్స్ బూత్' మరియు 'లీహార్వే ఆస్వాల్డ్' మైనారిటీ అభిప్రాయాలను సమర్థించిన 'సదరనర్స్' 4 ఇరువురు ప్రెసిడెంట్స్ పదవుల్లో వుండగానే చెరిఒక పుత్రులను కోల్పోయారు, 5. ఆంగ్ల అక్షరాల ప్రకారం (స్పెల్లింగ్స్) లింకన్—కెనెడీ పేర్లలో ఏడు అక్షరాలు,ఆండ్రూ జాన్సన్—లిండన్ జాన్సన్ పేర్లలో పదమూడు అక్షరాలు, జాన్ విల్క్స్ బూత్—లీహార్వీ ఆస్వాల్డ్ పేర్లలో పదిహేను అక్షరాలు వున్నాయి.

6 లింకన్ 'ఫోర్డ్స్' థియేటర్‌లో కాల్చబడగా, కెనెడీ ఫోర్డ్స్ తయారీ 'లింకన్ కారులో వెళుతూండగా హత్యకావించబడినారు.

ఇక సవరణ . (1) కెనడీని చంపిన ఆస్వాల్డ వేర్‌హవుస్‌లో 'నుండి' కెనడీని చంపాడు, కాని వేర్‌అవుస్‌లోకాదు. (2) లింకన్ తరువాత వచ్చిన ప్రెసిడెంట్ 'ఆండో జాన్సన్'కాదు 'ఆండ్రూ జాన్సన్', (3) లిండన్ జాన్సన్ 1908 లో జన్మించారు 1909 లో కాదు , (4) ఇద్దరినీ వెనుకనుండి తలలో కాల్చిచంపారు (5) ది అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌లో వ్రాసిన ప్రకారం 'బూత్ 1839 లో పుట్టాడు 1838 లో కాదు (శ్రీ రమేష్‌గారు 1813 అని వ్రాశారు. ఏది నిజమైనదో తెలియదు)

6. 'లింకన్'ను కాల్చిన పన్నెండు రోజులకు 'బూత్' చంపబడినప్పుడు దాక్కొనియున్న స్థలం నిజానికి వేర్ హవుస్‌కాదు అది ఒక 'టుబాకో క్యూరింగ్ ఫారం'

7. లింకన్ చంపబడినది 'సినిమా' హాలుకాదు 'థియేటర్'లో మ్యూజికల్ కాన్సర్ట్ ఆలకిస్తున్నప్పుడు, (సేకరణలో లేనిది)

..ఇలా కత్తిరించండి..

**ఆంధ్రసచిత్ర వారపత్రిక**

**1976 తెనుగు ఫిలిమ్ బ్యాలట్ ప్రవేశ పత్రం**

దీన్ని జతచేసి పంపని బ్యాలట్ పత్రాలు చెల్లవు

(సం.)

.. ఇలా కత్తిరించండి .

*ముగింపు తేదీ 16-2-'76*

## ఉత్తరాలు


ఉత్తరాలు రాసేవారు ప్రచురణామోదం కాకపోతే త్రిప్పి పంపండి అని రాస్తుంటారు కొందరు, అని స్వీట్‌స్టార్ మంజుల ముఖచిత్రంతో వెలువడిన 26–12–75 నాటి పత్రిక "మనలోమాట"లో చదివాను. అయితే ఆ కొందరు కేవలం వారి పేర్లు పత్రికలో పడడం కోసమే ఉత్తరాలు రాస్తున్నారు మాట అంతేగాని సమంజసమైన అభిప్రాయాలు మనస్ఫూర్తిగా వ్రాయరు గాబోలు చాల ఆశ్చర్యంగా ఉంది !

న్యాయపతి రమేష్‌బాబు, (బరంపురం)


* * *


నేను లారీ డ్రైవరును పత్రిక వచ్చు సమయానికి నేనుఏవూరులోవుంటేఅక్కడకక్కడేపత్రికకొనేస్తాను ఆ ప్రాంతంలో లేకపోయినా2, 3 మైళ్ల దూరంలో వున్నా ఆ 2, 3మైళ్ళ దూరంఉన్న కొట్టుదగ్గరకు వెళ్లి పత్రికను చదివేదాకా నాకు మనశ్శాంతి ఉండదు మీ పత్రికఆ విధంగా నన్ను అయస్కాంతంలా ఆక్రమించేసింది. మరి మీ పత్రికలో ఏ ముందో ఏమో !


బి. బాలాస్వామి (ఏలూరు)





**Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna**



ఉదకా! బాబూ- ఒక్కడ్ని
సైలెన్స్!
Syamu


ఏవిటోయ్! ఇదుగురు ఆడపిల్లలు పుట్టినా ఇంకా ఆపరేషన్ చేయించుకోలేదు!
ఏడవ ఆడపిల్ల గొప్ప రచయిత్రి ఔతుందని జ్యోతిష్కుడు చెప్పాడు సార్!!
★ప్రసాద్★


నిన్నెందుకు బయటకి - తగలేశానంటే ఇప్పుడు చెప్తావిను! ఇది నీ యిల్లు కాదు నీ పక్క ఇల్లు - ఆవిడ నీ పెళ్ళాం కాదు నా పెళ్ళాం తెల్సిందా!!

# సంతోషమె సగము బలము


ఇదో ఎంకటసామి మావా! ఈ సారి నువ్వు డ్యూటీలో ఉండగానే పెళ్ళాంటే ఇంతకన్న మారంగం లేదు మరి!!
STOP


జగపతి సిబ్బంది సంక్షేమార్థం నిర్మించబడిన చిత్రం
JSE
జగపతి స్టాఫ్ ఎంటర్ ప్రైజెస్
పిచ్చిమారాజు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకుడు
వి.బి.రాజేంద్రప్రసాద్ B.Sc.
నిర్మాతలు:
వి.ఎస్.రెడ్డి,
ఎస్.ఎస్.రామమూర్తి
సంగీతం: కె.వి.మహదేవన్ ఫొటోగ్రఫీ: ఎస్.వెంకటరత్నం W.I.C.A. మాటలు: సత్యానంద్ పాటలు: ఆచార్య ఆత్రేయ కళ: ఎస్.కృష్ణారావు
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: అన్నపూర్ణా పిక్చర్స్ అన్నపూర్ణా ఫిలింస్ రిలీజ్
ANNAPURNA